నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
శుక్రవారం 21 జూలై 2023

నేరాల మూలాలను చేధించాలి : ఏవీ.రంగనాథ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



నేరాలను నియంత్రించాలంటే వాటి మూలాలను చేధించాలని వరంగల్ పోలీసు కమిషనర్ ఎ.వి. రంగనాథ్ తెలిపారు. గురువారం వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఆర్గనైజ్డ్ నేరాలను నియంత్రించ డంలో కీలకంగా నిలుస్తున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులకు కమిషనర్ నగదు రివార్డులను అందచేశారు.నకిలీ విత్తనాలను పట్టుకోవడంతోపాటు క్రికెట్ బెట్టింగ్, బచ్చన్నపేట విశ్రాంత ఎంపీడీఓ హత్య, అక్రమ లింగ నిర్ధారణ, గంజాయి అక్రమ రవాణ కేసులలో ప్రధాన నిందితులను అరెస్ట్ చేయడంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు కీలకంగా వ్యవహరించారన్నారు. ఈ రివార్డులను అందుకున్న వారిలో ఎసిపి జితేందర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్లు శ్రీనివాసరావు, రాంబాబు, సత్యనారాయణ, ఎస్సైలు లవణ్‌కుమార్, దేవేందర్, నిస్సార్ పాషా, రాజు, శరత్, ఫణీందర్, చందర్, ఏఏఓ సల్మాన్ పాషాతోపాటు టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుళ్లు వున్నారు.

బయ్యారం చేరుకున్న సంకల్ప రథయాత్ర

నవ తెలంగాణ-బయ్యారం



టిఎస్ సిపిఎస్ఈయు పాత పెన్షన్ సాధనకై రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ ఆధ్వర్యంలో జరుగుతున్న సంకల్ప రథయాత్ర గురువారం మండలానికి చేరుకుంది. ఈ సంకల్ప రథయాత్రకు మండల, జిల్లా శాఖ తరపున సంఘ నాయకులు ఘన స్వాగతం పలికి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, బి.వీరు నాయక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శివ, టీఎస్పీఎస్సీయూ మండల అధ్యక్షులు బి.రవీందర్, ఎం.బద్రు, రంగన్న, రామారావు, ఎల్.మోహన్, రాందాస్, రవీందర్, శ్రీకాంత్ నాయక్, జి.రామారావు, బాబు, కౌసల్య, అరుణ, జమున, సంఘ నాయకులు పాల్గొన్నారు.



భారీ వర్షాలతో... గోదావరి పరవళ్లు

పొంగిపొర్లుతున్న వాగులు.వంకలు..

సింగరేణికి రూ.15 కోట్ల నష్టం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత నాలుగురోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరో ఐదు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ ప్రకటించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో గోదావరి నది పరవళ్ల తొక్కుతుంది. వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. కాళేశ్వరం, భద్రాచలంలో గోదావరిలోకి భారీ వరద చేరుతుంది. భూపాలపల్లి జిల్లాలో భారీ వర్షాలతో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర విఘాతం కలిగింది. సుమారు 30 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. కాకతీయ ఖని ఓపెన్‌కాస్ట్ గనుల్లోకి వరద చేరడంతో రూ.15 కోట్ల మేరకు నష్టం వాటిల్లింది. గోదావరి వరద ముంపు అవకాశాలను ఏటూర్‌నాగారం ఐటీడీఎ పిఓ అంకిత్ పరిశీలించారు. భారీ వర్షాల నేపథ్యంలో రెండ్రోజులపాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. గ్రేటర్ వరంగల్ నగరంలో మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన బాషా పర్యటించారు. హన్మకొండ జిల్లాలోని శాయంపేట మండలం సలివాగులోకి భారీ వరద చేరి అలుగుపారుతుంది. వరంగల్ జిల్లా ఖానాపురంలోని పాకాల సరస్సు నీటిమట్టం 18 అడుగులకు చేరింది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, ములుగు, జనగామ జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలో సలివాగులో పెద్ద ఎత్తున వరద చేరడంతో నీటిమట్టం 20 అడుగులకు పెరిగింది. దీంతో అలుగుపారుతుంది. ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు వద్ద గోదావరి నది నీటిమట్టం 15.810 మీటర్లకు పెరిగింది. భూపాలపల్లి జిల్లాలో కాళేశ్వరం వద్ద గోదావరి పరవళ్ల తొక్కుతుంది. ములుగు జిల్లా ఏటూరునాగారం వద్ద గోదావరి నదికి వరద పెరిగింది. వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట మండలంలో ఆకేరువాగు పొంగిపొర్లుతుంది.

సింగరేణికి రూ.15 కోట్ల నష్టం

భూపాలపల్లి ఏరియాలో గత నాలుగురోజుల వర్షాలతో కాకతీయ ఖని ఓపెన్‌కాస్ట్ 2, 3 గనులలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. గురువారం వరకు భారీ వర్షాలతో 30 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయి రూ.15 కోట్ల మేరకు నష్టం వాటిల్లింది. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీలో 4 లక్షల 30 వేల క్యూసెక్కుల వరద ఎగువ ప్రాంతాల నుండి వస్తుంది. సరస్వతి బ్యారేజీలోకి 15 వేల 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా, 15 గేట్లు తెరిచి 18 వేల 900 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు.

పెరుగుతున్న గోదావరి

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద సమ్మక్కసాగర్ బ్యారేజీలో గురువారం మధ్యాహ్నం 3.00 గంటలకు 81 మీటర్ల నీటిమట్టం వుంది. 59 గేట్లు తెరిచి 8 లక్షల 76 వేల 940 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ములుగు జిల్లాలో వెంకటాపురం, వాజేడు మండలంలో పేరూరు గ్రామం వద్ద గోదావరిలో 15.810 మీటర్ల ప్రవాహం వుంది.

వరంగల్‌లో భారీ వర్షం

వరంగల్ జిల్లాలో సగటున 7.5 సెంటిమీటర్ల భారీ వర్షం కురిసింది. అత్యధికంగా నెక్కొండలో 13.9 సెంటిమీటర్లు, పర్వతగిరిలో 12.3, వర్ధన్నపేటలో 10.6, రాయపర్తిలో 10.3, ఖానాపూర్‌లో 9, చెన్నారావుపేటలో 6.8, నర్సంపేటలో 6.2 సెంటిమీటర్ల మేరకు భారీ వర్షాలు కురిశాయి. జిల్లాలోని పాకాల సరస్సులో నీటిమట్టం 18 అడుగులకు చేరింది. వరంగల్, హన్మకొండ నగరాల్లో గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ముంపు ప్రాంతాలను స్వయంగా పరిశీలించి అధికారులు, సిబ్బందికి తగు సూచనలిచ్చారు.

రాకపోకలకు అంతరాయం

నవతెలంగాణ-జనగామ

జిల్లాలో గత నాలుగు రోజులుగా ఇస్తున్న వర్షాలకు చెరువులు నుండి మొత్తలు పడుతున్నాయి. అలాగే వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. జనగామ లోని వడ్లకొండ, నర్మేట మండలంలోని వెల్దండ వాగు, తరిగొప్పుల పెద్ద చెరువు నిండి మత్తల్లు వాడుతున్నాయి. అలాగే స్టేషన్ఘన్పూర్, రఘునాథపల్లి, చిల్పూరు తరిగొప్పుల నిర్మిత తదితర మండలాల్లో వాగులు పొంగి పాడుతున్నాయి. రఘునాథ్‌పెల్లి మండలంలోని మండల గూడెం వాగు అధికంగా ప్రవహిస్తుంది. ఈ ప్రవాహం వలన కొత్తగా నిర్మించిన వంతెన తెగిపోయింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే జనగామ నుండి నడిమేటా తరిగొప్పుల వెల్దండ తదితర గ్రామాలకు వెళ్ళు రోడ్లన్నీ జలమేమయ్యాయి. వడ్లకొండ వాగు నిర్మాణం పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో నీటి ఉధతి ఎక్కువై తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు కంగిపోయింది. అలాగే వెల్దండ పెద్ద చెరువు నుండి మత్తడి పడుతుండటంతో అమ్మపురం పోతారం తదితర గ్రామాలకు వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. ఇటు వడ్లకొండ వాగు పైన ప్రయాణం నిలుపుదల తో పాటు వెల్దండ మీదుగా వెళ్లే రోడ్లు నీటిమయం కావడంతో హుస్నాబాద్ తరిగొప్పుల నర్మెట తదితర ప్రాంతాలకు వెళ్లే బస్సులు అని నిలిచిపోయాయి. ప్రయాణికులు ఒకరికి ఒకరు పట్టుకొని భయభయంగా వాగులు వంకలు దాటుతున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ శివలింగయ్య

గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పాత ఇండ్ల గోడలు కూలీ ప్రమాదం ఉందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

వర్ధన్నపేట బిఆర్‌ఎస్‌లో దారికొచ్చిన అసమ్మతి రాగం

ఫలించిన దౌత్యం..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్‌ఎస్‌లో అసమ్మతిరాగం దారికొచ్చింది. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచన మేరకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన దౌత్యం ఫలించింది. వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్‌ఎస్ అసమ్మతి వర్గ నేతలు తొలుత ఎమ్మెల్యే అరూరి రమేష్‌పై ఫిర్యాదు చేసినా, చివరకు ఎమ్మెల్యేకు, మాకు మధ్య ఎలాంటి విభేధాలు లేవని, ఇవన్నీ మీడియా వక్రీకరించడం వల్లే జరిగాయని, బిఆర్‌ఎస్‌లో ఐక్యతను దెబ్బతీయడానికి కొందరు కుట్ర పన్నారని కూడా ఆరోపించడం కొసమెరుపు. వర్ధన్నపేటలో ఎమ్మెల్యే 'అరూరి'కి పార్టీ టికెట్ ఇవ్వొద్దని మంత్రి దయాకర్‌రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు ఫిర్యాదు చేసిన అసమ్మతీయుల వెనుక మంత్రి వున్నారని ప్రచారం జరగడంతో మంత్రి స్వయంగా జోక్యం చేసుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. మధ్యేమార్గంగా 'పెద్ది'ని రంగంలోకి దింపి వ్యవహారాన్ని చక్కదిద్దడంతో 'అరూరి' ఊపిరిపీల్చుకున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే అరూరి రమేశ్ రెండుమార్లు భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఈ నేపథ్యంలో మంత్రివర్గంలో స్థానాన్ని ఆశించి ప్రయత్నించినా భంగపాటు తప్పలేదు. మూడోసారి శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించి మంత్రి పదవి దక్కించుకోవాలని 'అరూరి' భావించారు. దీంతో జిల్లా నుండి తమకు 'అరూరి' పోటీ అవుతారని భావించడం వల్లే కీలక నేతలు నియోజకవర్గంలో అసమ్మతి చిచ్చు పుట్టించారని బిఆర్‌ఎస్ వర్గాల్లో చర్చ సాగుతుంది. దీంతో కీలక నేతలు దిగిరాక తప్పని పరిస్థితి ఏర్పడింది. నియోజకవర్గంలో ముందు నుండి ఎమ్మెల్యే వద్ద తమ మాట సాగించుకొని అన్ని పనులు చక్కపెట్టుకున్న నేతలు అసమ్మతీయులుగా మారడం చర్చనీయాంశంగా మారింది. పదవులు తీసుకొని, పనులు చక్కపెట్టుకొని మరీ ఎమ్మెల్యేపై ఫిర్యాదులు చేయడం 'అరూరి' వర్గానికి మింగుడుపడలేదు. ఈ విషయంలో ఈ అసమ్మతి వెనుక గూడుపుఠాణి విషయంలో 'అరూరి' వెనక్కి తగ్గే అవకాశాలు కనిపించడం లేదు. రాష్ట్ర నాయకత్వం వద్ద జరిగిన పరిణామాలను వివరించి తనపట్ల ఉద్దేశపూర్వకంగా జరిగిన కుట్రను బహిర్గతం చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా వర్ధన్నపేట నియోజకవర్గంలో బిఆర్‌ఎస్‌కు అనుకూల వాతావరణమున్న ఉద్దేశపూర్వకంగా బిఆర్‌ఎస్‌ను బలహీనపరిచే చర్యలకు అసమ్మతీయులు పాల్పడడం పట్ల పార్టీ నాయకత్వం కూడా సీరియస్‌గా వుండే అవకాశం లేకపోలేదు.

'అరూరి' తస్మాత్ జాగ్రత్త..

ఎమ్మెల్యే అరూరి రమేష్ తన నియోజకవర్గంలో ముందు నుండి ఒక వర్గానికే పెద్ద పీఠ వేశారన్న ఆరోపణలున్నాయి. ఆ సామాజిక వర్గమే అధికారాన్ని చెలాయించి, పదవులు పొంది మరీ 'అరూరి'కి పక్కలో బల్లెంగా మారిన పరిస్థితులు నియోజకవర్గంలో చర్చకు దారితీశాయి. ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంలో అగ్రవర్ణాలే ఆధిపత్యం చెలాయించడాన్ని దళితులు, బిసి వర్గాలు జీర్ణించుకోలేని పరిస్థితి ఏర్పడింది. తాజా సంఘటనలు దళితులు, బలహీన వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇలాంటి నేతలతో ఎప్పటికైనా 'అరూరి' జాగ్రత్తగా వుండాల్సిన పరిస్థితి దాపురించింది.

ఆధిపత్యం కోసమేనా..?

వర్ధన్నపేట నియోజకవర్గంలో ఒక సామాజిక వర్గం తన ఆధిపత్యం చెలాయించడానికే ఎమ్మెల్యే అరూరి రమేశ్‌పై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తుంది. గతంలోని అదే సామాజిక వర్గానికి చెందిన నేత, పలుమార్లు ఎమ్మెల్యే రమేష్ పట్ల అందరి ముందే అమర్యాదగా మాట్లాడిన సందర్భాలు లేకపోలేదు. తాజాగా అసమ్మతి వర్గానికి నాయకత్వం వహించి మరీ 'అరూరి'ని దెబ్బతీయాలని చూశాడని బిఆర్‌ఎస్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. 'అరూరి' అధికారాన్ని పలుమార్లు సవాల్ చేసే విధంగా ప్రవర్తించిన నేతనే పలువురు నేతలను కూడగట్టి మరీ అసమ్మతిరాగం వినిపించాడని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది. కేవలం ఒకే నేత చేసిన కుట్ర, ఆయనకు తెర వెనుక వుండి మద్దతు పలికిన కీలక నేతల వల్లే వర్ధన్నపేట బిఆర్‌ఎస్‌లో అసమ్మతి బహిర్గతమైందని రాజకీయ పరిశీలకులు సైతం వ్యాఖ్యానిస్తున్నారు. ఏదేమైనా సిట్టింగ్ ఎమ్మెల్యేలు అసమ్మతి రాగంపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వద్ద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆయన జోక్యం చేసుకొని 'పెద్ది'ని రంగంలోకి దింపి చక్కదిద్దారు. ఈ పరిస్థితి ఇప్పటికైతే సద్దుమణిగినట్లేనని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఏదేమైనా ఈ వ్యవహారాల పట్ల 'అరూరి' జాగ్రత్తగా వ్యవహరించక తప్పని పరిస్థితి ఏర్పడింది.

అబ్బాయి బాబాయి మధ్యలో ప్రణయ్

ప్రస్తుతం వరంగల్ లో హాట్ టాపిక్

నవతెలంగాణ-హన్మకొండ





వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రస్తుతం అబ్బాయి బాబాయ్ మధ్య హాట్ టాపిక్ నడుస్తోంది. గత రెండు రోజుల నుండి ఫోన్ ఇన్ సర్వేలో కూడా దాస్యం అభినవ్ భాస్కర్ పేరు వినపడుతోంది. అయితే ఇది నిజంగా అభినవ్ భాస్కరే చేస్తున్నాడా లేక ప్రత్యర్థులే చేపిస్తున్నారా అనేది ప్రస్తుతం హనుమకొండలో జరుగుతున్న చర్చ. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో ఇప్పటివరకు దాస్యం వినయ్భాస్కర్ వర్గం మాత్రమే ఉంది కానీ అనూహ్యంగా ఇప్పుడు దివంగత మంత్రి ప్రణయ భాస్కర్ వర్గం కూడా చాప కింద నీరులా విస్తరిస్తుంది. ఇప్పుడు బిఆర్ఎస్ కార్యకర్తల్లో బాబాయ్ అబ్బాయి మధ్యలో ప్రణయ్ చిచ్చు కాక రేపుతుంది....

పశ్చిమలో పాగా వేసేది నేనే ....

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివద్ధి కోసం రేయింబవళ్లు కష్టపడుతున్నానని అన్నయ్య ప్రణయ భాస్కర్ వేరు నేను వేరు కాదని అందరి అభిమానులు నా అభిమానులే అని మా మధ్య చిచ్చు పెట్టడానికి ప్రత్యర్థుల సష్టిస్తున్న గోబెల్స్ ప్రచారం అని వినయ్ భాస్కర్ అంటున్నాడు.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేగా గత 2009 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఉప ఎన్నికల నుండి తెలంగాణ ఆవిర్భంచిన తర్వాత రెండవసారి 2019 వరకు అప్రతిహితంగా మూడుసార్లు (హ్యాట్రిక్) గెలిచి 2019 లో రాష్ట్రంలో మూడవ స్థానంలో 81 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కూడా సన్నిహితుడుగా పేరు తెచ్చుకుని 2014- 15లో ముఖ్యమంత్రి కార్యాలయం ఇన్చార్జిగా, పార్లమెంటరీ సెక్రటరీగా ప్రస్తుతం ప్రభుత్వ చీఫ్ విప్ గా కొనసాగుతూ రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి మంత్రి పదవి రేసులో ముందున్న దాస్యం వినయ్ భాస్కర్ కు ఈసారి కూడా గెలుపు నల్లేరు మీద నడకే అనుకుంటున్నా దశలో తన అన్న కుమారుడైన గ్రేటర్ వరంగల్ 60 వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ తో పరేషన్ తప్పేటట్లు లేదు. నియోజకవర్గంలో ఈసారి కూడా వినయ్ భాస్కర్ కే టికెట్ ఇస్తున్నామని అతన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించడంతో దాస్యం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేసి ఈసారి ఎలాగైనా పశ్చిమ లో నేనే పాగా వేస్తానని నేను చేసిన అభివద్ధి పనులే నన్ను గెలిపిస్తాయని ధీమాతో ప్రచారం చేస్తున్నాడు.

నాన్న పేరుతో అభినవ్ అరంగేట్రం ....

ప్రణయ్ భాస్కర్ కుమారుడు అభినవ్ భాస్కర్ గత గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఎన్నికల్లో 60 డివిజన్ తరపున కార్పొరేటర్ గా పోటీ చేసి విజయం సాధించాడు. అప్పటినుండి తన నాన్న ప్రణయ భాస్కర్ జన్మదిన వేడుకలు జూలై ఆరు సందర్భంగా నియోజకవర్గం అంతా తమ అభిమానులతో రక్తదానాలు, రోగులకు పండ్ల పంపిణీ మరియు అన్నదానాలతో ప్రజలకు దగ్గరై నియోజకవర్గంలో పాగా వేయాలని ప్రయత్నాలు చేస్తున్నాడు. గత నెలలో ఏకంగా భారీ ఎత్తున మెగా జాబ్ మేళా నిర్వహించాడు. ఈ కార్యక్రమానికి తన బాబాయ్ వినయ్ భాస్కర్ రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఈనెల ఆరవ తేదీన జరిగిన ప్రణయ భాస్కర్ జయంతి వేడుకల్లో కూడా పెద్దగా వినయ్భాస్కర్ పాల్గొనలేదు. ఇది కూడా అభినవ్, వినయ్ ల మధ్య సయోధ్య లేదు అనేది ప్రణయ్ అభిమానుల వాదన.

సర్వే కూడా చేయించుకుంటున్న అభినవ్ ....

గత రెండు రోజుల నుండి ఫోన్ ఇన్ ద్వారా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి మీ ఓటు ఎవరికి వేస్తారు అభినవ్ భాస్కర్ అయితే ఒకటి వినయ్ భాస్కర్ అయితే రెండు ఏనుగు రాకేష్ అయితే మూడు నాయిని రాజేందర్ రెడ్డి అయితే నాలుగు అని సర్వే కూడా చేయించుకుంటున్నారు దీంతో ఒక్కసారిగా వినయ్ భాస్కర్ అభిమానుల్లో గుబులు మొదలైంది.

ప్రణయ్‌తో అనుబంధం అభినవ్‌పై అభిమానం ....

దాస్యం ప్రణయ్ భాస్కర్ ఆ పేరు వరంగల్ జిల్లా మాత్రమే కాదు రాష్ట్ర ప్రజలందరికీ సుపరిచితం తెలుగుదేశం పార్టీ స్థాపించిన రాజకీయాల్లో ఒక చరిత్ర సష్టించిన ఎన్టీ రామారావు మొదటిసారి 1989 లో యువకుడైన ప్రణయ్ భాస్కర్ కు టికెట్ ఇచ్చి పీవీ నరసింహారావు కుమారుడు పివి రంగారావుతో పోటీకి నిలపాడు ఆ ఎన్నికల్లో ప్రణయ్ స్వల్ప తేడాతో ఓడిపోయాడు కానీ 1994లో మళ్ళీ ప్రణయ్ భాస్కర్ కే టికెట్ ఇచ్చి పోటీలో నిలబెట్టాడు ఆ ఎన్నికల్లో అనూహ్యంగా గెలిచిన ప్రణయ్ భాస్కర్ను తన మంత్రివర్గంలో క్రీడలు యువజన సర్వీసులు శాఖతో ఏకంగా మంత్రినే చేశాడు. కానీ తొలిదశ ఉద్యమకారులలో ప్రణయ భాస్కర్ నిండు అసెంబ్లీలో తెలంగాణ గురించి మొదటిసారి శాసనసభలో చేసిన వ్యాఖ్యలతో రాష్ట్రవ్యాప్త నాయకుడు అయ్యాడు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2014లో నిండు శాసనసభలో ప్రణయ్ భాస్కర్ గురించి కెసిఆర్ మరోసారి గుర్తు చేశాడు. అప్పుడు వరంగల్ జిల్లాలో ప్రణయ్ భాస్కర్ తో ఉన్న అనుబంధంతో ఉన్న నాయకులు ఇప్పుడు ఆయన కుమారుడు అభినవ్ భాస్కర్ తో అభిమానం పెంచుకుంటున్నారు. ఈసారి ఎలాగైనా ఎమ్మెల్యేగా అభినవ్ భాస్కర్ పోటీ చేస్తారని ఆయన అభిమానులు అంటున్నారు.

అభినవ్ భాస్కర్:

సర్వే చేస్తున్న విషయం నాకు కూడా తెలిసింది. గతంలో కూడా ఇలాంటివి జరిగాయి.. కానీ ముమ్మాటికీ ఆ సర్వే నేను చేయించడం లేదు. మా పార్టీలోని వారో లేక ప్రతిపక్ష పార్టీల నాయకులో కూడ తెలియడం లేదు. ఎమ్మెల్యేగా పోటీ పట్ల ప్రస్తుతం నేను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.నాన్న ఆశయ సాధన కోసం కషి చేస్తా.. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడతా... దయచేసి ఆ వివాదాలలో నన్ను లాగవద్దు



అన్నిశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

జిల్లా లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్నీ శాఖల అధికా రులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు.ఏకధాటి గా కురుస్తున్న వర్షాల వల్ల జిల్లా లో తీసుకోవలిసిన జాగ్రత్తల పైన ఇరి గేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, డీపీఓ, జేడీ అగ్రికల్చర్ ఉద్యానవన శాఖ, అగ్ని మాపక శాఖ, మున్సిపల్ కమిషనర్ నర్సంపేట, వర్ధన్నపేట టీఎస్ ఎన్పీడీసీఎల్ అధికారులతో గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో టెలికాన్ఫ రెన్స్ నిర్వ హించి సహాయక చర్యలపై తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షా ల వల్ల ప్రజలకు ఎటువంటి ఆస్తినష్టం అలాగే ప్రాణ, పంట నష్టం జరగకుండా అధికారులందరు క్షేత్ర స్థాయిలో పర్యటించి తగు చర్యలు తీసుకో వాలన్నారు. వరద నీటి ప్రవాహం ఉధతం గా ఉండటం వల్ల చింత నెక్కొండ గ్రామంలో రోడ్స్, కల్వర్ట్స్ మరమ్మత్తులకు గురయ్యే అవకాశం ఉన్నందున ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా ఇరిగేషన్ ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాద కరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, తీగలు ట్రాన్సా ర్మర్లను గుర్తిం చి ఎలాంటి ప్రమాదాలు జరగకుం డా చూడాల న్నారు. అలాగే చెన్నారావుపేట మండలంలోని జల్లి లింగాపురం గ్రామంలో రెండు ఇల్లు పాక్షికంగా దెబ్బతిని గోడ కూలినట్లు అధి కారులు గుర్తించా రని.ఇంటిలో నివసించే ఎవరికీ ప్రమాదం సంభవిం చలేదని, వెంటనే అధికారులు స్పందించి సహాయ క చర్యలను ముమ్మరం చేసారని కలెక్టర్ చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అదన పు కలెక్టర్ శ్రీ వాత్స పాల్గొన్నారు.



ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-శాయంపేట

గత 3 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ తగిన చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన వాతావరణంతో గత 3 రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలతో ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల తో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం ఫోన్లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని మండల అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా నది తీరాన, అడవి గ్రామాల ప్రజలకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పునరావాస కేంద్రాలని ఏర్పాటు చేయాలని, కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు.

వాతావరణ శాఖ రెడ్, ఆరెంజ్ జోన్ లుగా విభజించి వర్షాపాతం నమోదు చేసిందని తెలిపారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్షపాతం నమోదు పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులకు,ఎమ్మెల్యేలకు,జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారని అన్నారు. వర్షాలతో విద్యాసంస్థ రెండు రోజులపాటు సెలవులు ప్రభుత్వం సెలవులు ప్రకటించిందనీ అన్నారు. చిట్యాల మండలం వెంచరామి, కాల్వపల్లి, టేకుమాట్ల మండలం బుర్నపల్లి, ఎంపెడు, భూపాలపల్లి రురల్ గ్రామాల ప్రజలు, మహదేవ్ పూర్, పలిమేల మండల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ములుగు జిల్లాలో భారీ వర్షాలు

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో గత మూడు రోజుల్లో కురుస్తున్న భారీ వర్షాలతో ఏజెన్సీ ప్రాంతంలోని వాగులు వంకలు పొర్లి పొంగడంతో గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తుంది. దీంతో ఏటూర్ నాగారం, కన్నాయిగూడెం, వాజేడు వెంకటాపురం, మంగపేట మండలంలోని ముంపు గ్రామాల ప్రజలను అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్త చేస్తుంది. ఎటూర్ నాగరం మండలం ఎలిశెట్టిపల్లి గోదావరి నది సమీపంలో ఉండడంతో ఎప్పుడైనా ప్రమాదం జరగవ చ్చునని ప్రజలను ఎటునాగారంలోని ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావసకింద్రానికి తరలించారు. అదేవిధంగా వాజేడు, వెంకటాపురం మండలాల్లోని ముంపు గ్రామాల ప్రజలను అప్రమత్తత చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆయా మండలాల ప్రత్యేక అధికారులను, తహసిల్దార్లను ఆదేశించారు. బుధ, గురువారాల్లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఏటూర్ నాగారం, వెంకటాపురం, వాజేడు, కన్నాయి గూడెం మండలాల్లోనీ ముంపు గ్రామాలు, గోదావరి పరివాహక గ్రామాలను సందర్శించి గ్రామ ప్రజలను అప్రమత్త చేశారు. గోదావరి నది పేరూరు వద్ద 15.73 మీటర్ల ఎత్తు, రామన్నగూడెం వద్ద 14.170 మీటర్ల ఎత్తు ప్రవహిస్తూ మొదటి ప్రమాద హెచ్చరికకు దగ్గరగా ఉండడంతో లోతట్టు గ్రామాల ప్రజలందరినీ అప్రమత్తం చేస్తున్నారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్ లోకి భారీగా వరద నీరు చేయడంతో 59 గేట్లను ఎత్తివేశారు. ఇప్పటికే మల్లూరు



ప్రాజెక్టు పూర్తిగా నిండిపోగా, లక్నవరం, రామప్ప సరస్సుల్లోకి భారీగా వరద నీరు చేరుతుంది. ముంపు గ్రామాలను గుర్తించి అధికారులను అప్రమత్తం చేశామని, ఇప్పటివరకు ఎలాంటి నష్టం వాటిలో లేదని నష్టం జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు చేపడుతున్నారని తెలిపారు. వెంకటాపురం మండలంలో జిన్నేవాగు ఉద్రితో గురువారం ఐదు గ్రామాలకు రాకపోకలు అంతరాయం కలవడంతో సాయంత్రం వరకు వాగు ఉదద్ది తగ్గి రాకపోకలు యధావిధిగా కొనసాగాయి. చతిస్గడ్ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు బోగత జలపాతం ఉధతిగా ప్రవహిస్తుండడంతో అటు గోదావరి ఉధతికి టేకులగూడెం వద్ద జాతీయ రహదారిపై భారీగా నీరు చేయడంతో ఛత్తీస్గడ్ తెలంగాణ రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

చెల్పూర్ సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి

నవతెలంగాణ-గణపురం



మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని చేల్పూర్ సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చెల్పూర్ సొసైటీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. మొక్కలు నాటడం వల్ల వర్షాలు సమృద్ధిగా పడతాయన్నారు. ప్రతి ఒక్కరు ఐదు మొక్కలు నాటాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రవి, దిలీప్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-గణపురం



శ్రీ పోచమ్మ తల్లి ఆలయ పున: ప్రతిష్ట నిర్మాణానికి గణపురం మండల కేంద్రంలోని ప్రొబెల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల యాజమాన్యం ఆలయ కమిటీకి రూ.10,116 వేలను విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణంలో తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఈసందర్భంగా తెలిపారు. ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన ప్రొబెల్ పాఠశాల యజమాన్యానికి కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈకార్యక్రమంలో శ్రీపోచమ్మ తల్లి ఆలయ నిర్మాణం పున:ప్రతిష్ట కమిటీ చైర్మన్ నాగపురి శ్రీనివాస్‌గౌడ్, మామిండ్ల మల్లికార్జునగౌడ్, బత్తిని శివశంకర్‌గౌడ్, చిలువేరు ఉదయాకర్, వార్డు సభ్యులు గంధం ఓదాకర్, రౌతు కిషోర్, పాశికంటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ సమస్యలపై మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం



నవతెలంగాణ-చిట్యాల

రాష్ట్ర మైనారిటీ సమస్యలపై చర్చ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి హరీష్‌రావుకు రాష్ట్ర మండల కోఆప్షన్ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ రాజ్ మహమ్మద్, మహమ్మద్ మోహినుద్దీన్‌లు వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం మండల కేంద్రానికి చెందిన మండల కోఆప్షన్ మెంబర్ రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌మహమ్మద్ హైదరాబాదులోని జలవిహార్‌లో జరిగిన మైనార్టీ సమస్యల చర్చా కార్యక్రమంలో పాల్గొని మైనార్టీ సమస్యలు. మండల కో ఆప్షన్ సభ్యుల సమస్యలపైన రాష్ట్ర మంత్రివర్యులు హరీష్‌రావుకి వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర మండల కోఆప్షన్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ రాజ్‌మహమ్మద్, మహ మ్మద్ మోహినుద్దీన్, ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ నయీముద్దీన్, మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రహీం తదితరులు పాల్గొని తమ సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు.

ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం/మహాముత్తారం



భారీ వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్పా బయటకు రావద్దని, కరెంటు స్తంభాలకు, డ్రైనేజీ గుంతలకు దూరంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా రెడ్ అలర్ట్ ప్రకటించినందున ప్రజలు అప్రమంతంగా ఉండాలన్నారు. ఎడతెరపి లేకుండా గత నాలుగురోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా సరైన చర్యలు చేపట్టాలని భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలకు సంబంధించిన అధికారులకు సూచించారు. గోదావరినదీ ప్రవాహం పెరగడంతో గోదావరి, మానేరు పరివాహ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటువైపు వెళ్ళకూడదని, పురాతన బ్రిడ్జిల మీద నుండి రవాణా చేసేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ ప్రజలను కోరారు. భారీ వర్షాల కారణంగా జనజీవనం స్థంభించిపోవడంతో ప్రమాదాలు జరగకుండా ప్రజలు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి ముందస్తు సమాచారం తెలియజేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా పారిశుధ్య సిబ్బంది శానిటైజేషన్ చర్యలు చేపట్టాలని, అధికారులు పర్యవేక్షించాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో మంథని నియోజకవర్గంలో వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సరైన చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న కాంగ్రెస్ నాయకులు ప్రజలకు సహాయ సహకారాలు అందించాలన్నారు.

18 అడుగులకు చేరిన గణప సముద్రం చెరువు నీటిమట్టం

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని గణప సముద్రం చెరువు నీటిమట్టం 18 అడు గులకు చేరుకుంది. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురు స్తున్న భారీ వర్షాలకు చెరువులోకి భారీగా నీరు చేరుకుంది. ప్రస్తుతం గణప సముద్రం చెరువు జలకలతో కళకళలాడుతుంది దీంతో ఆయకట్టు రైతులు ఆనందం వెలిబుచ్చుతున్నారు. గతంలో అడుగ oటిపోయిన ఘనపసముద్రం చెరువు ప్రస్తుతం నీటిమట్టం పెరిగి కళకళలాడుతుంది. గణప సముద్రం చెరువు నుండే మిషన్ భగీరథ కు నాలుగు మండ లాలకు నీటిని తరలిస్తున్నారు. ఈక్రమంలో ఘనపసముద్రం చెరువు నీరు మొత్తం దగ్గర పడడం, సకాలంలో వర్షాలు కురియకపోవడంతో రైతులు ఇబ్బం దులు పడ్డారు. పంటలు ఎలా పండుతాయేనని అయోమయానికి గురయ్యారు. మూడురోజుల కురుస్తున్న వర్షానికి ఒక్కసారిగా నాలుగు అడుగులకు నీటిమట్టం చేరు కుంది. దీంతో రైతులు నారుమడిని రెడీ చేసుకుంటున్నారు.

నల్ల పోచమ్మకు పెరుగుతున్న ఆదరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ అటవీ పరిధిలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ప్రక్కన ఇటీవల వెలసిన నల్ల పోచమ్మ (బద్దిపోచమ్మ) గ్రామ దేవతకు రోజురోజుకు ఆదరణ పెరుగుతుంది. అమ్మవారు నమ్మిన, కొలి సిన సందర్శకులకు కొంగు బంగారమవుతుందని ప్రగాఢ విశ్వాసం. నల్ల పోచ మ్మకు దగ్గరలో ఉన్న నాగులమ్మ సందర్శకులు సైతం, (భక్తులు) నల్ల పోచమ్మను దర్శించుకోవడం గత ఆరు నెలలుగా పరిపాటిగా మారింది. బద్దిపోచమ్మ, నాగు లమ్మలు అటవీ ప్రాంతంలో ఉండడంతో రానున్న రోజుల్లో సందర్శకుల సం దోహం పెరగనున్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో నల్ల పోచమ్మకు నీడను ఏర్పాటు చేయాలని పలువురు సందర్శకు కోరుతున్నారు.

భారీవర్షాలకు నేలకూలిన ఇల్లు

నవతెలంగాణ-పలిమెల



నాలుగురోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు పలిమెల మండలం పం కెన గ్రామంలో కల్వపల్లి పోచయ్యకు చెం దిన ఇల్లు తెల్లవారు జామున గోడ కూలి పోవడం జరిగింది,. తృటిలో ప్రాణా పాయం తప్పింది. అధికారులు స్పంది ంచి నిరాశ్రయులైన కల్వాపల్లి పోచయ్య నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

తాడిచెట్టు పైనుండి జారిపడి గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు ఆరెల్లి రాజుగౌడ్ (45) తాటి చెట్టుపై నుండి జారిపడి గురు వారం తీవ్ర గాయాలయ్యాయి. వివరాల ప్రకారం తన వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో కాలు జారడంతో రాజు కింద పడిపోయాడు. కింద పడిన రాజుకు తీవ్ర గాయాలు కాగా తోటి గీత కార్మికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించారు.

ఏ ఊరిలో వంద ఇండ్లు కట్టిస్తే ఓట్లు అడుగం

రేవంత్‌రెడ్డిలో తుపాకి రాముడు కన్పిస్తుండు
ఢిల్లీలో కాంగ్రెస్. .మంథనిలో ఎమ్మెల్యే అన్యాయం చేసిండ్లు
నాలుగేండ్లలో దీర్ఘకాలిక ఆలోచనతో అభివృద్ధి పనులు చేసినం
జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ఇందరమ్మపథకం ద్వారా నిబంధనల ప్రకారం ఏ ఒక్క ఊరిలో వంద ఇండ్లు కట్టించి ఉంటే ఈసారి ఎన్నికల్లో ఓట్లు అడుగమని బీఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ సవాల్ విసిరారు. గురువారం మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు మూడుగంటలు చాలనడంతో పాటు అనేక అంశాలు మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డిలో తుపాకి రాముడు కన్పిస్తున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. పూటకో మాట మాట్లాడుతూ తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారని, అంతే కాకుండా రైతులకు అన్యాయం చేసేలా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. రేవంత్‌రెడ్డి మాట్లాడిన తీరును నిరసిస్తూ నిరసనలు చేపట్టితే కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్సార్ ఫోటోలు, వీడియోలు పెడుతున్నారన్నారు. ఆనాడు రాష్ట్రవ్యాప్తంగా 1350కిలోమీటర్ల పాద యాత్ర చేసి తొమ్మిది గంటల ఉచిత కరెంటు ఇచ్చి ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన వైఎస్సార్ ఆనాడు కాంగ్రెస్ పార్టీకి దేవుడయ్యాడన్నారు. అయితే వైఎస్సార్ మృతి చెందిన తర్వాత ఆయన కుమారుడు జగన్మోహన్‌రెడ్డిని జైల్లో పెట్టించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. జగన్‌ను జైల్లో పెట్టించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈనాడు వైఎస్సార్ ఫోటోలు, వీడియోలు పెట్టడం సిగ్గు చేటని, వైఎస్సార్ పేరును ఎట్లా ఎత్తుతున్నారో జవాబు చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ స్థాయిలో కుట్రలు చేస్తే మంథనిలో ఎమ్మెల్యే తానేం తక్కువంటూ కుట్రలు చేశారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఎంత సేవ చేసినా గుర్తింపు ఉండని, రాష్ట్ర స్థాయిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కుటుంబం, మంథని నియోజవకర్గ స్థాయిలోముత్తారం మండలానికి చెందిన కిషన్‌రెడ్డిలే నిదర్శనమన్నారు. 20ఏండ్లు కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ దుద్దిళ్ల కుటుంబానికి సేవ చేస్తూ వాళ్ల పదవుల కోసం కష్టపడిన పోతిపెద్ది కిషన్‌రెడ్డి కాంగ్రెస్‌లో తనకు గుర్తింపు ఉండటంలేదని బీఆర్ఎస్ పార్టీలో చేరితే ఆయన ఇంట్లోగంజాయి పెట్టించి ఆ కేసులో ఇరికించాలని మంథని ఎమ్మెల్యే కుట్ర చేశాడని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి సంస్కృతి ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు వస్తున్నాయని మళ్లా కొత్త పథకాల పేరు తెరపైకి తీసుకువస్తున్నారని, ఆకాశంలో చందమామను తీసుకువచ్చి మీ జేబులోపెడుతామంటే ప్రజలు నమ్ముతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహదేవ్‌పూర్ మండలం తన పరిధిలోకి రాదని ఏనాడు ఆలోచన చేయలేదని, ఇక్కడి పేద బిడ్డల ఉన్న చదువు కోసం కస్తూరిబా పాఠశాలను తీసుకువచ్చామని, పక్కా భవనం లేకపోవడంలో అద్దె భవనంలో ఏర్పాటు చేసినా ఇక్కడి పరిస్థితుల దృష్ట్యా తాను ఏడాది పాటు అదనపు అద్దెను చెల్లించానని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వర ప్రాంతం పర్యాటక ప్రాంతమైతే స్థానికులకు అనేక ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆలోచన చేసి అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. తన స్వగ్రామానికి సాయం చేయని వాళ్లను నమ్మితే నట్టేట ముంచుతారని, ప్రతి ఒక్కరు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, ఆలోచన చేసి చర్చిస్తేనే మన బతుకులు బాగుపడుతాయని, కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

రైతాంగానికి రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలే

జక్కు శ్రీహర్షిణీ రాకేష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్

తెలంగాణ రాష్ట్ర ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఆనాడు రాష్ట్రం చీకట్లోనే ఉందని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా అడుగులు వేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంపై పట్టున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి ఈ ప్రాంత రైతులకు మేలు జరిగేలా అనేక కార్యక్రమాలు తీసుకున్నారని అన్నారు. ఈ క్రమంలోనే రైతులకు 24గంటల కరెంటుతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి సాగునీరు అందిస్తున్నారని ఆమె అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌ను గెలిపించుకుంటే అనేక పనులు పూర్తి చేస్తాడని, నియోజకవర్గంలోని 40వేల ఎకరాలకు సాగునీరు అందించడం ఆయనతోనే సాధ్యమవుతుందని ఆమె వివరించారు. మంథని ప్రాంతంలోని ప్రజలు, మేధావులు ఆలోచన చేయాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌తోనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని గుర్తించాలని ఈసందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతులు నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఓటరు జాబితా లక్ష్యంగా పని చేయాలి



కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

స్వచ్ఛ ఓటరు జాబితా తయారు చేయడమే లక్ష్యంగా బూత్‌లెవెల్ అధికారులు పనిచేయాలని, భారత ఎన్నికల కమిషన్ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. గురువారం మున్సిపల్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులతో 2 ఎస్ఎస్ఆర్ ఓటరు జాబితా రూపకల్పనపై బిఎల్ఓల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన సమావేశంలో స్వచ్ఛ ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ఓటరు జాబితా రూపకల్పనపై ప్రత్యేక దష్టి సారించారని, ఓటర్ల జనాభా నిష్పత్తి, పురుష, స్త్రీ ఓటర్ల నిష్పత్తి , వివిఐపి, విఐపిల పేర్లు పోలింగ్ కేంద్రాల వారీగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ బిఎల్ఓలను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులకు, ఆమో దించిన దరఖాస్తులకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయా లని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాలో ఉండి మరణించిన వారి పేర్లను ఫామ్-7తో తొలగించాలని, గ్రామపంచాయతీలు జారీచేసిన మరణ ధ్రువీకరణ పత్రం ఆధారంగా స్వయంగా కుటుంబసభ్యులను సంప్రదించిన పిదప మాత్రమే జాబితా నుంచి పేర్లు తొలగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే పూర్తిచేసి, సదరు వివరాలను బిఎల్ఓ యాప్‌లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఒక ఇంట్లో 6 ఓట్ల కంటే అధికంగా ఉన్న క్యాటగిరిలో ఉన్నారని, వీరి దగ్గర నుంచి ఫారం-8 తీసుకొని ఆఇంటి నెంబర్, సబ్ నెంబర్లను సృష్టించి నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంటింటి సర్వే పనులు, ఓటరు జాబితా సవరణ, ఓటర్ల తొలగింపు, నూతన ఓటర్ల ను 1.10.23 నాటికి 18సం వత్సరాలు నిండే వారి పేర్లు నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో ప్రతి దరఖాస్తు ఫైల్ అందుబాటులో ఉండాలని, ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ పకడ్బందీగా స్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పన దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని, పోలింగ్‌స్టేషన్‌లలో కనీస మౌళిక వసతులు, తాగునీరు, టాయిలెట్స్, దివ్యాంగులకు వసతుల వివరాలు తెలియ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేయాలి

సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్



నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

అర్హులందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేయాలని రేషన్‌కార్డు లేని వారు ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందలేక తీవ్రంగా నష్టపోతున్నారని సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి క్యాతరాజు సతీష్‌లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నాలుగు సంవత్సరాల నుండి రేషన్ కార్డులు మంజూరు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం కావడం జరిగిందన్నారు. కొత్త రేషన్‌కార్డులు లేక పేద ప్రజలు, కొత్తగా పెళ్లయిన వారు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా ప్రతి ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు తప్పనిసరి కాబట్టి పేదప్రజలు అనేక ప్రభుత్వ పథకాలు నష్టపోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా వద్ధాప్య పెన్షన్, వితంతు పెన్షన్, ఒంటరి మహిళా పెన్షన్ ఇవ్వడంలో జాప్యం చేయడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెంటనే రేషన్‌కార్డుల మంజూరు, పెన్షన్లు మంజూరు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు వేముల, శ్రీకాంత్, పీక రవి, లొకిని రమేష్, బొల్లపల్లి తిరుపతి, సాబీర్, యాకుబ్, రాజు, రమేష్, రాజమౌళి, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని మొట్లపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను డిఆర్‌డిఓ పురుషోత్తం గురువారం పరిశీలించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 సంవత్సరానికి జిల్లాలో మండలంలోని మొట్లపల్లి గ్రామపంచాయితీ జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికైంది. మొట్లపల్లి గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను, ఇంకుడు గుంతలు, వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించారు. పురోగతిలో ఉన్న ఇంటింటికి ఇంకుడుగుంత, మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించారు ఆయన వెంట ఎంపిడిఓ కృష్ణవేణి, సర్పంచ్ నరహరి పద్మ వెంకటరెడ్డి, ఎంపిఓ వినోద్‌కుమార్, ఏపీఓ తిప్పారపు రాము, టెక్నికల్ అసిస్టెంట్ మహేందర్, మానస, స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్ భాస్కర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్ సదానందం, ఐకెపిసిసిలు శ్రీనివాస్, బాపురావు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

గాలి మాటలతో పబ్బం గడుపుతున్న బీఆర్ఎస్

ఎంపీపీ మలహాల్‌రావు



నవతెలంగాణ-మల్హర్‌రావు

గాలి మాటలతో బీఆర్ఎస్ నాయకులు పబ్బం గడుపుతున్నారని మండల ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు ఆరోపించారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూడు పంటలకు కరెంట్ ఇస్తుందనడం సిగ్గుచేటన్నారు. దమ్ముంటే కేసీఆర్ మూడు పంటలు అని చెప్పడం కాదు మూడు పంటలకు రైతుబంధు ప్రకటించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తామని అబద్ధపు ప్రకటనలు చేయడం కాదని, స్వయంగా జెన్కో సిఎండి సింగిల్ ఫేస్ 24 గంటలు, త్రిఫేస్‌కు ఇవ్వడం లేదని చెప్పినట్లుగా తెలిపారు. కాని బీఆర్ఎస్ నాయకులు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లుగా చెప్పడం సిగ్గుచేటన్నారు. దమ్ముంటే 24 గంటలు విద్యుత్ వ్యవసాయానికి ఇస్తున్నట్లుగా నిరూపించాలంటే సబ్‌స్టేషన్లలో లాక్ గ్రూపులు చెక్ చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అప్పటి పౌరసరఫరాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మొలకెత్తిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కటకం మధుసూదన్‌రావు, కేశరపు చెంద్రయ్య, తిర్రి సమ్మయ్య, బొబ్బిలి రాజుగౌడ్, పల్లెర్ల మధు, ఇందారపు ప్రభాకార్, రాజయ్య, దుర్గాప్రసాద్, రాజసమ్మయ్యలు పాల్గొన్నారు.

మెడిగడ్డ బ్యారేజీ 65 గేట్లు ఎత్తివేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం వద్ద గోదావరి నీటి ప్రభావం పెరుగుతుంది. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో అధికారులు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు గురువారం వరద ప్రవాహం పెరగడంతో మేడిగడ్డ బ్యారేజీ 65గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు ఎగువ నుండి వస్తున్న వరద ప్రవాహం పెరిగి మేడిగడ్డ బ్యారేజీకి 545410 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో 65 గేట్లు తెరిచి545410 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. మేడిగడ్డలో 94.60 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మి ంచిన మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీలు జలకలను సంతరించుకుని పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ -మహాముత్తారం

ఆర్టీసీ బస్సు ఢీకొని కోమాల్లోకి వెళ్ళిన వ్యక్తి గురువారం ఎంజీఎం ఆస్పత్రిలో మృతి చెందారు. భార్య, పిల్లలకు పది నిమిషాల్లో వస్తానని చెప్పి కాటారం నుండి ఇంటికి వస్తున్న క్రమంలో డ్రైవర్ నిర్లక్ష్యంతో ఆర్టీసీ బస్సు రాంగ్ రూట్లో వచ్చి ఢీకొనడంతో యువకుని తలకు గాయాలయ్యాయి. కోమాల్లోకి వెళ్లడంతో అత్యవసరంలో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ఈఘటన కాటారం మండలం చింతకాని బ్రిడ్జి వద్ద జరిగి సుమారు 15 రోజులు అవుతున్నాయి. గురువారం ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తన సొంత గ్రామం మాదారంలో తన కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు గంప రాజు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి కూలి నాలి చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కుటుంబానికి పెద్ద దిక్కు మృతి చెందడంతో ఆ కుటుంబానికి దిక్కెవరని, వారికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు, ఆవేదన వ్యక్తం చేశారు.

హోంగార్డుల సేవలు అభినందనీయం

ఎస్పీ అడ్మిన్ వి.శ్రీనివాసులు



నవతెలంగాణ-భూపాలపల్లి/మహదేవ్‌పూర్

పోలీసులతో సమానంగా హోంగార్డ్స్ అందిస్తున్న సేవలు అభినం దనీయమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడ్మిన్ ఎస్పీ వి.శ్రీనివాసులు అన్నారు. గురువారం మహదేవ్‌పూర్ పోలీసుస్టేషన్ లో విధులు నిర్వహిస్తూ హోంగార్డు నుంచి పదవీ విరమణ పొందిన ఎండీ.నయీమ్(60 ఏళ్లు)ను జిల్లా పోలీసు కార్యాలయలో ఎస్పీ అడ్మిన్ వి.శ్రీనివాసులు సత్కరించి, బహుమతులు అందజేశారు. అనంతరం అడ్మిన్ ఎస్పి మాట్లాడుతూ హోంగార్డుల విభాగం పో లీస్ శాఖలో అంతర్భాగమే అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, బందోబస్తు వంటి విధుల్లో హోంగార్డులు తమ వంతు పాత్ర పోషిస్తున్నారని, వారికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని పేర్కొన్నారు. హోంగార్డు కరీంనగర్ విభాగంలో సుదీ ర్ఘకాలం సేవలందించిన ఎండి నయీం, తన శేష జీవితాన్ని సంతోషంగా గడ పాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ శ్రీకాంత్,హోంగార్డు ఆర్ఎస్ఐ సురేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు యాదిరెడ్డి, అమ్రుసింగ్‌లు పాల్గొన్నారు.

ఆర్డీవో రమాదేవిని కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

భూపాలపల్లి ఆర్డీవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కె.రమాదేవిని గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు బుర్ర కుమారస్వామి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోల రాజమల్లు, ఆముదాల రామచందర్, రైతులు చిదురాల మల్లయ్య, విస్లావత్ రాజారాం, ఎండీ యాకుబ్, సెగ్గం శంకర్ తదితరులు ఉన్నారు.

ఇటీవల బదిలీపై వచ్చి భూపాలపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన భూపాలపల్లి ఆర్డీవో రమాదేవిని గురువారం పీఎసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్‌యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అర్బన్ నాయకులు నలిగేటి సతీష్ కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానాన్ని బోధించేందుకే మదన్న విజ్ఞాన యాత్రలు

జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఆసియా ఖండంలో రెండవ అతి పెద్ద గ్రంథాలయం అన్నా సెంట్రల్ లైబ్రరీని సందర్శించిన తర్వాత తొలి సారిగా మహదేవపూర్ పర్యటనకు విచ్చేసిన పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మదన్నను అభినందిస్తూ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పుట్ట మదన్న బాటలో నడుస్తున్న జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షినిని సన్మానించారు.. జ్ఞానాన్నీ బోధించేందుకే పుట్ట మదన్న విజ్ఞాన యాత్రలని, భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని మంథని నియోజకవర్గంలో నింపేందుకు లండన్ నగరంలోని మ్యూజియంను సందర్శించారన్నారు. మహనీయుల చరిత్ర తెలుసుకోకపోతే అబద్దాలనే నిజాలుగా నమ్మాల్సి వస్తుందని, సత్య అన్వేషకుడు పుట్ట మదన్న బాటలో నడిచి పొందిన జ్ఞానాన్ని మరో పదిమందికి పంచాలన్నారు. మళ్ళీ మదన్నే మంథని ఎమ్మెల్యే కావాలని ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు కోరుకుంటున్నారని, మదన్నను ఎమ్మెల్యే చేసేంతవరకు బీరాస పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

ముక్తీశ్వరస్వామిని దర్శించుకున్న శిక్షణ ఐఎఎస్‌లు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి వారిని గురువారం తెలంగాణ ట్రైనింగ్ ఐఏఎస్ అధికారులు ఉమాశంకర్, అమిత్, కిరణ్మయి, శ్రద్దలు దర్శించుకున్నారు. ముందుగా వారిని అర్చకులు రాజగోపురం నుండి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారికి అభిషేకం, అమ్మవారి దేవాలయంలో దర్శనం అనంతరం ఆలయ కార్యోర్వ హణాధికారి ఎస్.మహేష్ ధర్మకర్తలు కామిడి రామ్‌రెడ్డి, బండి రాజయ్య స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించిన అనంతరం అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ ఆలయ సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

మేడిగడ్డ బ్యారేజ్‌ని సందర్శించిన శిక్షణ ఐఏఎస్‌లు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మర్రి చెన్నారెడ్డి మానవవరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ శశా ంక్‌గోయల్ ఆదేశాలతో కోర్సు డైరె క్టర్ ఎస్ రామచంద్రమ్ సూచనల మేరకు నోడల్ అధికారి శ్రీనివాస్ పెద్దబోయిన ఆద్వర్యంలో ఆరుగురు శిక్షణ లో ఉన్న 2022 బ్యాచ్ ఐఏఎస్ అధికారులు ఉమా శంకర్, అమిత్, మయాంక్, వికాస్, కిరణ్మయి శ్రద్ధలు గురువారం కాళేశ్వరం ఆలయాన్ని సంద ర్శించి తదనంతరం శిక్షణలో భాగంగా కాళేశ్వరం-మెడిగడ్డ బ్యారేజీని సందర్శించారు. ఈకార్యక్ర మంలో మేదిగడ్డ బ్యారేజ్ డిఈ తిరు పతిరెడ్డి, నీటిపారుదల ఏఈ, జేఈలు, మహదేవ్‌పూర్ డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ, ఎస్ఐ లక్మంరావు, దేవ స్థానం ఈవో మహేష్, హరిత హోటల్ మేనేజర్ సురేష్, ఆర్ఐ జగన్మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

కాకతీయ న్యాయకళాశాల విద్యార్థుల రక్తదానం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రెడ్‌క్రాస్ సొసైటీ, ఎన్ఎస్ఎస్‌ల ఆధ్వర్యంలో గురువారం హనుమకొండ కాకతీయ న్యాయకళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో కాకతీయ న్యాయకళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు. తలాసీమియా బాధితుల కోసం ఇతరుల ప్రాణాలను కాపాడటానికి పునర్జన్మ ఇవ్వడానికి రక్తదానం చేయడం సంతోషం కలిగించిందని రక్తదాతలైన విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ న్యాయ కళాశాల ప్రొఫెసర్ శ్రీనివాస్,విద్యార్థులు జి.ప్రభుచరణ్, సిహెచ్.రాజు, బి.ప్రశాంత్‌కుమార్,ఎల్.రాము తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలకు ఆర్డీఎఫ్ విద్యార్థులు



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

మండలంలోని రెడ్లవాడలోని ఆర్డీఎఫ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికైనట్లు హెచ్ఎం సీహెచ్.చేరాలు తెలిపారు. ఆర్డీఫ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ముల్క ఐశ్వర్య, భూక్యా మీనాక్షిలు ఇటీవల నిర్వహించిన పోటీల్లో ఉత్తమప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులను గురువారం హెచ్ఎం చేరాలు, కో-ఆర్డినేటర్ బాబు రావు, ఇన్చార్జీ నగేష్, విజేందర్, పీఈటీ జాటోత్ నాగేశ్వర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందించారు.

గ్రామాల్లో డీపీఓ పర్యటన



నవతెలంగాణ-రాయపర్తి

మూడురోజులుగా మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా వరంగల్ డిపిఓ కల్పన మండలంలోని రాయపర్తి, కొండూరుగ్రామాల్లో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు విజంభించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గ్రామాల్లో విధిగా పారిశుద్ధ్య కార్యక్రమాలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న తరుణంలో ప్రైవేట్ కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వ్యాఖ్యానించారు. గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు చేపడుతూ పంచాయతీలు బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ యంత్రాలు, ఇతర పారిశుద్ధ్య సామగ్రి అందుబాటులో ఉంచుకోవాలి అన్నారు. తాగునీటి కలుషితంతో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వివరించారు. గుంతల్లో నీరు నిల్వలేకుండా చూడటంతో పాటు నిరంతరం పారిశుద్ధ్య పనులు చేయాలని సూచించారు. ఆమెతోపాటు ఎంపిఓ తుల రాంమోహన్, సర్పంచులు గారె నర్సయ్య, కర్ర సరిత రవీందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్‌నాయక్ తదితరులు ఉన్నారు.

అధిక ఫీజులతో హడలెత్తిస్తున్న ఎన్ఆర్ఐ విద్యాసంస్థలు

కళాశాల గుర్తింపును రద్దు చేయాలి : మంద నరేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఎన్ఆర్ఐ కళాశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులతో కాలేజీ ముందు ఏబీఎస్ఎఫ్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ పేద విద్యార్థుల నుండి అధికమొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నా ఎన్ఆర్ఐ కళాశాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. జిల్లాలో విద్యార్థులనుండి ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న ఎన్నారై విద్యాసంస్థలను మూసివేసి విద్యార్థులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాజ్ సాయి, కిరణ్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-ధర్మసాగర్

బొడ్డు సురేష్ కుమార్ టీవీ 5 రిపోర్టర్ కుటుంబానికి మాదిగ జర్నలిస్టు పోరాట సమితి ఆధ్వర్యంలో ఆర్థికసహాయం చేశారు. గురువారం మండల వారి కుటుంబాన్ని ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బొక్క దయాసాగర్, ఆరురి రమేష్ వారి బృందం సందర్శించి రూ.35,500లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురేష్ కుటుంబానికి నివేశన స్థలం, దళిత బంధు పథకం అందించేలా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. సురేష్ కుటుంబానికి అండగాఉంటూ తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని అన్నారు.ఈ కుటుంబసభ్యులకు సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ సంఘం తరుపున కతజ్ఞతలు తెలిపారు. సంఘంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరు ఆరోగ్య నియమనిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి అంతడుపుల శ్రీనివాస్, సంఘ సభ్యులు జయరాజ్, సాల్మన్, కటుకూరి రవికుమార్, నరేందర్, పొడిశెట్టి కరుణాకర్,కొట్టే పద్మయ్య, గజ్జలసుమన్, పోలమారి గోపాల్, బూర సదానందం, హనుమకొండ ప్రసాద్, పోలుమారి ప్రకుల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూలి రేట్ల పోరాటాలు ఉధృతం చేస్తాం



నవతెలంగాణ-చెన్నారావుపేట

రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మికుల కూలీరేట్లను పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురా లు మొగులోజు శారద అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయకార్మికుల వేతనాలు పెరగకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పెడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీసవేతనం జీవోను సమీక్షించపోకపోవడం విచారకరమని ,కూలిరేట్ల పై పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

వర్షాల ఉధృతికి ఉప్పొంగిన చలివాగు

20 ఫీట్లకు చేరిన వరద నీరు- అలుగుతో రైతుల హర్షం



నవతెలంగాణ-శాయంపేట

ఇటీవల కురుస్తున్న ఎడతెరపి లేని వర్షాలతో చలివాగు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరి నిండుకుండలా మారి జలకళను సంతరించుకుంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 20 ఫీట్ల నీటిమట్టం చేరుకుంది. ప్రాజెక్టులోకి ఉధతంగా వరద నీరు చేరడంతో అలుగు పడుతుంది. దీంతో ఆయకట్టు రైతులు హర్షంవ్యక్తం చేస్తున్నారు. చలివాగు ప్రాజెక్టు అలుగు పడుతుండడంతో అధికారులు భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. యువకులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రాజెక్టు సమీపంలోకి ఎవరు రావద్దని హెచ్చరికలు జారీచేస్తున్నారు.

రథయాత్ర విజయవంతం చేయాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

టీఎస్ సీపీఎస్ఈయు రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ ఆధ్వర్యంలో 33 జిల్లాల పాత పెన్షన్ సాధనలో భాగంగా నర్సంపేటలో నిర్వహించే రథయాత్రను విజయవంతం చేయాలని టీఎస్ సిపిఎస్ఈయు మండల అధ్యక్షుడు బానోత్ వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర స్వామి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకాలసెంటర్ నుండి గెస్ట్‌హౌస్ వరకు పాదయాత్ర ఉంటుందన్నారు. అనంతరం రెడ్డిఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటల నుండి 12.30గంటలవరకు నిర్వహించే సమావేశానికి మండలంలోని సీపీఎస్, ఓపిఎస్ ఉద్యోగులు, అన్ని సంఘాల బాధ్యులు, అన్నిశాఖలలో పనిచేసే ఉద్యోగు లు అందరూ పాల్గొని విజ యవంతం చేయాలని పిలుపునిచ్చారు.

23న గౌడ హాస్టల్లో గౌడ సంఘాల జేఏసీ ఏర్పాటు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లా కేంద్రంలోని గౌడ హాస్టల్లో ఈనెల 23వ తేదీ ఉదయం 10:30 గంటలకు ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాల జేఏసీ ఏర్పాటుకు విస్తత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంతో పాటు జిల్లాలో ఒక టికెట్ డిమాండ్ చేయాలని ఉద్దేశంతో జేఏసీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు ప్రకటించారు. అన్ని సంఘాల నాయకులు రావాలని కోరారు.

పండ్ల తోటలను పెంచడానికి ప్రభుత్వ శ్రీకారం : కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

పండ్లతోటలను పెంచడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని,ఆసక్తి గల రైతులు ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య తెలిపారు. ప్రస్తుత సమాజంలో పౌష్టిక ఆహారం లోపం వలన వివిధ రకాల వ్యాధుల బారినపడుతున్నారు. దీనికి కారణం సమతుల్య ఆహారం అభించకపోవడం, సమతుల్య ఆహారం అందించడం కోసం పండ్ల తోటలను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం,ఉద్యానవనాలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీపథకం అనుసంధానంతో చేపట్టుటకు నిర్ణయించిందన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో 50 వేల ఎకరాలలో పెంచేందుకు, ఈ పథకం లో మామిడి, నిమ్మ, బత్తాయి, జామ,ఆయిల్ ఫామ్,సపోటా, జీడి మామిడి, ఆపిల్ బేర్,కొబ్బరి,దానిమ్మ,మునగ, డ్రాగన్ ఫ్రూట్ కూడా చేర్చడం జరిగింది.

ఈ పండ్ల తోటలన్నింటికి ఈ సంవత్సరం నుండి బిందు సేద్యం పరికరాలపై రాయితీ ఇస్తున్నదని, ఈ పథకం ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్నకారు రైతులు ఉపాధిహామీ జాబ్ కార్డ్, నీటి వసతి కలిగిన రైతులకు 5ఎకరాలు వరకు పరిమితి ఉంటుందన్నారు. డ్రాగన్ ఫ్రూట్ రైతులకు 0.5ఎకరాల వరకు ఇవ్వబడుతున్నది.ఈ ఏడాది 980 ఎకరాలు లక్ష్యంగా నిర్దేశించారని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

సెలవుల్లో పాఠశాలలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం రెండు రోజులు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించిన దాన్ని పాటించకుండా స్కూల్స్ నడిపిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి దొగ్గేల తిరుపతి, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి గురువారం హనుమకొండ వడ్డేపల్లిలోని ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి ఇ.రామకిషన్‌రాజుకు వినతి పత్రం అందజేశారు. విద్యను వ్యాపారం చేస్తూ అంగట్లో సరుకులాగా మారుస్తూ విద్యా పేరుతో తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు వసూలుచేస్తూ, ప్రభుత్వ జీఓలు అమలు చేయకుండా ఇష్టానుసారంగా ఫీజులను వసూలుచేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటు న్నారన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలపట్ల ప్రభుత్వం, విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే రెచ్చిపోతున్నారని, ప్రైవేటు విద్యాసంస్థలను ఆధునిక దుకాణాలుగా మార్చివేశారన్నారు. నగరంలోని ప్రైవేటు స్కూళ్లకు కనీస సౌకర్యాలు లేని వాటి మీద అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిబంధనలను పాటించని ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

వరద నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలి

జీడబ్ల్యూఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

వరద నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. గత రెండు రోజులుగా ఎడతె రపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోవడానికి హనుమకొండ పరిధిలోని ప్రాంతాలైన ఫాతిమా జంక్షన్, బాపూజీ నగర్, సమ్మయ్య నగర్, గోపాల్‌పూర్‌ఏరియా, వడ్డేపల్లి, కొత్తూరు ప్రాంతంలో గల బ్రిడ్జి, పరిమళ కాలనీ, పెద్దమ్మ గడ్డ ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సి న చర్యల గురించి అధికారులకు తగుఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా ఫాతిమా జంక్షన్ వద్ద డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. బాపూజీ నగర్ ప్రాంతంలోని హెచ్‌పీపెట్రోల్ పంపు ఆవరణలో గల డ్రైనేజీని అస్తవ్యస్తంగా నిర్మించడం వల్ల చిన్న వర్షానికే సమీపంలో గల ఇళ్లలోకి నీరు చేరుతున్నదని, డ్రైనేజీని సవ్యంగా నిర్మించుకునేలా చూడాలని నిర్మించుకొని పక్షములో ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలని కమీషనర్ ఆదేశించారు. వరద నివారణ చర్యల్లో భాగంగా వడ్డేపల్లి పరివాహక ప్రాంతాలలో నీరు నిలవకుండా చూడాలని,24/7 సిబ్బంది అందుబాటులో ఉండాలని, నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని, సమయ్య నగర్ ప్రాంతంలో పాత సామాగ్రి దుకాణానికి ట్రేడ్ లైసెన్స్ ఉందో పరిశీలించాలని ఇదే ప్రాంతంలో మిగిలిపోయిన పాత (ఇనుప) సామాగ్రికి వేలం పాట నిర్వహించాలని కమీషనర్ అధికారులకు సూచించారు. నాల్గవ డివిజన్ లోటస్‌కాలనీలో పర్యటించే క్రమంలో స్థానికంగా ఖాళీప్లాట్‌లలో నీరునిలిచి ఉండ డాన్ని గమనించిన కమిషనర్ సదరు యాజమాన్యా లకు నోటీసులు జారీ చేయాలని అధి కారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరే టర్ బొంగు అశోక్, అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ ఓశంకర్ లింగం, ఈఈలు రాజయ్య, సంజయ్‌కుమార్, డీఈలు రవికుమార్,సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీల అభ్యున్నతి,సాధికారత దిశగా ముందుకు సాగాలి



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

గ్రామాల్లోని మహిళల్లో ఆర్థిక, అభ్యున్నతికి , మానసికంగా మనో ధైర్యాన్ని నింపేందుకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్దిస్వప్న అన్నారు. నెక్కొండ మండలంలోని రెడ్లవాడ, తోపనపల్లి, అలంకానిపేట రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాలను జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న మండల నేతలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు.ఎమ్మెల్యే పెద్ది కషితో నర్సంపేట నియోజకవర్గంలో 3,500 మంది మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. నియోజకవర్గంలో స్త్రీల అభ్యున్నతి కొరకు పాటుపడుతూ వారి సాధికారతను పెంపొందించేవిధంగా,మహిళ పొదుపు సంఘాల ఆర్థిక అభివృద్ధితోపాటు,మానసిక స్థైర్యాన్ని నింపేవిధంగా ప్రోత్సహిస్తున్నరన్నారు.

ఉచిత కుట్టుమిషన్ల శిక్షణ కార్యక్రమాన్ని నిరుద్యోగ మహిళలు, గహిణులంతా సద్వినియోగపరచుకొని కుటుంబాలకు ఆర్థిక చేయూతనిచ్చేలా ఎదగాలన్నారు. శిక్షణ ఆనంతరం సర్టిఫికేట్ ఇచ్చి టెక్స్టైల్ పార్కులో ఉపాధి చూపనునట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ రమేష్ నాయక్, జెడ్పిటిసి సరోజన హరికిషన్, పిఎసిఎస్ చైర్మన్లు సంపత్‌రావు, మారం రాము, సర్పంచ్‌లు శ్రీలతప్రసాద్, అనంత లక్ష్మీ రవి, ఫకీరు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, ఉపసర్పంచ్ వీరభద్రం, నర్సయ్య, సోమయ్య ఎంపిడిఓ ప్రవీణ్, ఏపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే పెద్ద కొరుపోలులో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రంను సర్పంచ్ మహబూబ్ పాషా ఎంపిటిసి సుకన్య చెన్నారెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంద్రాసేనా రెడ్డి, సొసైటీ వైస్ ఛైర్మన్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి





నవతెలంగాణ-ఎల్కతుర్తి

గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 15 రోజుల నుండి సమ్మె చేసిన ప్రభుత్వం పట్టించుకోకపోగా, సమ్మె విరమించండి ప్రజలకు ఇబ్బంది అవుతుంది మీకు మంచి పేరు ఉన్నది మీరు పని చేయండి అని ప్రభుత్వము అంటుంది. అని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడెల్లి లక్ష్మణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో చేస్తున్న కార్మికుల సంఘానికి మద్దతుగా ఆయన మాట్లాడుతూ, మీ డిమాండ్ పరిష్కరిస్తాము అని మాత్రం చెప్పడం లేదు, తెలంగాణ రావడానికి జిపి కార్మికులు కీలకపాత్ర పోషించారు. మరి కరోనా కష్టకాలంలో జిపి కార్మికులు గ్రామంలో ఎవరికి కరోనా వచ్చినా, వారి ఇంటి ముందు క్లీన్ చేయడము, వారికి నిత్యవసర వస్తువులు పాలు కూరగాయలు, మరియు ఏ సమస్యలు ఉన్నవారికి తీర్చడం జరిగింది .ఎవరైనా చనిపోయిన గ్రామపంచాయతీ సిబ్బంది దహన సంస్కారలు చేయడం జరిగింది. ఎన్ని పనులు చేయడం వల్ల ఎంతోమంది కార్మికులు కరోనా బారిన పడి ఇబ్బందులు గురి అయినారు. ఇన్ని పనులు చేసిన కూడా ఈ గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ ఏదైనా వ్యక్తం చేశారు. మా డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మెలో కొనసాగుతామని ప్రకటిస్తున్నాం గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు ఎల్కతుర్తి మండల కమిటీ పక్షాన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుడితాడి రవీంద్రరావు, మండల కార్యదర్శి నిమ్మల వెంకటేశ్వర్లు, స్వామి రెడ్డి, సునీల్, కట్కూరి శ్రీనివాస్, గొర్రె రమేష్, శ్రీనివాస్, కుమారస్వామి, మొగిలి, సుమన్, కోమల, స్వర్ణ, సులోచన, తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై జీపీ కార్మికుల నిరసన

భీమదేవరపల్లి : మండల కేంద్రం మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారానికి 15వ రోజుకు చేరుకున్నాయి. కార్మికులు మోకాళ్ళపై కూర్చొని తమ నిరసన వ్యక్తం చేశారు గ్రామ పంచాయతీలో చాలా ఏళ్లుగా వెట్టిచాకిరి చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు ఆరోగ్య భద్రత కల్పిస్తూ కనీసం వేతనం అమలు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జీపి కార్మికులు నీలం కుమార్ మంగ సారయ్య బోయిని సంపత్ పందుల రాజు కొట్టే బాబు తిరుపతమ్మ రాధమ్మ పాల్గొన్నారు.

ఎంపీపీపై అవిశ్వాసం నెగ్గేనా !?

ఆగస్టు 9న అవిశ్వాసం

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శాసన సభ్యులుగా మరో దాపా విజయం సాధించడానికి శతవిధాల కషి చేస్తున్నారు. మరింత పటిష్టం చేయాలని ఉద్దేశంతో మండలానికి కన్వీనర్లను నియమించారు. క్యాడర్ నుండి లీడర్ దాకా సమన్వయం చేసుకొని గ్రూపు రాజకీయాలకు చెక్ పెట్టి మండలంలో పార్టీని బలోపేతం చేయాలని పార్టీనేతలకు దిశ నిర్దేశం చేశారు. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి, పార్టీలో ఎంపీపీ, మండల కన్వీనర్ ఎంపీటీసీలు మధ్య విభేదాలు తరస్థాయికి చేరాయి. ఎన్నికల సమయం దగ్గర పడేకొద్దీ ఆ పార్టీలో ఎంపీపీ పై అవిశ్వాసం పోరు తీవ్ర రూపం దాల్చుతుంది, ఎంపీపీ బాదవత్ విజేందర్, మండల కన్వీనర్ కంది కష్టారెడ్డి మధ్య విభేదాలు బహిరంగ రహస్యమే ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులోనే మండల కన్వీనర్ పై దాడికి పాల్పడిన సంఘటన కలకలం సృష్టించింది, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వెంటనే ఎంపీపీ పదవి నుండి తొలగించడానికి టిఆర్ఎస్ ఎంపీటీసీలు అవిశ్వాస నోటీసులు ఆర్డీవోకు అందజేశారు. ఈ మేరకు అధికారులు 11 ఎంపీటీసీలకు ,ఎంపీపీ కి ఆగస్టు 9 అవిశ్వాస తీర్మాన సమావేశం ఏర్పాటు చేయాలని మండల పరిషత్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు స్థానిక శాసనసభ్యులు మండలంలో పట్టు కోల్పోకుండా ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో ఎంపీపీ పై అవిశ్వాస పోరును ప్రవేశపెడతారా! లేదా అనేది చర్చనీయాంశంగా మారింది.

చలివాగు హై లెవెల్ బ్రిడ్జి ప్రారంభంతో తొలగిన ప్రజల కష్టాలు



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల-జోగంపల్లి గ్రామాల మధ్య రూ.7 కోట్లతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జి ప్రారంభంతో ప్రజల కష్టాలు తొలగిపోయాయి. హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టక ముందులో లెవెల్ బ్రిడ్జిపై ప్రజలు ప్రయాణం చేసేవారు. వర్షాకాలంలో చలివాగు ప్రాజెక్టు అలుగు పోసినప్పుడల్లా బ్రిడ్జి పైనుండి వరద నీరు ఉదతంగా ప్రవహించి రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. దీంతో కొప్పుల గ్రామస్తులు పరకాల, మాందారిపేట మీదుగా మండల కేంద్రానికి చేరుకునే వారు. ఈ సమస్యను కొప్పుల గ్రామస్తులు అప్పటి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారికి విన్నవించడంతో సీఎం కేసీఆర్ తో మాట్లాడి ప్రత్యేక ఫండ్ నుండి రూ.7కోట్ల నిధులు మంజూరు చేశారు. తర్వాత జరిగిన ఎన్నికలలో మధుసూదనాచారి ఓటమి పాలు కావడం, ఎమ్మెల్యేగా గండ్ర వెంకటరమణారెడ్డి గెలవడం, కాంగ్రెస్‌పార్టీ వీడి టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిపోయాయి. గండ్ర హయంలో చలివాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం ఎట్టకేలకు పూర్తయింది. దీంతో ఈ నెల 9న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ ఛైర్పర్సన్ గండ్ర జ్యోతి అట్టహాసంగా చలివాగు బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఇటీవల కురిసిన వర్షాలతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించకుంటే రాకపోకలు నిలిచిపోయేవని, బ్రిడ్జి నిర్మాణంతో తమ కష్టాలు తొలగిపోయాయని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

ఎమ్మెల్యే అరూరికి లక్ష మెజార్టీ ఖాయం



నవతెలంగాణ-పర్వతగిరి

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజక వర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే అరూరి రమేష్ మళ్లీ లక్షమెజార్టీతో గెలుపు ఖాయమని మండలంలోని చింతనెక్కొండ బీఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే రమేష్‌ను గురువారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆరూరితో మాట్లాడారు. మండలంలో 33 గ్రామాల్లో ఆరూరి నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీ తనదైన ముద్ర వేసుకుందని రానున్న ఎన్నికల్లోమళ్లీ గెలిచి వరంగల్ జిల్లా నుండి మంత్రిగా వస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ ఏఎంసి డైరెక్టర్ జితేందర్‌రెడ్డి,సర్పంచ్ గటికసుష్మామహేష్, ఉప సర్పంచ్ దేవేందర్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జీడి గట్టయ్య,మాజీ ఎంపిటిసి యాలాద్రి, తాశంశెట్టి రఘు, జీడి ప్రసాద్, మడూరి రాజు, కోల నారాయణ,కుమారస్వామి, మల్లయ్య, పసునూటి రాజు, బొల్లం రఘు,ధబ్బెట నరేష్,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ హాస్టల్ నూతన భవన నిర్మాణం చేపట్టాలి

ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు ల్యాదల్ల శరత్



నవతెలంగాణ-మట్టెవాడ

సాంఘికసంక్షేమ హాస్టల్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ప్పటికీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు లేవని ఏఐఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షులు ల్యాదళ్ల శరత్ అన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు గురువారం వరంగల్ జిల్లాలోని రంగంపేటలోని యస్‌టి సంక్షేమ వసతిగృహంలో ఏఐఎస్ఎఫ్ బృందం సర్వే నిర్వహించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లు సమస్యలకు నిలయంగా ఉన్నాయని, మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం హాస్టళ్లలో రుచికరమైన భోజనం పెట్టడం లేదని విద్యార్థులు వారి సమస్యలు విన్నవించుకున్నారనీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్‌చార్జి పెంచామని చెప్పడం తప్ప అమలు పరచడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వంసంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమ స్యలతోపాటు ఖాళీగా ఉన్న వార్డెన్, వర్కర్లను నియమించి విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు. లేని పక్షాన ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇచ్చంపల్లి సాగర్, అఖిల్ రమేష్, ప్రశాంత్‌తోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓపీఎస్ సంకల్ప రథయాత్రను జయప్రదం చేయండి

నేడు వరంగల్‌కు చేరుకోనున్న రథయాత్ర



నవతెలంగాణ-సుబేదారి

ఉద్యోగుల పాత పెన్షన్ రథయాత్ర నేడే వరంగల్ కు చేరుకోనుందని టి ఎస్ సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కందుల జీవన్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల గుండా రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ నేతృత్వంలో సాగుతున్న పాతపెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర శుక్రవారం సాయంత్రం 3.30 గంటలకు వరంగల్ వెంకటరమణ థియేటర్ జంక్షన్ చేరుకోనుందని అక్కడికి వేల సంఖ్యలో ఉద్యోగ,ఉపాధ్యాయులు చేరుకొనుటకు సిద్ధమయ్యారన్నారు.అక్కడినుండి జేపీఎన్ రోడ్ మీదు గా హనుమకొండ పెట్రోల్ పంప్ నుండి కీర్తి అమరవీరుల స్థూపం వరకు బైకుల మీదుగా, కార్లతో తెలంగాణ సంస్మృతి ఉట్టిపడే విధంగా ఉద్యోగులు 10వేలకు పైగా హాజరవుతారన్నారు.

వీరి ఏకైక లక్ష్యము పాత పెన్షన్ సాధనే అని ఆయన అన్నారు. ఈ ఎలక్షన్ల ముందే ఖచ్చితంగా నూతన పెన్షన్‌రద్దు చేసుకోవాలనే ఉద్దేశంతో బలంగా పోరాడుతున్నా రని ఇప్పటికే ఉద్యోగ ఉపాధ్యాయుల అన్ని సంఘాలు సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఉద్యోగ ఉపాధ్యాయుడు స్వచ్ఛందంగా ఈ ర్యాలీలో పాల్గొనాలని పాతపెన్షన్ సాధించుకునే వరకు అవిరామంగా ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ ప్రతిఉద్యోగ ఉపాధ్యాయుడు పాత పెన్షన్ సాధనే లక్ష్యంగా ఉద్యమించాలని పేర్కొన్నారు. రాష్ట్ర సెక్రెటరీ షేక్ అఫ్జల్, రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటస్వామిలు మాట్లాడుతూ వర్షం పడిన, తుఫాను వచ్చిన లెక్కచేయకుండా ప్రతి ఉద్యోగి తన కోసం, తన కుటుంబ భవిష్యత్తు కోసం ఈ పాత పెన్షన్ సంకల్ప రథయాత్రని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వార్షిక రుణ ప్రణాళిక విడుదల



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా వార్షిక రుణ ప్రణాళిక (2023-24)ను గురువారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ కె.శశాంక విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం మొత్తం రుణ లక్ష్యం 3,222 కోట్ల రూపాయలు ఉండగా,ఇందులో వ్యవసాయరుణాలకు రూ.2,627 కోట్లు, సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలకు రూ.282 కోట్లు, ఇతర ప్రాధాన్యతా, ప్రాధాన్యేతర రంగాలకు రూ.313 కోట్ల రూపాయలను కేటాయించినట్లు వెల్లడించారు. వివిధ రంగాలకు కేటాయించిన లక్ష్యాన్ని బ్యాంకర్లు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎం.ఆర్.సత్యనారాయణ మూర్తి, ఎస్.బి.ఐ.ఎడిబి చీఫ్ మేనేజర్ రవి, ఎస్బిఐ ఇందిరా గాంధీ చౌక్ మేనేజర్ విజయ్‌రావు, యుబిఐ మేనేజర్ ఎం.భాస్కర్ రావు, అగ్రికల్చర్ ఏ.డి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై బీఎల్‌ఓలకు శిక్షణ : తహసీల్దార్ నాగేంద్రప్రసాద్

నవతెలంగాణ-తొర్రూరు

100-పాలకుర్తి నియోజకవర్గంవర్గ పరిధిలోని తొర్రూరు మండలం నందు ఎన్నికల విధులపై గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ జనగామ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాలకుర్తి నియోజకవర్గం పరిధిలోని తొర్రూరు మండలానికి చెందిన 74 మంది బూతు స్థాయి అధికారులకు, ఏడుగురు సూపర్వైజర్లకు స్థానిక సమతా డిగ్రీ కళాశాలలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ శిక్షణలో కొత్త ఓటరు నమోదులపై, ఎన్నికల విధులలో భాగంగా ఫారం-6, ఫారం-7, ఫారం-8 నమోదులు చేయడం, బియల్ఓ యాప్ పై అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. ఈ సదస్సులో ఆర్.యాకయ్య, ఎ.మనోజ్ గారలచే శిక్షణ కార్యక్రమం నిర్వహించి, అట్టి శిక్షణ కార్యక్రమమును బియల్ఓలు ఎంత వరకు అవగాహన పొందారని పరీక్ష కూడా నిర్వహించామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమములో మండల గిర్దావర్, బియల్ఓలు, సూపర్ వైజర్స్ పాల్గొన్నారు.



వైద్యాధికారులు అందుబాటులో ఉండాలి

గర్భిణీలను ఆసుపత్రికి తరలించాలి - మంత్రి హరీష్ ఆదేశం

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా ఏలాంటి ప్రాణాష్టం జరగకుండా వైద్యాధికారులు అందుబాటులో ఉండాలని గ్రామీణ ప్రాంతాల్లో నెలలు నిండిన గర్భిణీలను ఆసుపత్రికి తరలించాలని మంత్రి హరీష్ రావు మహబూబాబాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం మంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో డిఎంహెచ్ హరీష్ రాజు వైద్యాధికారులు పాల్గొన్నారు. హెల్త్ మినిస్టర్ హరీష్ రావు మాట్లాడుతూ జిల్లాలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, నష్ట నివారణ చర్యల కొరకు ముఖ్యంగా ఈ సీజన్లో ఎవరికి కూడా సెలవులు ఇవ్వకుండా రద్దు చేయాలని ఆదేశించారు. హాస్పిటల్ స్టాఫ్ అంతా కూడా హెడ్ క్వార్టర్‌లో ఉండాలని సూచించారు. వారం పది రోజుల్లో ఏఎన్‌సీఎస్ కేసెస్ డెలివరీ అయ్యే గర్భిణీ స్త్రీలను అందర్నీ కూడ ఏరియా, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కి తరలించే విధంగా చర్యలు తీసుకోమని వైద్యాధికారులకు ఆదేశించారు.అత్యవసర మందులన్నీ పాముకాటు, తేలుకాటు సంబంధించిన మందులను కూడా నిల్వ ఉంచుకోవాలని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలైన కోమట్లగూడెం, గంగారం, గూడూరు, తీగలవేణి, పరిధిలోని గర్భిణీ స్త్రీలందరినీ ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో కీటక జనత వ్యాధులు, మలేరియా, డెంగు చికెన్,గునియా,, వ్యాధులు నివారణకు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా నీటి ద్వారా విరోచనాలు సంభవించును కాబట్టి ఓఆర్ఎస్ ప్యాకెట్స్ కూడా అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఉమా గౌరీ, డాక్టర్ అంబరీష్ డాక్టర్, డిఐఓ డాక్టర్ రాజకుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ జిల్లా అధికారులు పాల్గొనడం జరిగింది.

అనాథ పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలి

తండ సంఘ నాయకులు భీముడు



నవతెలంగాణ-నరసింహులపేట

నరసింహులపేట మండలంలోని నర్సిపురం బంజర లాలితండాకు చెందిన తల్లిదండ్రులు ఇద్దరు అనాథలు కావడంతో ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు స్పందించి వారిని ఆదుకోవాలని ఆ తండ సంఘం నాయకులు భీముడు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూగులోతు లక్‌పతి ఆకస్మిక మరణంతో అనాథలైన ఇద్దరు పిల్లలు. నరసింహపురం బంజర లాలితండలో గుగులోతు లక్పతి అను అతనికి గత 18 సంవత్సరాల క్రితం వివాహమైనది. ఇద్దరు మగ పిల్లలు. గత సంవత్సరం భార్య మంజుల ఆనారోగ్యంతో మరణించింది. అదే దిగులుగా తన పిల్లలను చూసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ వస్తున్న సందర్భంలో గుగులోతు లక్పతి రెండు కిడ్నీలు ఫెయిల్ అయి హఠాత్తుగా మరణించడం జరిగింది. ప్రస్తుతం పిల్లలు 13.15 సంవత్సరం కలిగిన పిల్లలు అనాథలై ఉన్నారు. వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని పిల్లలు వేడుకుంటున్నారు

డిగ్రీ కాలేజీ రహదారులకు రోడ్లు మంజూరు చేయండి



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ రహదారులకు రోడ్లు మంజూరు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మెన్ మంగళపెల్లి రామచంద్రయ్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ వర్షాలతో కాలేజీకి వెళ్లే రెండు దారుల్లో కూడా మొత్తం బురద మయంగా మారిందన్నారు. వర్షంపడితే ఉన్న రహదారి మెత్తం నీటితో నిండి బావిని తలపిస్తుందన్నారు. సరియైన రహదారి లేక వర్ష కాలంలో విద్యార్థులు కాలేజీకి హాజరు కావడం లేదన్నారు. ఈ సమస్య పై చాలా సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందించినా ప్రజా ప్రతినిధులకు వివరించిన పట్టించుకోవడం లేదు అని ఆరోపించారు. తక్షణమే డిగ్రీ కాలేజి రహదారులకు రోడ్లు మంజూరు చేయాలని లేని యెడల విద్యార్థులతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈదురు అజిత్, యం.డి అమీర్ నాయకులు మహేష్, సునీల్, వినయ్, వంశీ పాల్గొన్నారు.

వర్షపు నీరు నిలవకుండా చర్యలు

మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి



నవతెలంగాణ-తొర్రూరు

మునిసిపాలిటీలోని కాలనీల్లో వర్షపు నీరు నిలవకుండా చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి సరస్వతి తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గురువారం పట్టణంలోని 13వ వార్డుతోపాటు ఆయా వార్డులను 12వ వార్డు ఐదో వార్డ్‌లను సందర్శించారు. పలు వార్డుల్లో నిలిచిన నేటిని జెసిబి, సిబ్బంది సాయంతో నాళాలకు తరలించారు. వర్షపు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. నీరు నిలవడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయని సూచించారు. చెత్తనుసైతం ఎప్పటి కప్పుడు తొలగించాలని ఆదేశించారు. ఎడతెరిపి లేకుండా వర్షం పడుతుందని, దీంతో కాలనీలో నీరు నిలుస్తున్నాయని తెలిపారు. నీరు నిలవకుండా సాధ్యమైన ప్రాంతాల్లో పైపులైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఖాళీ ప్లాట్‌లలో నీరు నిలవకుండా సంబంధిత ఓనర్లు నీటి తొలగింపు, చెత్త తొలగింపు చర్యలు చేపట్టాలన్నారు. పురపాలక చట్టం ప్రకారం కాలి స్థలాల్లో ఎలాంటి ముళ్లపొదలు పెరగకుండా, మురుగు, అపరిశుభ్రత లేకుండా ఓనర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, కౌన్సిలర్ గుగులోతు శంకర్, నాయకులు జైసింగ్, మేనేజర్ కట్టస్వామి,సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడు మర్రి లింగయ్య ఆశయాలను కొనసాగిద్దాం

నవతెలంగాణ-వరంగల్ డెస్క్

సీపీఐ నాయకుడు మరి లింగయ్య ఆశయాలను కొనసాగిద్దామని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి అన్నారు. మర్రి లింగయ్య అనారోగ్య కారణంతో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఐ, సీపీఐ(ఎం) నాయకులు మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలోని సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్నికి ఎర్రజెండాలు, పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్నతనం నుండే సిపిఐలో పనిచేస్తూ తుది శ్వాస వీడే వరకు పార్టీలో కొనసాగినా అంకిత భావంగల నాయకుడన్నారు. పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన కమ్యూనిస్ట్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్ రెడ్డి, మండల కార్యదర్శి గంజి శేషాద్రి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, దొంతు స్టాలిన్, సీపీఐ(ఎం) నాయకులు గునిగంటి మోహన్, మల్లయ్య, లింగయ్య తదితరులు ఉన్నారు.



భారీ వర్షాల దష్ట్యా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి



బచ్చన్నపేటలో...



బయ్యారంలో...



గార్లలో...



మంగపేటలో...



ములుగులో కలెక్టర్ ఇలా త్రిపాఠి...



వాజేడులో...

ఏమైనా సంఘటనలు జరిగితే సమాచారం ఇవ్వండి - మరో మూడు, నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు పొంగుతున్న వాగులు - అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లొద్దు - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు

అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపినందున భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం వాజేడు మండలంలోని పేరూరు, చండుపట్ల కృష్ణాపురం, మొడికుంటవాగు,పేరూరు పిహెచ్‌సి సెంటర్, కన్నాయిగూడెం మండలంలలోనీ తుపాకుల గూడెం బ్యారేజ్ ను గోదావరికి ఎగువనున్న కాళేశ్వరం నుండి వరద ఉధృతి అధికంగా ఉన్న ప్రాంతాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు.గత సంవత్సరం వరద అధికంగా వచ్చిన ప్రాంతాలను కలెక్టర్ సందర్శించి రాబోయే మూడు, నాలుగు రోజుల్లో భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా తరలించాలని కలెక్టర్ సూచించారు. వరదల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి, ప్రజలను తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ముందస్తులో భాగంగా రెండు ఎన్‌డిఆర్ఎఫ్ టీములు ఏటూరునాగారంలో సిద్ధం చేశాం అని అన్నారు. గర్భిణీ స్త్రీలను ముందస్తుగా హెచ్‌సిలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో భారీ వర్షాలు ఉన్నందున గ్రామాలలో పాత ఇండ్లు, గుడిసెలలో, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలని, అలాగే నది తీరా గ్రామాలలో పెద్దలు తమ పిల్లలను నదులలోకి, వాగుల వద్దకి వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయాప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని కలెక్టర్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.గోదావరికి ఎగువనున్న కాళేశ్వరం నుండి వచ్చే వరదకు వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తహశీల్దార్‌లు, ఎంపిడివోలు తమ మండల పరిధిలోని రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డ్‌లు పెట్టాలన్నారు.అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధతో రోడ్లు తెగిపోయిన, ఉధృతంగా ప్రవహించేనా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రెండు దిక్కులా బారికేడ్లు, ప్లాస్టిక్ కోన్స్, త్రెడ్ మరే ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా చూడాలన్నారు.వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ఆవకాశం ఉంటుదని కాబట్టి రోడ్లు రవాణా,విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ అధికారులు విద్యుత్, ఆర్ అండ్ బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.మరో నాలుగు రోజులు పరిస్థితి ఇలాగే ఉంటుందని, భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో ప్రజల అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు.జిల్లాలోని చెరువులు, కుంటలు, ప్రాజెక్టలలోని నీటి మట్టాలను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అలాగే గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీలు సైతం తమ పరిధిలోని చెరువుల నీటి మట్టాలను గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, వాజేడు స్పెషల్ ఆఫీసర్ సర్దార్ సింగ్, తహసిల్దార్ సయ్యద్ సర్వర్, ఎంపీడీవో విజయ, కన్నాయిగూడెం స్పెషల్ ఆఫీసర్ వెంకయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పళ్ళ బుచ్చయ్య, తహసిల్దార్ సలీం, ఎంపీడీవో ఫనీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆగని వాన... అవస్థలు పడుతున్న ప్రజలు...

బచ్చన్నపేట : గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పత్తి పంటలకు నష్టం వాటిల్లుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గురువారం మండల కేంద్రంలో వ్యాపారం చేసుకుని చిరు వ్యాపారులు వర్షం కారణంగా వ్యాపారం అంతంత మాత్రమే జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో రోడ్లన్నీ బురద మయంగా మారాయి. పాత ఇల్లు కూలిపోతుండడంతో పేద ప్రజలు నిరాశ్రయితవుతున్నారు. మండల అధికార యంత్రాగం వర్షంతో జరిగే నష్టాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని తహసిల్దార్ గంగాభవాని తెలిపారు. పోలీస్‌శాఖ రెవెన్యూ అధికారులు విద్యుత్ శాఖ అధికారులు మండలంలోని 26 గ్రామాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, గ్రామ స్థాయి ఉద్యోగులతో సోషల్ మాధ్యమాలతో పరిస్థితులను అనుకూలంగా వాడుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. వర్షప్రభావం మరో రెండు రోజులు ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

365 బి రహదారి తెగడంతో ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు...

వర్షపునీటి ఉధృతి వలన నేషనల్ హైవే 365బి రహదారి కొట్టుకుపోయింది. దీంతో జనగామ సిద్దిపేట వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి నర్మెట్ట సీఐ నాగబాబు, బచ్చన్నపేట ఎస్సై శ్రావణ్ కుమార్ చేరుకొని రహదారి ఏర్పాటు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. వారి వెంట రాజు, శ్రీనివాస్ రెడ్డిలు ఉన్నారు.

ఏజెన్సీ గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బయ్యారం : జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండలంలోని ఏజెన్సీ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా గ్రామాల్లో ప్రవహించే వాగులు, ఏరులు చెరువులు నీటి ప్రవాహాల వద్దకు ప్రజలు వెళ్లకుండా ఉండాలని స్థానిక ఎస్ఐ ఉపేందర్ అన్నారు. మండల పరిధిలోని మొట్ల తిమ్మాపురం గ్రామానికి వెళ్లే రహదారి పై రాకపోకలను గురువారం నిలిపివేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రహదారుల పై ప్రవహించే నీటి ప్రవాహాన్ని ప్రయాణికులు దాటకూడదని, అదే విధంగా బయ్యారం పెద్ద చెరువు సందర్శనకు ఎవరు వెళ్లకూడదని, ఏజెన్సీ గ్రామాల్లోని గుట్టల్లో ఉన్న జలపాతాల వద్దకు వెళ్లకూడదని, వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలకు విద్యుత్ ప్రసరించే అవకాశం ఉన్నందున వాటి పట్ల జాగ్రత్త వహించాలని, చిన్నపిల్లలను వాటి వద్దకు పోకుండా చూడాలని, గ్రామస్తులు ఎవరూ కూడా చెరువులు వద్దకు చేపలు పట్టేందుకు వెళ్లకూడదని, మొట్ల తిమ్మాపురం వెళ్లే దారిలోని వాగు ప్రవహిస్తున్నందున రాకపోకలు నిషేధించడమైనదని, అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ వారిని సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో చలపతి రావు తదితరులు పాల్గొన్నారు.

పరవళ్లు తొక్కుతున్న పాకాల ఏరు...

గార్ల : గత నాలుగు రోజులుగా మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని రాంపురం సమీపంలో ఉన్న చెక్ డ్యాం కు భారీగా వరదనీరు చేరుకోవడంతో పరవళ్లు తొక్కుతుంది. చెక్ డ్యాం కనబడకుండా భారీగా వరదనీరు ప్రవహిస్తూ ఉండడంతో రాంపురం, మద్దివంచ పంచాయితీలలోని పలు గ్రామాలు, డోర్నకల్, కురవి మండలాలకు ఈ ప్రాంతం గుండా వెళ్లే మార్గంలో రాకపోకలు నిలిచి పోయాయి.

చెక్ డ్యాంకు వరదనీరు భారీగా వస్తుండటంతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎస్.బానోత్ వెంకన్న, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్‌లు చెక్ డ్యాం వరదనీటిని పరిశీలించి భారీకేడ్లు ఏర్పాటు చేశారు.అధిక వర్షాల కారణంగా చెరువులు, కుంటలలో వరదనీరు అధికంగా వస్తుండటంతో వరద నీటి లోకి ప్రజలు వెళ్లవద్దని సూచించారు.

మల్లూరువాగు ప్రాజెక్టులో 109 మీటర్లకు చేరిన వరద... మరో 6 మీటర్లైతే మత్తడి...

మంగపేట : మండలంలోని మల్లూరువాగు (నర్సింహాసాగర్)మధ్య తరహా ప్రాజెక్టు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు 109.10 మీటర్ల వరదనీరు చేరి నిండు కుండను తలపిస్తోంది. 115.250 మీటర్ల సామర్థ్యంతో నిర్మించిన మల్లూరువాగు ప్రాజెక్టు గడచిన మూడు సంవత్సరాలుగా పూర్తిస్థాయిలోనిండి మత్తడి పోస్తుండడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గురువారం నాటికి వరదనీరు 109.10 మీటర్లు చేరగా మరో 6 మీటర్ల వరదనీరు ప్రాజెక్టులోకి చేరితే మత్తడి పడే అవకాశాలున్నాయి. కుడి ఎడమ కాలువల కింద సుమారు 20 వేల ఎకరాల్లో రైతాంగం రెండు పంటలు పండించుకునేందుకు ప్రస్తు త వరద స్టోరేజి సరిపోతుందని రైతులు తెలిపారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి 140 క్యూసెక్కుల వరద నీరు చేరిందని కుడి ఎడమ కాలువల్లో ఎలాంటి లీకేజీలు లేవని నీటిపారుదల శాఖ ఏఈ వలీం మహ్మద్ తెలిపారు. మూడు రోజుల వర్షపాతం 62.4 మిల్లీమీటర్లుగా నమోదైనట్లు ఆయన పేర్కొన్నారు.

ఫెర్రీపాయింట్లలో హెచ్చరిక బోర్డులు :

మండల ప్రత్యేక అధికారి తుల రవి

మండలంలోని కమలాపురం ఇంటెక్వెల్, మంగపేట (పొద్మూరు), కత్తిగూడెం, చుంచుపల్లి, అకినేపల్లి మల్లారం గోదావరి ఫెర్రీ పాయింట్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు మండల ప్రత్యేక అధికారి తుల రవి, తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఎస్సై తాహెర్ బాబా, ఇంచార్జ్ ఎంపీడీఓ పి.శ్రీనివాస్‌లతో కలిసి ఆయా గోదావరి పరివాహక ప్రాంతాలను సందర్శించి లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు.

మూడు రోజులుగా గోదావరి ఎగువన కురుస్తున్న వర్షాలకు ఇంద్రావతి, ప్రాణహిత, కాళేశ్వరంల నుండి వరద ఉధ్రుతి పెరగడంతో గోదావరి ప్రవాహం పెరిగినట్లు తెలిపారు. మండలంలోని కమలాపురం ఎర్రవాగు, మంగపేట (పొద్మూరు), చుంచుపల్లి, కత్తిగూడెం, అకినపల్లి మల్లారం గ్రామాలలోని లోతట్టు ప్రాంతాలకు వరదనీరు చేరే అవకాశం ఉన్నందున ఆయా గ్రామాలకు చెందిన అధికారులు స్థానిక రాజకీయ నాయకుల సహాయంతో ప్రజలకు సహాయం చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. అదే విధంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి గ్రామపంచాయితీ కార్యదర్శుల సహాయంతో తగిన జాగ్రత్తలు తీసుకోని వరదల నుండి తమను తాము రక్షించుకునేందుకు అవసరమయ్యే టార్చిలైట్లు, త్రాడ్లు, ఖాళి ట్యూబ్‌లు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

ముంపు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి

వాజేడు : ములుగు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ గురువారం వాజేడు మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా గోదావరి పరివాహక ముంపు ప్రాంతాలను పరిశీలించారు.గోదావరి వరద ముంపుకు గురయ్యే గ్రామాల పై మండల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముంపు ప్రాంతాలలో ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని,పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి బాధిత కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పేరూరు ప్రభుత్వ వైద్యాశాలను తనిఖీ చేశారు.

గోదావరి వరదల వలన గ్రామాల్లో అనేక రోగాలు, సీజనల్ అంటు వ్యాధులు ప్రభలించే అవకాశం వునందున గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, తగిన మందులు సిబ్బంది అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సర్వర్ పాషా, మండల స్పెషల్ ఆఫీసర్ సర్దార్ సింగ్, ఎంపీవో శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



అధికారుల చొరవతో ప్రసవించిన గిరిజన మహిళ

తల్లి బిడ్డ క్షేమం - అధికారులను ప్రశంసించిన పలు గిరిజన సంఘాలు

నవతెలంగాణ-తాడ్వాయి

గత రెండు రోజుల నుండి విస్తారంగా కురిసిన వర్షాలకు రవాణా సౌకర్యం లేని ముంపు ప్రాంతాలైన బంధాల గ్రామపంచాయతీ పరిధిలోని అల్లిగూడెం గ్రామానికి చెందిన లక్ష్మి అనే ఆదివాసి గర్భిణీ స్త్రీని జిల్లా వైద్యాధికారి మండల ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల ప్రకారం ఏజెన్సీలోని రవాణాసౌకర్యం లేని ముంపు ప్రాంతాల నుండి గర్భిణీ స్త్రీలను ముందస్తుగా జిల్లా వైద్యశాలకు పంపించిన విషయం విధితమే. అల్లిగూడెం గ్రామానికి చెందిన సాంబ లక్ష్మి అనే ఆదివాసి గిరిజన గర్భిణీ స్త్రీఅధికారుల చొరవతో గురువారం ములుగు ఏరియా హాస్పిటల్‌లో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఆ గిరిజన మహిళ రవాణా సరిగా లేక వాగులు పడి ప్రాణాపాస్థితిలోకి వెళ్లేదని ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలు అభిప్రాయపడ్డారు. కానీ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారి అప్పయ్య చొరవతో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చి తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నందుకు, కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వైద్యాధికారి, ప్రత్యేక అధికారి అప్పయ్య, ఏరియా హాస్పిటల్ వైద్యులు సిబ్బందినిపలు ఆదివాసి సంఘాలు, ఆదివాసి గిరిజన ప్రజలు అధికారులను ప్రశంసించారు.

రైతాంగమంతా మరోసారి కేసీఆర్‌కు అండగా నిలవాలి : ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రాష్ట్ర రైతాంగమంతా మరోసారి కేసీఆర్‌కు అండగా నిలవాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. గురువారం మండలంలోని నమిలిగొండ రైతువేదిక భవనంలో నిర్వహించిన రైతు సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా 24గంటల విద్యుత్తుతో పాటు ప్రతిఎకరాకు సాగునీరు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతాంగానికి నిరంతర ఉచిత విద్యుత్తును అందించే విషయంలో అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి కారణంగా కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా సమాధి తప్పదన్నారు. మూడు గంటల కరెంటు వద్దు.. సీఎం కేసీఆర్ ఇస్తున్న 24 గంటల కరెంటే కావా లని రైతులతో తీర్మానం చేయించి ఆమోదింపజేశారు. కాంగ్రెస్ నాయకులకు కరెంటుపై మాట్లాడి నైతిక హక్కు లేదని అన్నారు. అనంతరం గ్రామంలో 175 సర్వే నెంబరులో గల ప్రభుత్వ భూమిలో 141 మంది లబ్దిదారులకు 75 గజాల చొప్పున ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఇంచార్జీ ఆర్డీఓ వి.సుహాసిని, జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, మేజర్ జీపీ సర్పంచ్ సురేష్ కుమార్, నమిలి గొండ సర్పంచ్ ఉప్పల స్వామి, ఉప సర్పంచ్ చందు, తహశీల్దార్ పూల్ సింగ్, ఆర్ఐ అర్జున్, ఏఎంసీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, డైరెక్టర్ సరిత, మోటం ప్రభాకర్, మహిళా అధ్యక్షురాలు స్వాతి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు కోల హరికృష్ణ, గాదె రాజు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి





నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మండల ఆయకట్టుకు సరిపడా ఎరువులను సిద్ధంగా ఉంచినట్లు పిఏసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో ఎల్లారెడ్డి మీడియాతో మాట్లాడారు. మండల రైతాంగానికి అందుబాటులో ఉండే విధంగా చల్వాయి, గోవిందరావుపేట, పసర ప్రధాన గ్రామాల్లో పిఏసిఎస్ గోడౌన్లలో రైతులకు విక్రయించేందుకు ఎరువులను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఏలాంటి పరిస్థితుల్లోనైనా ఎరువుల కొరత ఉండకుండా చూసేందుకు ముందుగానే ఎరువుల నిలువలను గోడౌన్లకు తరలించి నిల్వ చేసినట్లు తెలిపారు. డిఏపి బస్తా ఒక్కంటికి 1350 రూపాయలు, 20.20,0,13 బస్తా ఒక్కంటికి 1200 రూపాయలు, యూరియా బస్తా ఒక్కంటికి 266 రూపాయలు (నీమ్ కొటెడ్) చొప్పున రైతులు ఖరీదు చేసుకోవచ్చని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున మండలంలో అత్యధిక శాతం వరి సాగు ఉన్నందున మొదట డిఏపి వినియోగం అధికంగా ఉంటుంది.యూరియా సాధారణంగా ఎప్పుడువాడుతానే ఉంటాము కాబట్టి రైతులు ప్రభుత్వ నిర్ణయిత ధరలకు విక్రయిస్తున్న పిఎస్ఎస్ పరిధిలో ఎరువులను కొని డబ్బులను ఆదా చేసుకోవాలన్నారు. మండల రైతుల సౌకర్యార్థం ఇప్పటికే లక్షల రూపాయలు వెచ్చించి పసర,చల్వాయి, గోవిందరావుపేట గ్రామాల్లో నూతన గోడౌన్ల నిర్మాణం కావించి ఎరువులను విలువ చేయడం జరిగిందన్నారు.వ్యవసాయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్న ఉద్దేశంతోనే ఈ సంవత్సరం ఖరీఫ్ ప్రారంభంలోనే సరిపడా ఎరువుల నిల్వలను తరలించుకున్నట్లు సూచించారు.రైతుల వినియోగంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాజా ఎరువులను దిగుమతి చేసుకోవడం జరిగిందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అందిస్తున్న సౌకర్యాలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో ధాన్యం ఖరీదు కేంద్రాల్లో కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఎ కాలంలో ఖరీదు చేసిన ధాన్యాన్ని తరలించి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. ఎల్లప్పుడూ రైతుల శ్రేయస్సును కోరే మీ పిఏసిఎస్‌లో నాణ్యమైన ఎరువులను ఖరీదు చేసి పంటలలో వినియోగపరచుకొని అధిక దిగుబడులను సాధించాలని రైతాంగాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

విద్వేషాలు రెచ్చగొట్టే రాజకీయాలు చేయడం మంచిది కాదు

బీజేపీ 9యేండ్ల పాలనలో పథకం ప్రకారమే దాడులు - మణిపూర్ సమస్యను కేంద్రమే పరిష్కరించాలి - ఎమ్మెల్సీ కడియం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కుల, మతాల మధ్య చిచ్చుపెట్టి, విద్వేశాలను రెచ్చగొట్టే, రాజకీయాలు దేశ సమగ్రతకు మంచిది కాదని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. డివిజన్ కేంద్రంలో గురువారం నియోజక వర్గ స్థాయి క్రైస్తవ పాస్టర్ల ప్రార్థన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కడియం మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందని, మోడీ 9యేండ్ల పాలన కాలంలో దళితులు, ముస్లింలు, క్రైస్తవులపై పథకం ప్రకారం దాడులు జరుగుతున్నదని, వారి విశ్వాసాలు, ఆహారపు, ఆచారపు అలవాట్లపై అధికంగా దాడులు జరుగుతున్నవన్నారు. మణిపూర్ అల్లర్ల ముసుగులో చర్చిలపై దాడులు, క్రైస్తవులపై ఇబ్బందులు జరుగుతున్నవని, అక్కడి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం మేల్కొని దాడులను ఆపాలన్నారు. రాజకీయ పార్టీలైనా, పాలకులైనా దేశ సమగ్రతకు పనిచేయాలని, దురదష్టమేమిటంటే దేశంలో నేటికీ అసమానతలు, పేదరికమే ఉందని, మరిపించడం కోసం ప్రజల్ని రాజకీయంగా వాడుకోవడం సరైంది కాదన్నారు. మతాన్ని రాజకీయంగా వాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగాఉండాలన్నారు.మణిపూర్‌లోని రెండు ప్రాంతాలైన మైదానం, పర్వత ప్రాంతాలలో మైతీలు అనే హిందువులు, పర్వత ప్రాంత నాగాస్, కుకీస్ ఉంటారని వీరికి సమానంగా ట్రైబల్స్ రిజర్వేషన్ అవకాశం ఉందని ఓజడ్జి తీర్పు నివ్వడంతో అల్లర్లు మొదలయ్యాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ, అన్ని మతాల పండుగలను రాష్ట్ర పండుగలుగా గుర్తించి నిర్వహిస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలో తెలంగాణ రాష్ట్రం ఒక్కటేనన్నారు. గడిచిన 9 ఏండ్ల కాలంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు చక్కగా ఉన్నాయన్నారు. అందరికీ ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు చింత కుంట్ల నరేందర్ రెడ్డి రాష్ట్ర రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, ఎంపిటిసి బూర్ల లతా శంకర్, చిల్పూర్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, సర్పంచ్ గాదెపాక అనితా బాబు, పీఏసీఎస్ ఛైర్మన్ కర్నాకర్ రావు, ఎంపిటిసి రజాక్ యాదవ్, గట్టయ్య, యాదగిరి, నీరటి ప్రభాకర్, బూర్ల రాజు, దైవ సేవకులు కురియన్, బాలస్వామి, కేసీ జాన్ బన్నీ, థామస్ కిరణ్ , దేవవరం, ఆనంద్, టెక్నో , సీమోను, యాకోబు, మార్క్, క్రిస్టోఫర్, పాల్ రాజ్, ప్రశాంత్, అనూప్ రూబెన్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలి

ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ డిమాండ్

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్‌లను అర్హులకు ఇవ్వాలని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూములు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కేంద్రంలో ముఖ్యల అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడుతూ సోమవారం (24 న) కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. పూర్తిగా ఎన్నికలు దగ్గరకు వస్తున్న ములుగులో ఇంతవరకు అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూములు అర్హులకు ఇచ్చేంతవరకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్‌లను పూర్తిచేసే వరకు ఉద్యమ ఉధృతం చేస్తామని బిక్షపతి అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నం ఝాన్సీ,విజయ,స్వరూప,అమితా బేగం పాల్గొన్నారు.



భద్రకాళిని సందర్శించుకున్న అదనపు కలెక్టర్ మహేందర్‌జీ



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ ఆర్డీఓగా బాధ్యతలు నిర్వర్తించి ఇటీవల ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పదోన్నతి పొంది హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ గ బాధ్యతలు స్వీకరించిన మహేందర్ జి, గురువారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు వరంగల్ ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన ఆర్‌డిఓ వాసుచంద్రలు భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు మహాఆశీర్వచనం చేసి శేషవస్త్రాలను బహుకరించారు.

ఎరువుల విక్రయ కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-నెక్కొండ

నాగారంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్నసుదర్శన్‌రెడ్డి, చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, జెడ్పీటీసీ లావుడ్య సరోజన, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ జల్లె సుదర్శన్, ఉప సర్పంచ్ బీరయ్య,సొసైటీ డైరెక్టర్ సొరపు శ్రీనివాస్ ,ఏవో నాగరాజు , సీఈఓ మొడెం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి



నవతెలంగాణ-హసన్‌పర్తి

మహిళలు చట్టాలను సద్వినియోగం చేసుకొని రక్షణ పొందాలని ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అన్నారు. మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో గురువారం మహిళా సంఘాల ప్రతినిధులు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను నియంత్రించడంలో మహిళా సంఘాల పాత్ర కీలకమన్నారు. మారుతున్న కాలానికనుగుణంగా మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకొని అన్యాయాలను ఎదిరించాలన్నారు. ఈ సందర్భంగా సీఐని కలిసినవారిలో బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు సక్కుబాయి, 65వ డివిజన్ అధ్యక్షురాలు సింగిరెడ్డి రమాదేవి, డివిజన్ మహిళా ప్రధాన కార్యదర్శి దుస్సనిర్మల, రేణికుంట్ల శోభ, దాదిజయ, సీనియర్ నాయకులు నేదునూరి కుమారస్వామి, యూత్ అధ్యక్షుడు బొర్ర సురేష్, ప్రధాన కార్యదర్శి మద్దెల తిరుపతి, ప్రచార కార్యదర్శి మంద క్రాంతికుమార్ తదితరులున్నారు.

జాలువారుతున్న పంట చేనులు



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలో గత మూడు రోజులుగా ఓ మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. ఊరుగొండ, ముస్తాల పల్లి, పసరగొండ, వెంకటాపూర్, పురుకుర్తి గ్రామాల్లో గల చెరువులకు కొత్తజలకల సంతరించుకున్నాయి. కానీ అవి ఇప్పటివరకు అలుగు పోయలేదు ఇటీవల కురుస్తున్న వర్షాలకు మండలంలోని పంటచేలు పత్తి, మొక్కజొన్న ఇతర కూరగాయ పంట చేనులు జాలువారి పోతున్నాయని రైతులు ఆపోతున్నారు. ఈ వర్షాలకు ముఖ్యంగా పత్తి పంటను దెబ్బతీస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా మూడు రోజులపాటు వర్షాలు ఉన్నాయని తెలుసుకొని పంటచేలలో గడ్డి జాతి మొక్కలు ఎక్కువైతే ఉన్నాయని పత్తిలో తేమశాతం ఎక్కువై పల్లపు ప్రాంతంలో నీరు నిలిచి మొక్కలు ఎర్రబారి చనిపోతున్నాయని ఆందోళనను వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే సీతక్కకు పద్మ ఘన స్వాగతం



నవతెలంగాణ-పర్వతగిరి

విదేశాల నుండి స్వదేశానికి వచ్చిన ములుగు ఎమ్మెల్యే సీతక్క కు గురువారం వర్ధన్నపేట నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ హైదరాబాద్ లోని సీతక్క నివాసానికి వెళ్లి ఆమెకు పుష్పగుచ్ఛం అందించి ఘనస్వాగతంపలికి శుభాకాంక్షలు తెలిపారు.

23న ఉమ్మడి జిల్లా గౌడ సంఘాల జేఏసీ సమావేశం

గోపా హనుమకొండ జిల్లా అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్



నవతెలంగాణ-హనుమకొండ

ఈనెల 23న హనుమకొండ హంటర్ రోడ్‌లోని గౌడ హాస్టల్లో ఉమ్మడి వరంగల్ గౌడ సంఘాల జేఏసీ సమావేశం జరుగుతుందని ఈసమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని గౌడ సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని గోపా హనుమకొండ జిల్లా అధ్యక్షులు చిర్ర రాజుగౌడ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన హంటర్ రోడ్‌లోని గౌడ హాస్టల్లో విలేకరులతో మాట్లాడారు. అన్ని కులాల్లోకెల్లా గౌడ కులం ఎక్కువ శాతం ఓటర్లు కలిగి ఉన్నారని కానీ గౌడ నాయకుల మధ్య సయోధ్య లేకపోవడంతో రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు గౌడ కులస్తులను రాజకీయ పదవుల్లో ప్రాధాన్యం కల్పించడం లేదని ఇప్పటికైనా జిల్లాలోని గౌడ సంఘాలన్నీ ఏకమై గౌడ సంఘాల జేఏసీ ఏర్పాటు చేయాలని నిర్ణయించమని ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాలన్నీ తప్పనిసరిగా రావాలని విజ్ఞప్తి చేశారు.మన వరంగల్ ఉమ్మడి జిల్లాలో 7 జనరల్ (వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, జనగాం, పాలకుర్తి, పరకాల, భూపాలపల్లి, నర్సంపేట) నియోజకవర్గాలలో ఇప్పుడు ఉన్న పరిస్థితిలో ఎక్కడ కుడా మన గౌడ కులస్తులకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడానికి ఏ ప్రధాన రాజకీయ పార్టీలు సిద్ధంగా లేవని ఈ విషయాన్ని మన గౌడ నాయకులు ముందుగా గమనించాలని దీనికి ప్రధాన కారణం మన గౌడ కులంలో ఏ కులానికి లేనన్ని కుల సంఘాలు ఉండడం మళ్ళీ అన్ని రాజకీయ పార్టీలకు అనుబంధంగా మన గౌడ సంఘాలు పనిచేయడం వాళ్ళ ఏ పార్టీ కుడా మనకు తగినంత ప్రాధాన్యత, గుర్తింపు ఇవ్వడం లేదని స్పష్టం చేశారు.దీనికి నిదర్శనం గతంలో జరిగిన వరంగల్ గ్రేటర్ కార్పొరేషన్ ఎన్నికలే... అప్పుడు 66 స్థానాలలో అధికార తెరాస పార్టీ ఒక్కరికి మాత్రమే కార్పొరేటర్ సీటు ఇచ్చి ఘోరంగా అవమాన పరచింది... మన కన్నా చాలా తక్కువ జనాభా ఉన్న బీసీ కులాలకు (ఉప్పర, రజక, యాదవ, ముదురాజ్, పద్మశాలి, మున్నూరు కాపు) వాళ్లకు 4 నుండి 6 స్థానాల వరకు ఇచ్చారని దీనంతటికీ కారణం ఈ గౌడ కులస్థులతో మాకు ఏమి ప్రమాదం లేదు... అనే భావన అన్ని రాజకీయ పార్టీల లీడర్లు కు ఉండడమే అని అన్నారు.

అందుకే వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఉన్న అన్ని గౌడ సంఘాలు ఒక్కటే సంఘంగా జేఏసీగా ఏర్పడి వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గౌడ కులస్థులందరిని ఐక్యం చేసి రాబోయే ఎన్నికల్లో వరంగల్ ఉమ్మడి జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు కనీసం ఒక్కొక్క ఎమ్మెల్యే టికెట్ ఐన ఇప్పించుకొని భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించుకొని మనకు అండగా ఉండేటట్లు చేసుకోవాలి, అనే ఉద్దేశ్యంతో ఈ నేల 23వ తేదీ (ఆదివారం) రోజున ఉదయం 10:30 గంటలకు హన్మకొండ హంటర్ రోడ్ లోని గౌడ హాస్టల్లో అన్ని గౌడ సంఘాల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తామని వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఉన్న ఆరు జిల్లాల్లో గౌడ సంఘాలన్నీ హాజరు కావాలని కోరారు.

రాష్ట్రంలో సాగుతున్న రాక్షసపాలన

కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అక్రమ అరెస్టు అప్రజాస్వామికమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలన నడుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులు కాలరాస్తూ రాజ్యమేలుతున్న సీఎం కేసీఆర్‌కు రోజులు దగ్గరపడ్డాయని రాబోయే ఎన్నికల్లో ప్రజల చేతిలో గుణపాఠం తప్పదన్నారు. ఈ సమావేశంలో బీజేపీ వరంగల్ పార్లమెంటు కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, డివిజన్ అధ్యక్షులు మేకల హరిశంకర్, దాసరి రాజు, బీజేవైఎం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యాంసుందర్, డివిజన్ యువమోర్చ అధ్యక్షులు కుంభార్కర్ సాయి కిరణ్, కిసాన్‌మోర్చ డివిజన్ అధ్యక్షులు ఉప్పుల సురేందర్‌లు పాల్గొన్నారు.

వరంగల్లో ప్రారంభమైన ఐశ్వర్య ఐవీఎఫ్ సెంటర్ సేవలు



నవతెలంగాణ-మట్టెవాడ

పిల్లలులేని దంపతుల పాలిట వరప్రదాయనిగా ఉంటు తెలంగాణ రాష్ట్రంలో పలు కేంద్రాల్లో బర్త్ సర్టిలిటీ సెంటర్లను నిర్వహిస్తున్న ఐశ్వర్య ఐవిఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్, వరంగల్ నగరంలో అతి తక్కువ ధరలకు ఉత్తమ ఫలితాలను అందించే విధంగా తన సేవలను ప్రారంభించింది. వరంగల్ నగరంలోని జెమినీ టాకీస్ ఎదురుగా ఐశ్వర్యపెట్టిలిటి సెంటర్ గురువారం ప్రారంభమైంది.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరై తాళ్ల రవికి చెందిన ఐశ్వర్య ఫెర్టిలిటీ కేంద్రాన్ని రిబ్బన్ కటింగ్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు, స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ ఐవీఎఫ్ కేంద్రాన్ని, ఫార్మా కేంద్రాన్ని మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వైద్య అధికారి డాక్టర్ వెంకటరమణ, ఐఎంఎ వరంగల్ బ్రాంచ్ అధ్యక్షులు వద్దిరాజు రాకేష్, ఐశ్వర్య ఫెర్టిలిటీ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల అసత్యపు ప్రచారాలను తిప్పికొట్టాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

సీఎం కేసీఆర్ నాయకత్వంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వేల కోట్ల నిధులు తెచ్చి రాష్ట్రంలోనే పరకాల నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివద్ధి చేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని యువత ప్రతిపక్షాల అసత్యపు ప్రచారాలను తిప్పుకొట్టాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి యువతకు పిలుపునిచ్చారు.శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం మధుకర్ ఆధ్వర్యంలో జరిగిన బిఆర్ఎస్ యూత్, విద్యార్థి,సోషల్ మీడియా నాయకుల సమావేశానికి పార్టీ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాల నియోజకవర్గంలో ప్రతి గ్రామం,పల్లె తిరుగుతూ ప్రజల మధ్యలో ఉంటూ గ్రామాలలో కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారని అన్నారు. ఈ సమావేశం ఎంపీపీ సుమలత రజినీకర్,జడ్పీటీసీ రాధికరాజు, బొల్లోజు కుమారస్వామి, కాంతాల కేశవరెడ్డి, రావుల సతీష్, బత్తిని వంశీ , ప్రదీప్, శ్రీధర్,ఆత్మకూర్ గ్రామ అధ్యక్షులు పాపని రవీందర్,యూత్ సెక్రటరీ మధు, జిల్లా నాయకులు భగవాన్ రెడ్డి,పెరుమాండ్ల బిక్షపతి, చల్లా యువసేన అధ్యక్షులు గణేష్, వివిధ గ్రామాల యూత్ అధ్యక్ష కార్యదర్శులు, యూత్, సోషల్ మీడియా విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన టీజీవోస్ ప్రతినిధులు



నవతెలంగాణ-సుబేదారి

హన్మకొండ నూతన అడిషనల్ కలెక్టర్ చీమలపాటి మహేందర్ జీ ని శుక్రవారం వారి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసారు. టీజీవో ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ పూర్వ వరంగల్ జిల్లాలో కొడకండ్ల, మానుకోట, ములుగు, వరంగల్‌లో తహసీల్దార్‌గా రెవెన్యూ డివిజనల్ అధికారిగా, కలెక్టర్ కార్యాలయ పాలనాధికారిగా పలు హోదాల్లో పని చేసి విశేష అనుభవాన్ని ప్రజల మన్ననలని పొందిన అధికారిగా మహేందర్ జీ పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ప్రభుత్వాల నుండి పలు సార్లు ఉత్తమ అధికారిగా పురస్కారాలు పొందారని అన్నారు. తాను పుట్టి పెరిగిన, ఉన్నత విద్యాభ్యాసం చేసిన హన్మకొండ భౌగోళిక సామజిక పరిస్థితులపై విశేష అవగాహన ఉన్న మహేందర్‌జీ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లాలో పరిపాలన మరింతగా ప్రజలకు చేరువ అవుతుందని, అభివద్ధిలో పురోగమనం సాధిస్తుందనే ఆకాంక్షను వ్యక్తం చేసి టీజీవో పక్షాన పరిపూర్ణ సహకారం ఉంటుందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టీజీవో వరంగల్ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కార్యదర్శి డా.ప్రవీణ్ కుమార్, కోశాధికారి ఈగ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు సురేష్ కుమార్, అన్వర్ హుస్సేన్, రాజేష్ కుమార్, మాధవరెడ్డి, రవీంద్ర, అస్నాల శ్రీనివాస్, చంద్రశేఖర్, రఘుపతిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు.

నిండు కుండలా కుంటలు, చెరువులు

కోతకు గురైన రోడ్లు - వరద నీటిలో డబుల్ బెడ్రూం ఇండ్లు







నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని పలు గ్రామాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయి.గురువారం పర్వతగిరి మండలంలో 123.4 మి.మీ వర్షం కురిసింది.దీంతో వాగులు,కుంటలు,చెరువులు పొంగి పొర్లుతున్నాయి. ఈ అతిభారీ వర్షం తో మండల కేంద్రం లోని పోలకమ్మ చెరువులోకి భారీగా నీరుచేరడంతో మత్తడి పోస్తుంది.కురుస్తున్న వర్షాలకు రోడ్లు కనబడకుండా వరద నీటితో కోతకు గురయ్యాయి. మండలంలోని వడ్లకొండ సారమ్మ, రోల్లకల్లులో కందికట్ల ఓదేలు, కంబాలకుంటలో బానోతు కొమ్మా లు ఇండ్లు కూలిపోయాయి. పోలకమ్మచెరువు సమీపంలో పర్వతగిరి, నెక్కొండ రోడ్డు కోతకు గురవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడ్డారు. ఇటీవల పర్వతగిరి చౌరస్తా నుంచి శ్మశానవాటిక వరకు రోడ్డునిర్మాణపు పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో చెరువు కట్ట వద్ద కొత్తగా కల్వర్టు నిర్మాణం చేపట్టడంతో అందులో వరద ఉధతి ఎక్కువ కావడంతో కల్వర్టు పక్క నుంచి వరద నీరు రోడ్డు మీదుగా పొలాల్లోకి ప్రవహించడంతో రోడ్డు కోతకు గురైంది. ఇలానే మరో రెండు రోజులు వర్షాలు పడితే రోడ్డుమరింత కోతకు గురై ఇటువైపు రవాణా మార్గం క్లోజ్ అయ్యే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు. కల్వర్టు కింద తక్కువ ఎత్తులో పైపులు వేయడం వల్లనే వరదనీరు రోడ్డుపై ప్రవహించి కోతకు గురైందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకచెరువు సమీపంలోఎస్సీకాలనీలోని కొన్ని ఇండ్లలోకి నీరు చేరడంతో వారు ఇబ్బందులు పడ్డారు. తురకల సోమవారం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సమీపంలో వరంగల్-పర్వతగిరి రోడ్డు పై ఉన్న కాజ్ వే పై వరద ఉధృతి ఎక్కువ కావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

మత్తడి పోస్తున్న వెంకటపాలెం చెరువు

నల్లబెల్లి : మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వివిధ గ్రామాలలో ఉన్న చెరువులు మతాలు వస్తున్నాయి. మండల కేంద్రంలోని వెంకటపాలెం చెరువు మత్తడి పోస్తుండగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తిలకించి సంతో షాన్ని వ్యక్తం చేస్తూ వరద నీటిలో ఆటలాడుకుంటున్నారు.

విశ్వరూప మహాసభకు ఉప్పెనలా తరలిరండి : ఎమ్మార్పీఎస్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆగస్టు 2వవారంలో హైదరాబాదులో తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభకు ఉప్పెనల తరలిరావాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా కో కన్వీనర్ జన్ను మధుకర్ పిలుపునిచ్చారు. వరంగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్ లో గురువారం జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జన్ను మధుకర్ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణతోనే మాదిగ మాదిగ ఉపకులాలకు విద్య ఉద్యోగ రంగాలలో సరైన ప్రాతినిధ్యం లభిస్తుందన్నారు. ఎస్సీవర్గీకరణకు అన్ని పార్టీలు మద్దతు తెలుపు తున్నందున రాబోయే పార్లమెంటు సమావేశంలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ తలపెట్టినవిశ్వరూప మహాసభకు మాదిగలు మాదిగ ఉప కులాలు ప్రజాస్వామిక వాదులు మేధావులు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని మధుకర్ కోరారు.

రాయపర్తి : ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, ఎంఈఎఫ్, ఎంఎస్ఎఫ్, విహెచ్పిఎస్ అనుబంధ సంఘాలతో ఆగస్టు 2వ తేదీన హైదరాబాదులో నిర్వహించే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వశపాక కుమార్ మాదిగ బడుగు బలహీన వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ బిల్లును సాధించి అణగారిన కులాల జీవితాల్లో వెలుగులు నింపడమే ఎమ్మార్పీఎస్ అంతిమ లక్ష్యం అని తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండగట్టి ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ఆమోదింప చేయడానికి విశ్వరూప మహాసభ ఒక వేదికగా నిలవబోతుందని అన్నారు. ఈ సభకు ముఖ్య అతిదిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకష్ణ మాదిగ విచ్చేస్తున్నట్లు చెప్పారు.మాదిగ సోదరులు, ఉపాకులలు, ఎస్టీ,బిసి,మైనార్టీ ప్రజాస్వామిక వాదులు అత్యధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ మండల అధ్యక్షుడు జేరుపోతు యాకయ్య, వశపాక విక్రం,ఐత యాకయ్య ఐత కిట్టయ్య, ఐత కరుణాకర్, క్రాంతి, చెడిపాక విశాక్, చెడుపాక గణేష్, అనిల్, నితిన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లలో పురోగతి కనిపించాలి : జీడబ్ల్యుఎంసీ కమిషనర్

నవతెలంగాణ-వరంగల్

పన్ను వసూళ్ల లో పురోగతి కనిపించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా రెవెన్యూ అధికారులను ఆదేశించారు.గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో రెవెన్యూ అధికారులతో పన్ను వసూళ్లపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థ వంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశా రు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్ను వసూళ్ల తీరు ఆశాజనకంగా లేదని, బిల్ కలెక్టర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వారిగా పన్ను వసూళ్ల లక్ష్యాలు ఇవ్వడం జరుగుతుందని, సిబ్బంది వారి వ్యూ హాలకు అనుగుణంగా విధులు నిర్వహిం చాలని, గత సంవత్సరం నుండి ఇప్పటివరకు జరిగిన ఆస్తి మార్పిడి సంబంధ సమాచారం అంద జేయాలని ఐ టీ మేనేజర్ ను ఆదేశించారు. ఐజీ ఆర్ ఎస్, ఆక్యుపెన్సీ సంబంధిత,డిమాండ్ నోటీ సుల కు చెందిన రెవెన్యూ వసూళ్లు జరపాలని, ఆర్ఐ, ఆర్‌ఓలు ఆప్ ద్వారా పన్ను వసూళ్లను యాద చ్ఛికం (రాండమ్) గా పరిశీలించాలన్నారు. రోజూ వారి వసూళ్లకు చెందిన సమాచారాన్ని ఎక్సెల్ షీట్ ద్వారా అందజేయాలని,ఇంఛార్జి అదనపు కమిషనర్ ప్రతినెల 11,22 తేదీలలో సర్కిళ్ల వారిగా వసూళ్ల పై సమీక్ష జరపాలని,నూతన అసెస్మెంట్‌లపై ప్రత్యేక దృష్టిసారించాలని,మునిసిపల్ కాంప్లెక్స్ లకు సంబంధించిన పన్ను వసూలు జరగాలని, నీటిపన్ను చెల్లించిన తదుపరి ఆస్తిపన్ను చెల్లించేలా ప్రోత్సహించాలని, పన్నువసూళ్ల విధి నిర్వహణ క్షేత్ర స్థాయి లో జరుగు అంశమని, నిర్దేశించిన లక్ష్యాలను ఖచ్చితంగా సాధించాల్సిం దేనని,టి.ఎస్ బీపాస్ లో సూచించిన విధం గా 2020 నవంబర్ లో సర్క్యులర్ జారీ చేసిన క్రమం లో 240 గజాల విస్తీర్ణం పై ఉన్న నిర్మాణాల యాజ మాన్యాలు వివిధ అవసరాల నిమిత్తం ఆక్యుపేన్సీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని తద్వారా బల్దియాకు ఆదాయం సమ కూరుస్తుందని ఈ సందర్భంగా కమిషనర్ అన్నారు.ఆర్ఐ ల వారిగా ఈ- ఆఫీస్, గ్రీవెన్స్ సంబంధ ఫైళ్ళ క్లియరెన్స్‌పై సమీక్షించిన కమీషనర్ ఎప్పటికపుడు పరి ష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఇంఛార్జి అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, సిటీ ప్లానర్ వెంకన్న,డిప్యూటీ కమిషనర్ లు శ్రీనివాస రెడ్డి, జోనా పాల్గొన్నారు.

జలమయమైన నిజాంపూర్ రోడ్డు

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గం 25వ డివిజన్, మండి బజార్ నిజాంపురా మద్రాసీ మసీదు,పక్కన నుండి నర్సంపేట రోడ్డుకు వెళ్లే హనుమాన్ టెంపుల్ రోడ్డు కొద్దిపాటి వర్షానికి చెరువును తలపిస్తుంది. గురువారం కురిసిన వర్షానికి సిసి రోడ్డు పూర్తిగా నీటిలో మునిగిపోయింది. వర్షపు నీరుతో రోడ్డు పూర్తిగా నిండిపోవడంతో పాటు కాలువల గుండా వరద నీరు బయటికి పోకపోవడంతో మురికి నీరు ఇళ్లలోకి ప్రవేశించి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలయ్యారు. గత సంవత్సరంలో కూడా వర్షపు నీరు వల్ల నిజాం పుర కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పాలయ్యారు. ఆ సమయంలో ప్రజాప్రతినిధులు కంటి తుడుపు చర్యలుగా పర్యటించి చూసి వెళుతున్నారే తప్ప శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వర్షపునీరు రోడ్డుపై నిలువకుండా ఇళ్లలోకి రాకుండా నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

ఎన్నికల నిర్వహణపై అవగాహన

నవతెలంగాణ-ఎల్కతుర్తి

రాబోయే సార్వత్రిక ఎన్నికల గురించి మండలంలోని వీఆర్ఏలు, ఆశా కార్యకర్తలకు, అంగన్వాడి కార్యకర్తలకు ఎన్నికల ట్రైనింగ్ గురించి హుస్నాబాద్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు కె శ్రీనివాస్, తహశీల్దార్ గుజ్జుల రవీందర్ రెడ్డిలు తహశీల్దార్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు నెహ్రూ, మండల గిర్దవార్ బి.శ్రీధర్, అదన పు గిర్దావార్ టి.రంజిత్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఎల్ఐసీలో 14 బీమా గ్రామాల ఎంపిక

రూ.30 లక్షల నిధులకు ప్రొసెడింగ్ కాపీలు అందజేత



నవతెలంగాణ-శాయంపేట

భారతీయ జీవిత బీమా సంస్థ పరకాల బ్రాంచ్‌పరిధిలోని 14 గ్రామాలను బీమా గ్రామాలుగా ఎంపిక చేసి, ఆ గ్రామాలకు 30 ల క్షల నిధులు అందజేయనున్నట్లు ఆ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఏం. విశ్వ నాథం తెలిపారు. మండలంలోని పత్తిపాక గ్రామానికి రూ. లక్ష 25 వేల మం జూరి పత్రాన్ని గురువారం స్థానిక పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ కు అం ద జేశారు. ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ విశ్వనాథం మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు అత్యధికంగా ఎల్ఐసి పాలసీలు తీసుకోవడంతో గ్రామ అభివద్ధి కోసం ఎల్ఐసి సంస్థనుండి 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను బీమా గ్రామంలో ఎంపిక చేసి గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిధులతో కమ్యూనిటీ హాల్, మూత్రశాల, సోలార్ లైట్, చేతిపంపు, పాఠశాల విద్యార్థులకు ఫర్నిచర్ వంటి పనులు పూర్తి చేస్తే గ్రామపంచాయతీ ఖాతాలో డబ్బులు చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఎల్ఐసి పాలసీ తీసుకొని కుటుంబానికి రక్షణ ఇవ్వాలని కోరారు. గ్రామ ప్రజలు అత్యధికంగా పాలసీలు చేసినట్లయితే గ్రామ అభివృద్ధి కోసం మరెన్నో నిధులు అందజేస్తామని తెలిపారు. శాయంపేట మండలంలో కొప్పుల, మైలారం, పెద్దకొడపాక, పత్తిపాకను బీమా గ్రామాలుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏబీఎం అరుణ్ మిత్ర, ఏజెంట్ కర్ణాకర్ పాల్గొన్నారు.

కిషన్ రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం



నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బిజెపి రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. గురువారం ఓసిటీలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ పేదల కోసం అద్భుతంగా కట్టామని చెప్పుకుంటున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించడానికి వెళ్తున్న కిషన్ రెడ్డిని ఇతర బిజెపి నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి ఏమైనా ఉద్యమం చేయడానికి, తిరుగుబాటు చేయడానికి వెలుతున్నారా అని ప్రశ్నించారు. పోలీసులు బిఆర్ఎస్ పార్టీ తొత్తులుగా మారి అమానుషంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. ఇది కల్వకుంట్ల రాజ్యాంగమా లేక పోలీసుల రాజ్యాంగమా ? డబుల్ బెడ్రూమ్ ఇళ్లను పరిశీలించడంలో తప్పేంటి ? అది కేంద్రమంత్రిగా వారి బాధ్యత అని ప్రదీప్ రావు అన్నారు. బిజెపి నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం, గృహ నిర్బంధం చేయడం దుర్మార్గమని, రెండేళ్లలో ప్రగతి భవన్ నిర్మించుకున్న కేసీఆర్ 9 సంవత్సరాలు గడుస్తున్నా డబుల్ బెడ్ రూం ఇండ్లు మాత్రం పూర్తి చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం తెలంగాణలో నడుస్తున్నది కల్వకుంట్ల ఎమర్జెన్సీనే' అంటూ అసహనం వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ లో ఇళ్ళ విషయంలో నిరసన తెలిపే హక్కును ఈ నియంత ప్రభుత్వం హరిస్తుందని, ప్రజలను మోసం చేస్తూ ఫామ్ హౌజ్ లో సేదతీరుతున్న కెసిఆర్ పాలన హిట్లర్ పాలనని మరిపిస్తుందనీ అన్నారు. బిఆర్ఎస్‌ను గద్దెదించేంతవరకు ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. అక్రమ అరెస్టులతో బీజేపీ నాయకులను అడ్డుకోలేరని తక్షణమే కిషన్ రెడ్డితో పాటు బిజెపి నాయకులను విడుదల చేయాలని ప్రదీప్ రావు డిమాండ్ చేశారు.

ఎన్‌జీవోస్ కాలనీ : డబుల్ బెడ్‌రూమ్‌ల పరిశీలనకు వెళుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామికమని బీజేపీ అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డిని గురువారం హైదరాబాదులోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలోనికి పోనీయకుండా అడ్డుకున్న పోలీసులు మా పార్టీ కార్యాలయంలోనికి మమ్మల్ని పోనివ్వకపోవడం ఏంటని పోలీసులు భారత రాజ్యాంగాన్ని పాటిస్తున్నారా లేకపోతే కల్వకుంట్ల రాజ్యాంగాన్ని పాటిస్తున్నారా అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పాలనలోనే దేశ ప్రజలకు రక్షణ

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

కాంగ్రెస్ పాలనలోనే దేశ ప్రజలకు రక్షణ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని నాగారంకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ కూచన చంద్రమౌళి అనారోగ్యంతో మృతి చెందాడు. మృతి విషయం తెలిసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రమౌళి పార్థీవదేహానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు నక్క రవి, మేకల రమే ష్, సందరాజు సంతోష్, బండారి మొగిళి, పోరెడ్డి మల్లారెడ్డి, చిదురాల సమ్మిరెడ్డి, ఆలేటి రాజేందర్, సింగారం శ్యాం, ముదిగొండ సత్యం, వల్లాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్ అవగాహన వాహనంను ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ-ములుగు

వచ్చే ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగం పై ఓటర్లకు అవగాహన కార్యక్రమాలను ములుగు జిల్లా నియోజక వర్గంలో నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునే విధానం పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక వాహనం ద్వారా ప్రచార కార్యక్రమాలను జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్క ఓటరు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించడానికి ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక వాహనం ద్వారా జిల్లాలోనీ నియోజక వర్గంలో ప్రచారం ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించనున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ భాస్కర్, ములుగు తహసిల్దార్ ఎం.సత్యనారాయణ స్వామి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండాలి : మండే పూర్ణిమ



నవతెలంగాణ-తాడ్వాయి

ఏజెన్సీ గ్రామాల్లో ప్రజలు ఈ వర్షాకాల సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తద్వారా ఆరోగ్యంగా ఉండాలని సామాజిక మహిళ న్యాయవేదిక జిల్లా అధ్యక్షురాలు మడేపూర్ణిమ అన్నారు. మండలంలోని భూపతిపురం,సింగారం గ్రామాలను పర్యటించారు. పాఠశాలకు వెళ్లి పిల్లలతో మాట్లాడారు. ఈ సందర్భంగా మరి పూర్ణిమ మాట్లాడుతూ వర్షాలు ముసురు కొడుతున్న కారణంగా వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని గ్రామాల్లో బ్లీచింగ్ నిర్వహించాలని, వైద్యశాఖ అధికారులు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. వర్షాకాలం స్టార్ట్ అయిన హెల్త్ క్యాంపుల విషయంలో ఆరోగ్యశాఖ నత్తనడక నడుస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో సీజన్లో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన పెద్దమనుషులు, తల్లడి లక్ష్మయ్య, తాటి మల్లయ్య, సిఎస్టి ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి









నవతెలంగాణ-మహబూబాబాద్

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. గత 15 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు గురువారం మానుకోటలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ జీపీ కార్మికులు కోరేటువంటి కోరికలు గుంతమ్మ కోరికలు కావని పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతన 26 వేల రూపాయలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా తక్షణమే జీపీ కార్మికులను పిలిచి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల రేపు రాబోయే కాలంలో కార్మికులను సమీకరించి ఆందోళన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

కేసముద్రం రూరల్ : ఇనుగుర్తి మండలం కేంద్రంలో జీపీ కార్మికుల 15వ రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా ఇనుగుర్తి మండల అధ్యక్షుడు బొల్ల రాములు సమ్మెలో పాల్గొంటున్న కార్మికులకి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల కార్మికులు మంగళపల్లి వీరయ్య, గుజ్జునూరి యాకమ్మ, పార్వతమ్మ బూర యాక లక్ష్మి, సుగుణమ్మ, తమ్మడపల్లి నాగయ్య, యాకయ్య, బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : .జీపీకార్మికులు గత 15 రోజులుగా చేస్తున్న సమ్మె పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని విడనాడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కేంద్రంలో దుకాణాలలో తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని షాపుల యజమానులకు వివరిస్తూ జీపీ కార్మికులు భిక్షాటన చేసి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ 15 రోజులుగా కార్మికుల సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికి పోనుకోకపోతే సమ్మెను మరింత తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గుండాల సోమ నరసయ్య, మండల కార్యవర్గ సభ్యులు తండలింగమూర్తి, ధర్మారపు శ్రీను, రామరెడ్డి, యాకయ్య, రాజు, మహేష్, వెంకటమ్మ, నాగమ్మ, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.


కొత్తగూడ : గత 15 రోజులుగా నిరవధిక సమ్మె చేయిస్తున్న జీపీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిపి కార్మికుల జేఏసీ అధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపీడిఓ కార్యాలయం వద్ద సమ్మెలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మంగపేట : 15 రోజులుగా జీపీ కార్మికులు చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వ వైఖరి దారుణంగా ఉందని అంబేద్కర్ యువజన సంఘాల సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు బసారికారి హరికృష్ణ ఆధ్వర్యంలో గంగర్ల రాజరత్నం, పళ్ళికొండ యాదగిరి, కర్రీ శ్యాంబాబు, ఎల్.ముత్యాలు, దీగొండ కాంతారావు, యెంపెల్లి వీర స్వామిలు పంచాయతీ కార్మికుల దీక్షా శిభిరానికి హాజరై తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పగిడిపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 15 రోజులుగా జీపీకార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నా బీఆర్ఎస్ ప్రభుత్వం 'దున్న పోతు మీద వాన పడ్డ చందం'గా వ్యవహరించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి ఎల్లయ్య, యెంపెల్లి మల్లేష్, గుగ్గిళ్ల సురేష్, సాంబశివరావు, బాబు, బూర్గుల సత్తిష్, బోడ సతీష్, బోడ రామచంద్రం, కిరణ్‌లు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : తమ న్యాయమైన కోరికలు ప్రభుత్వం తీర్చే వరకు సమ్మె కొనసాగుతుందని జీపీ ఉద్యోగులు స్పష్టం చేశారు.గురువారం నాటికి సమ్మె 15వ రోజుకు చేరుకుంది. జోరు వానాలో సైతం తమ సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని పంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, బీఎస్పీ మండల నేతలు నాగిళ్ల కిష్టయ్య, కన్వీనర్ టేకులపల్లి రవి,గడిపె ప్రకాష్‌లు సమ్మెకు సంఘీభావం తెలిపారు.జేఏసీ నాయకుడు శ్రీనివాస్, కారోబార్లు ప్రభాకర్, రాజు, నాగయ్య, బాబుగౌడ్,శ్రీనివాస్, చంద్రశేఖర్,నరసయ్య, లలిత, అంజి, లచ్చమ్మ, అశోక్, దయాకర్, కృష్ణయ్య, దేవయ్య, కర్ణాకర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వెలగని సెంట్రల్ లైటింగ్


అంధకారంలో పాలకుర్తి ప్రధాన రహదారులు



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తిలో సెంట్రల్ లైటింగ్ వెలుతురు మున్నాళ్ల ముచ్చటగానే మారింది. గత ఆరు నెలల క్రితం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సెంట్రల్ ంగ్ సిస్టం ప్రారంభించారు. సెంట్రల్ లైటింగ్ స్తంభాలకు రూఫ్ లైటింగ్ అమర్చిన అధికారులు రూఫ్ లైటింగ్ వెలుతురే తప్ప సెంట్రల్ లైటింగ్ వెలగకపోవడంతో పాలకుర్తి ప్రధాన రహదారులన్నీ అంధకారంలో ఉన్నాయి. సెంట్రల్ లైటింగ్ లేకపోవడంతో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. సెంట్రల్ లైటింగ్ వెలుగక 15 రోజులు కావస్తున్నప్పటికీ అధికారులు గ్రామపంచాయతీ పాలకమండలి పట్టించుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు. పాలకుర్తి తహసిల్దార్ కార్యాలయం సమీపంలో విద్యుత్ దీపాలు లేకపోవడంతో ప్రజలు అంధకారంలో ఉంటున్నారు. ఇటీవలే కురుస్తున్న వర్షాలకు విద్యుత్ కాంతులు లేకపోవడంతో ప్రజలకు మరింత భయాందోళన నెలకొన్నది. ఇప్పటికైనా అధికారులు, పంచాయితీ పాలకమండలి స్పందించి సెంట్రల్ లైటింగ్, పురవీధుల్లో విద్యుత్ కాంతులు వెలిగించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుచున్నారు.

రేషనలైజేషన్ వల్ల ప్రాథమిక విద్య నిర్వీర్యం : బుర్ర రమేష్



నవతెలంగాణ-జనగామ


ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ పేరుతో మరోమారు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యను అగాథంలోకి నెట్టి వేసే ప్రయత్నం చేస్తుందని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు బుర్ర రమేష్ గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్రం ఏర్పడిన పిదప గతం 2015లో మొదటిసారిగా హేతుబద్ధీకరణ చేపట్టిందని, మరోమారు రేషనలైజేషన్ పేరిట ఉపాధ్యాయులను అయోమయానికి గురి చేస్తుందన్నారు. హేతుబద్ధీకరణ పై ప్రభుత్వం పునరాలోచించి, ఆ ఆలోచన విరమించుకోవాలని ఆయన కోరారు. ప్రాథమిక విద్య బలోపేతం చేయడానికి తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తలు, మేధావులు పదేపదే ప్రభుత్వానికి విన్నవిస్తున్న అవేవీ పట్టించుకోకుండా రేషనలైజేషన్ పేరుతో ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే దిశలో ప్రభుత్వం ప్రయత్నించడం శోచనీయమన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎలక్షన్ నోటిఫికేషన్ రాకముందే ఒక మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున నియమించాలని కోరారు. తద్వారా అటు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంతో పాటు ఇటు ప్రాథమిక విద్యను బలోపేతం చేసిన వారవుతారని పేర్కొన్నారు.

డ్వాక్రా గ్రూప్‌లు వంద శాతం లక్ష్యాలను అధిగమించాలి

నవతెలంగాణ-గార్ల

2023-24 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధీ,సిఐఎఫ్ తదితర ఋణాలలో వంద శాతం రుణాలు ఇప్పించడంలో, కట్టించడంలో, న్యూ ఎంటర్‌ప్రైజెస్, పియంఎఫ్‌యం ఇతర కార్యక్రమ లక్ష్యాలను వంద శాతం సాధించాలని మండల ఎపియం కిరణ్ కుమార్ అన్నారు. స్దానిక సమాఖ్య కార్యాలయంలో ఎస్.స్వాతి అధ్యక్షతన గురువారం జరిగిన 16వ వార్షిక మహసభలో ఆయన మాట్లాడారు. గడిచిన ఆర్ధిక సంవత్సరంలో మండల సమాఖ్య చేసిన ఆర్ధిక లావాదేవీ లైన జమలు,చెల్లింపులు,ఆదాయ,వ్యయాలు,ఆస్తి బాద్యతలను మహసభలో వివరించారు. 2023-24 ఆర్ధిక సంవత్సరంలో చేపట్టబోయె ప్రణాళికలను చదివి వినిపించారు.గత సంవత్సరం ఉత్తమ ప్రదర్శన కనబరిచిన గ్రామ సంఘాలైన శ్రీ లక్ష్మీ, బాలాజీ,శాంతి, జీవన జ్యోతి గ్రూప్‌లను ఘనంగా సన్మానించారు.ఈ మహసభలో స్త్రీనిధి ఆర్‌యం మదుసూదన్, మేనేజర్ మారుతీ, శ్రీలత, సిసిలు లక్‌పతి, కోటేశ్వరి, ధనలక్ష్మి, భాగ్యమ్మ, ఆడిటర్ చారి, సిబ్బంది శారదా, రవి, ఓబి సభ్యులు భాగ్యమ్మ,సుజాత, తిరుమల, గ్రామ సంఘం అధ్యక్షులు, వివోఏలు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం... ప్రైవేటు దోపిడీ...




నవతెలంగాణ-ములుగు

ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థుల ఉన్నతవిద్య కోసం స్కాలర్షిప్ ఫీజు రింబర్స్మెంట్ పథకాన్ని గత ప్రభుత్వాలు తీసుకొస్తే ఇప్పుడున్న ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజ్ రిమర్స్మెంటు మంజూరుచేయు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పేద మధ్య తరగతి విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేస్తూ విద్యకు దూరమయ్యే విధంగా వ్యవహరిస్తున్నాయని, ఇదే అదునుగా ప్రైవేట్ కార్పొరేట్ ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలో అడ్మిషన్ సమయంలో ఓన్లీ స్కాలర్షిప్ బేస్ మీదనే విద్యను అందిస్తామని చెప్పి ఇప్పుడు స్కాలర్షిప్ రాకపోవడంతో అదనంగా ప్రైవేట్ కళాశాలలో వేలల్లో దోపిడీ చేస్తున్నారు.అటు స్కాలర్షిప్ మంజూరు చేయడంలో ఇటు ప్రవేట్ ఫీజుల దోపిడిని అరికట్టే విషయంలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా నిమ్మకు నీరెత్తినట్టుగా దోపిడీకు సహకరిస్తూ పేద విద్యార్థుల ఉసురు పోసుకుంటున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి అన్నారు. జిల్లా కేంద్రంలో స్థానికంగా ఉన్న మహర్షి ప్రవేట్ కళాశాల యజమాన్యం విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వటం లేదని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్‌కి వినతి పత్రం అందించారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత విద్యార్థులు రాంప్రసాద్, నికిత్, పవన్, రాజేష్, విష్ణు, వివేక్, రాజేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సంకల్ప రథయాత్రను జయప్రదం చేయండి

ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్



నవతెలంగాణ-ములుగు


ములుగు జిల్లా కేంద్రంలో జూలై 22న ఉదయం 10 గంటలకు గట్టమ్మ నుండి అంబేద్కర్ విగ్రహం మీదుగా గాంధీ విగ్రహం వరకు జరిగే పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ళ మధు సూదన్, టిఎస్సిపిఎస్ఈయూ జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి మంగిడి రవి పిలుపు నిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో గురువారం రోజున అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలలో రథయాత్రను విజయవంతం చేయవలసిందిగా కోరుతూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిఎస్సిపిఎస్ఈయు జిల్లా గౌరవ అధ్యక్షులు మడుగురి నాగేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు సానికొమ్ము వినీత్, నాలుగో తరగతి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కిర్మాని, ఉద్యోగులు బి రవి, కష్టారావు, రాజకిషోర్, శంకర్, సుధాకర్, కరుణాకర్, ఆనంద్ ప్రసాద్, సుదర్శన్, గోపి సింగ్, ప్రసన్న దేవేంద్రరావు, స్వప్న నవీన్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

వరదలను పరిశీలించిన తహసీల్దార్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని అర్పణపల్లి గ్రామంలో వాగు వద్ద పెరుగుతున్న వరద ఉధృతి రాకపోకలు నిలిపివేసిన అధికారులు. కేసముద్రం తహసిల్దార్ సాంబశివుడు, ఎంపీడీవో రవీందర్ రావు రెవెన్యూ సిబ్బంది వాగు వద్ద ఉండి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ




నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని కంటయపాలెం గ్రామంలో కామగాని సోమయ్య అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివ దేహానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు కుమారుడు కామగాని శ్యామ్ కుమార్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు గ్రామ ఉపసర్పంచ్ రామ్మూర్తి, జితేందర్ రెడ్డి, కొమ్మనబోయిన యాకయ్య, రామకృష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

వరదల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి

సీపీఎం డిమాండ్



నవతెలంగాణ-వాజేడు

గత సంవత్సరం వచ్చిన వరదలకు మండలంలోని ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఇప్పటి వరకు వరద ముంపు పరిహారం ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో ఇవ్వలేదని, ఈ సంవత్సరం వచ్చే వరదలను ముందస్తుగా అంచనావేయడంలో ప్రభుత్వ అధికారులు విఫలం అయ్యారని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జగన్నాథపురంలో జరిగిన వాజెడు, వెంకటాపురం మండలల ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ములుగు జిల్లా అధికారులు వరదలను అంచనా వేయడంలో విఫలమయ్యారని, గత సంవత్సరం వరదలను దృష్టిలో వున్న ప్రణాళిక రూపొందించటంలో ముందస్తు సమావేశం ఏర్పాటు చేయటంలో కూడా విఫలం అయ్యారని, నేటి వరకు మండలాల స్థాయిలో కూడా వరదలపై సమావేశం కూడా పెట్టలేని స్థాయిలో కూడా ప్రభుత్వం ఉందని,వరదల పట్ల ఏమాత్రం సిరీస్‌గా తీసుకుందో అర్థం అవుతుందని, చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు ఉందన్నారు.వరదలు వచ్చాక అధికారుల హడావిడి చేస్తూ కాల్వలు, కుంటలు గోదావరి వెంట పర్యటనలు చేస్తే ప్రయోజనం ఏంటని,ముంపు గ్రామాలు తిరిగి ప్రజలను వరదల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్రా కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, నాయకులు బీరెడ్డి సాంబశివ, కొప్పుల రఘుపతి, వంక రాములు, గ్యానం వాసు, రత్నం రాజేందర్, దేవయ్య, కుమ్మరి శ్రీను, చిట్టిబాబు, కట్ల చారీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

భాదిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని పలు గ్రామాలలో భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి గురువారం పర్యటించి భాదిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన నెలపోగుల గ్రామానికి చెందిన యువ నాయకులు వట్టిపల్లి సంపత్‌ని, నెల్లుట్ల గ్రామ భారాస అధ్యక్షులు మోటె వీరాస్వామిని పరామర్శించారు. నవాబుపేట గ్రామంలో దేవరాయ కొమురయ్య ఇటీవల మరణించిన వారి కుటుంబానికి పరామర్శించి 5000 రూపాయలు, నవాబుపేటలో రంపే రాఘవులు అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఇంటి వద్ద ఉన్న పరామర్శించి 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. చిటూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ ఎర్ర యాదయ్య భార్య సోమక్క, కుందారంలో గుగ్గిల రాములు, మండల కేంద్రంలో మండే వినోద, కడకంచి కుమార్, రేగు శ్రీనులు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రతీ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.జీడికల్ గ్రామంలో ఎండోమెంట్ డైరెక్టర్ కొండబోయిన లక్ష్మణ్ తండ్రి బక్కయ ఇటీవల మరణించగా దశదిన కర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోవారితో పాటుగా ప్రజా ప్రతినిధులు గణపతి, శ్రీధర్, సిద్దులు, రాజిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, ,గంగధర్, మాజీ ఎంపిటిసి మధు, నాగేందర్, మల్లేశం, యాదగిరి, వెంకటేష్, పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీటీసీ

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలో గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్నటువంటి వర్షాలకు వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి వాటి వద్దకు పిల్లలని వెళ్లకుండా చూసుకోవాలి గ్రామాలలో విద్యుత్ స్తంభాల దగ్గరకు వెళ్ళరాదు. వర్షానికి నానినటువంటి గోడల దగ్గర ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉండడం వల్ల ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి రహదారులపై కల్వర్టులు,రోడ్లు వర్షానికి కొట్టుకుపోయినట్టు అయితే తమ దృష్టికి లేదా పోలీసు, రెవెన్యూ శాఖ వారి దృష్టికి తీసుకురావాలని ఆలింపూర్ ఎంపీటీసీ మండలపరిషత్ ప్రతిపక్ష నేతమహమ్మద్‌మసూద్ అన్నారు.

కిసాన్ కాంగ్రెస్ బస్సు యాత్రలో పాల్గొన్న నరేష్

నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ స్టేట్ చైర్మన్ సుంకట అన్వేష్ రెడ్డి, స్టేట్ కిసాన్ కో ఆర్డినేటర్ నీడిగొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా రైతులను సంఘటితం చేయడం కోసం అలాగే అన్ని జిల్లాల్లో కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశాలు నిర్వహిస్తూ రైతులతో సమావేశాలు చేసే రైతు బరోస యాత్ర ఈ రోజు ఆదిలాబాద్ అన్ని జిల్లాల రైతుల పక్షాన వారి సమస్యలు తెలుసుకునేందుకు యాత్ర ప్రారంభించారు. ఆ యాత్రలో నిన్న ప్రారంభం కాగా రాష్ట్ర కమిటీతో జనగామ నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మంత్రి దయాకర్ రావు పరామర్శ



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని కంటయపాలెం గ్రామంలో అనారోగ్య సమస్యతో మరణించిన కామ గాని సోమయ్య గౌడ్ అంత్యక్రియల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు కుటుంబ సభ్యులు కామగానీ శ్యాం కుమార్‌గౌడ్‌ను మంత్రి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సభ్యులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, బిజేయు జాతీయ నాయకులు దూలం శ్రీనివాస్ గౌడ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నాగపూరి అశోక్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఆరోపణలు చేయడం సరికాదు : కాంగ్రెస్ మండల కమిటీ

నవతెలంగాణ-బయ్యారం

పీసీసీ అధ్యక్షుడు రెవంత్ రెడ్డిపై ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రస్తుత ఇల్లందు నియోజక వర్గం ఎమ్మెల్యే 2018 లో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి దయాదాక్షిణ్యాలతో గిరిజన విద్యావంతురాలుగా అధిష్టానం నమ్మి కాంగ్రెస్ పార్టీ బి- ఫామ్ ఇవ్వగ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమతో గెలిచి మూడు నెలలకే అభివృద్ధి జపంతో పార్టీ పిరాయించి అధికార పార్టీలోకి పోయి కాంగ్రెస్ పార్టీని విధి, విధానాలు, లేనిపార్టీ అని అనడం, పార్టీ టికెట్ ఇచ్చిన రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత లేదని, ఉచిత కరెంటు 24 గంటలు బూటకం అన్న మాటలని వక్రీకరించి ప్రతిపక్ష నాయకుని దిష్టి బొమ్మలు రాష్ట్ర వ్యాప్తంగా కాల్చి తెలంగాణ రైతులలో అబాసూపాలు కావడం జరిగిందన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే రేవంత్ రెడ్డిని విమర్శించడం అంటే దయ్యాలు వేదాలు వళ్ళించడం లాంటిదన్నారు. తెలుగు దేశం పార్టీ నుండి వచ్చిన హరిప్రియకి ఇల్లందు ఎమ్మెల్యే సీటు ఇచ్చి, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ ఎంతో కష్టపడి గెలిపించుకున్న కార్యకర్తలను టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని మోసంచేసి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటని, 2018 ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గ్రామాలలో తిరుగుతూ ప్రతి గ్రామంలో నేను దేవుడి మీద ప్రమాణం చేసి చెబుతున్నాను, నేను పార్టీ మారితే చచ్చిన శవంతో సమానం, నిలువెత్తు బంగారం ఇచ్చినా పార్టీ మారను అన్నారని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే గెలుపు కోసం పనిచేసి నాయకుల, కార్యకర్తల, సత్తా ఏమిటో రుచిచుపిస్తాం అన్నారు. దళితబంధు మొదటి విడతలో మండలంలో దళితుల ఎంపికలో పారదర్శకంగా జరగకుండా ఎమ్మెల్యే తన ఇస్తానుసారముగా వారి అనుచరులు, వారి కార్యకర్తలకు ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు రెండవ దాఫా దళితబంధు ఎంపికలో, అదే విధంగా బీసీ బంధు విషయంలో అధికారులపై ఎమ్మెల్యే ఒత్తిడి లేకుండా నిస్పక్షపాతముగా, నిజమైన లబ్దిదారులకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీగా వారు డిమాండ్ చేశారు. అదే విధంగా సొంత ఇంటి కోసం సొంత జాగలో ఇల్లు విషయంలో లబ్ది దారుల ఎంపిక న్యాయంగా జరగాలని మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. లేని యెడల ఇల్లందు నియోజకవర్గంలోని అన్ని మండలంలోని నిజమైన లబ్దిదారులని సమాయాత్తం చేసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేపడుతామన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గౌరీశెట్టి వెంకన్న, మండల మాజీ ఎస్టీ సెల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుగులోత్ రాంకోటి, టౌన్ కార్యదర్శి తిరుమల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటం చేయాలి

పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉపాధ్యాయ వర్గం సంఘటితంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని టీఎస్ పిఆర్టియు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి అన్నారు.పిఆర్‌టియు తొర్రూరు మండల సభ్యత్వ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు గురువారం స్థానిక సంఘం కార్యాలయంలో సభ్యత్వ వారోత్సవాలను మండల అధ్యక్షుడు విప్లవ రెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఉపాధ్యాయులకు అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా సంఘం అందుబాటులో ఉండి ఉపాధ్యాయుల బిల్లులుజిపిఎఫ్, టిఎస్‌జిఎల్ఐసి, సప్లమెంటరీ బిల్లులు, మెడికల్ బిల్లులు, ప్రభుత్వం క్లియర్ చేయాలని,ట్రాన్స్ఫర్లు ప్రమోషన్స్, పీటీ పండిట్ పోస్టులు ఉన్నతికరణ, సిపిఎస్ రద్దు కొరకు ప్రభుత్వంపై తాడోపేడో తెలుసుకోవడానికి సంఘం సిద్ధంగా ఉందనే ఉన్నదని తెలిపారు.మనమందరం సంఘటితంగా ఉన్నప్పుడు మాత్రమే ప్రభుత్వాలపై పోరాటం చేసి మన సమస్యలు సాధించుకోవడానికి సులభతరం ఉంటుందని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పులి ముత్తిలింగం, నాయకులు చీకటి వెంకన్న, దుబ్బాక శ్రీధర్, రమేష్, భూసాని సోమయ్య జయపాల్ రెడ్డి, రమేష్, వసుందర్, సోమిరెడ్డి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-నెల్లికుదురు

ఇటీవల రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇండ్లలో అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. గురువారం ఆయన సొంత వాహనంలో ప్రజలకు ఇబ్బందులు కలకూడదని ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయి గ్రామాలలో సర్పంచ్ ఎంపీటీసీలకు ఫోన్లో మాట్లాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలు ఇబ్బందులు పడకుండా చూసుకునే బాధ్యత సర్పంచులు ఎంపిటిసిలపైన ఉందని అన్నారు ఏ సమస్య వచ్చినా సంబంధిత అధికారులకు ఫోన్ చేసి చెప్పాలని లేదా నాకు చెప్పిన వెంటనే ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామాలలో సర్పంచ్లు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామాలనుండి ప్రజల సమాచారాన్ని తెలుసుకోవాలన్నారు.మండల స్థాయి అధికారులు కూడా మీకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎక్కడైనా అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే వెంటనే మా దృష్టికి తీసుకువస్తే వెంటనే ఆ సమస్యను పరీక్షిస్తా మని ప్రజల అధైర్యపడవద్దని తెలిపారు.

ప్రజలు సురక్షిత ప్రాంతాలలోనే ఉండాలి : తహసిల్దార్ యోగేశ్వరరావు

రానున్న రోజుల్లో కూడా వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని ప్రజలు చాపలు పట్టేందుకు చర్లలకు వాగులకు వంకలకు వెళ్లకూడదన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో స్తంభాల వద్ద విద్యుత్ షాక్ తలిగే ప్రమాదం కూడా ఉండవచ్చు అని వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ స్తంభాలు ముట్టుకోకూడదని అన్నారు ఈ వర్షాలకు వరదలు వచ్చే అవకాశాలు ఉంటే వరదలు పోయే కాల్వల వద్దకు మత్తడిల వద్దకు మోరీల వద్దకు మెయిన్ రోడ్డుపై కాలువాటులకు నీరు ప్రవహించే స్థలాలకు ప్రజలు వెళ్లకూడదని కోరినట్లు తెలిపారు. మేము ఈ మండల కేంద్రంలోని మేము ఉంటున్నామని మీకు ఏ సమస్య వచ్చినా మా దృష్టికి వస్తే మా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి మీసమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామాలలో మా వీఆర్ఏలు ఉంటారని వారికి చెప్పిన మా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.



చెరువును తలపిస్తున్న జాతీయ రహదారి

నవతెలంగాణ-పెద్దవంగర

మండల పరిధిలోని కిష్టు తండా, చిన్నవంగర ప్రాంతాల్లోని తొర్రూరు-వలిగొండ ప్రధాన రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు చెరువును తలపిస్తుంది. గత కొంత కాలంగా రోడ్డు గుంతల మాయం కావడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ప్రధాన రహదారి, హైదరాబాద్ రూట్ కావడంతో నిత్యం ఈ మార్గంలో వందల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. ఈ క్రమంలో రోడ్డు పూర్తి దెబ్బతిని పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం పాలకుల చిత్తశుద్ధి లోపంతో ప్రమాదకరంగా మారిన రోడ్డుతో ప్రయాణికులు, వాహన చోదకులు రోడ్డుపై ప్రయాణం నరకయాతన తప్పడం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి...

రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షం నీటి నిల్వతో వాహనదారుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. సుదీర్ఘ కాలంగా రోడ్డుపై గుంతలు ఏర్పడినా పట్టించుకునే నాథుడే లేడు. ఇప్పటికైనా స్పందించి సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టాలి.

దళితబంధు దళారుల పాలు కాకుండా చూడాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

దళితబంధు పథకం దళారుల పాలు కాకుండా వాస్తవ లబ్దిదారులకు చెందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర మహేష్ కోరారు. గురువారం కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కె శశాంకకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం జరిగిన సంఘం ముఖ్య నేతల అత్యవసర సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దళితుల అభివృద్ధి కోసం తీసుకువచ్చిన దళిత బంధు పథకం కొంతమంది దళారుల వలన అధోగతి పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమందిదళారులు ఒక ముఠాగా ఏర్పడి సామాన్య దళితుల నుంచి 3 లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని మరి కొంతమందితో బేరసారాలు చేస్తున్నారని మా సంఘం దృష్టికి వచ్చినట్లు తెలిపారు. జిల్లాలో దళితులు 36వేలకుటుంబాలతో లక్ష పై చిలుకు జనాభాతో ఉన్నారని అందులో ఆర్థికంగా ఎంతో కొంత అభివృద్ధి చెందిన వారిని మినహాయిస్తే సుమారుగా 30 నుండి 33వేల కుటుంబాలు అత్యంత దుర్భరమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నా యని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి సందర్భంలో దళిత బంధు ఆశ జూపి దళారులు పేద దళితుల నుండి మూడు లక్షలు వసూలు చేయడం ఆ డబ్బు కోసం పేద దళితులు అప్పులు చేసి వడ్డీలు కట్టలేక ఆర్థికంగా కంగిపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ జనాభాలో అతి తక్కువ జనాభా కలిగిన జిల్లాగా మహబూబాబాద్‌ను గుర్తించి జిల్లాలో ఉన్న దళితులందరికీ న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. ప్రభుత్వం దళితుల కోసం తీసుకొచ్చిన, మూడు పథకాలలో మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, దళిత బంధు పథకాలలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకం అమలు చేసి జిల్లాలోని దళితులందరూ ఆత్మగౌరవంతో బ్రతికే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యనమల కిరణ్, జిల్లా సహాయ కార్యదర్శి మందుల మహేందర్, జిన్న లచ్చయ్య చింత ఎల్లయ్య, చీపిరి యాకయ్య, సదువాల అనిల్ డొనక దర్గయ్య పాల్గొన్నారు.

అధికారులు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఐటిడిఏ పిఓ అంకిత్

నవతెలంగాణ-కొత్తగూడ

ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఐటిడిఏ పిఓ అంకిత్ అన్నారు.గురువారం మండలంలోని ఉదతంగా ప్రవహిస్తున్న మొండ్రాయి గూడెం వాగును పరిశీలించి పంటల నష్టం ఏమైనా జరిగిందా అని అధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగుల వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు ఎవరు కూడా వాగులు దాటే సాహసం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అనంతరం పోగుళ్లపల్లి వార్డు మెంబర్ పూల్ సింగ్ మొండ్రాయిగూడెం వాగుపై బ్రిడ్జి నిర్మించి ప్రజల రాకపోకల కష్టాలను తీర్చాలని వినతి పత్రం ఇచ్చారు. దీంతో సానుకూలంగా స్పందించిన పిఓ బ్రిడ్జి సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఆయన వెంట తహసిల్దార్ చందా నరేష్, ఎంపీడీఓ భారతి,ఐటీడీఏ ఏఈ రవి, ఎంపీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ అకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం పోలీసు స్టేషన్ ను గురువారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పలు రికార్డులను తనిఖీ చేశారు. కేసులు, వివరాలను పరిశీలించారు, సిబ్బంది సామాగ్రిని తనిఖీ చేశారు. ఆయన వెంట డిఎస్పి సత్యనారాయణ, మహబూబాద్ రూరల్ సీఐ రమేష్, ఎస్సై తిరుపతి ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై సతీష్

నవతెలంగాణ-నరసింహులపేట

నరసింహులపేట నూతన ఎస్సైగా గండ్రాతి సతీష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తొర్రూర్ స్టేషన్లలో పని చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నరసింహులపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణలో నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే తనకు తెలియజేయాలని ఆయన కోరారు. అనంతరం మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం నూతన ఎస్సై బాధ్యతలు స్వీకరించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరసింహుల పేట పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన ఎస్సై మంగీలాల్ సిఐ ప్రమోషన్ పొందాడు.

కోటగుళ్ల గోశాలకు దానా వితరణ

నవతెంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీభవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాలకు గణపురం మండల కేంద్రానికి చెందిన కొండపాక స్వరూప చంద్రమౌళిగౌడ్‌ల కుమారుడు కార్తీక్ గౌడ్, కావ్య దంపతుల కుమారుడు రిహాన్స్ మొదటి జన్మదినాన్ని పురస్కరించుకొని దానా బస్తాలను అందజేశారు. ఈసందర్భంగా కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

వాగుల జోరు.. హెచ్చరిక బోర్డులు షురూ



నవతెలంగాణ-మహాముత్తారం

అల్పపీడనం ప్రభావంతో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కాటారం మేడారం ప్రధాన రహదారిని వరద నీరు ముంచేస్తుంది. మహాముత్తారం మండలం పెగడపల్లి- కేశవపూర్ సమీపంలోని పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీనితో అప్రమత్తమైన మహాముత్తారం ఎస్సై దాసరి సుధాకర్‌రెడ్డి, పెద్ద వాగు వద్ద హెచ్చరికల బోర్డును ఏర్పాటు చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. పెద్దవాగు నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుందని పెద్దవాగు వద్ద రహదారిని మూసివేసినట్లు తెలిపారు. ప్రజలు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని అత్యవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు.

ఐటిఐ కళాశాల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-కాటారం



కాటారం మండల కేంద్రంలోని గల ఐటిఐ కళాశాలలో బాత్‌రూమ్ సమస్యను పట్టించుకోవడం లేదంటూ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన తెలిపినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ తెలిపారు. ఈసందర్భంగా కిషోర్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. ఇరుకుగదులతో చాలిచాలని పర్నిచర్, అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. అమ్మాయిలకు కనీసం బాత్‌రూం లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఐటిఐ కళాశాలకు చుట్టుపక్కల నాలుగు మండలాల నుండి బస్‌చార్జీలు పెట్టుకొని విద్యార్థులు వస్తున్నట్లు తెలిపారు. మౌలిక సదుపాయాలు కల్పించాలని అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కనీసం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. లేనిఎడల కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తరుణ్, సందీప్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జులై నెలాఖరు వరకు బదిలీలు పదోన్నతులు కల్పించాలి

పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-జఫర్‌గఢ్

జులై నెలాఖరుకు వరకు ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు కల్పిచాలని,అలాగే ఉపాధ్యాయులకు గత 10 నెలల నుండి రావలసిన బకాయిలను విడుదల చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కునూరు గ్రామంలో పిఆర్‌టియు టిఎస్ మండల శాఖ సర్వసభ్య సమావేశం గురువారం చాడ గణేష్ రెడ్డి గారి అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్ రెడ్డి, ప్రధానకార్యదర్శి నూకల ఎల్లారెడ్డి హాజరయ్యారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే ధర్నా కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని కోరినారు. 20 తేదీ నుండి సంఘ సభ్యత్వ కార్యక్రమం చేపట్టాలని తెలిపినారు.ఈ సమావేశంలో మండల శాఖలో ఖాళీగా ఉన్న పదవులను ప్రాథమిక సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.అధ్యక్షుడు కే. సీతారామయ్య,ప్రధానకార్యదర్శి- జి.సురేష్ రెడ్డి,మహిళా కార్య దర్శి- ఎస్. త్రివేణి, కార్యదర్శి- బి. అశోక్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ ఎండి .పర్వేజ్ , రాష్ట్ర బాధ్యులు సదానందం, తిరుపతి రెడ్డి, సుధాకర్, పెద్దిరెడ్డి, దయాసాగర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు వై, లిల్లీమేరి, విజేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి 40 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భాదిత కుటుంబాలకు ఆర్థికసాయం

జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని పలు గ్రామాలలో భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి గురువారం పర్యటించి భాదిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడిన నెలపోగుల గ్రామానికి చెందిన యువ నాయకులు వట్టిపల్లి సంపత్ ని జనగామ తన ఇంటి వద్ద . నెల్లుట్ల గ్రామ భారాస అధ్యక్షులు మోటె వీరాస్వామి గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్య బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించారు. నవాబుపేట గ్రామంలో దేవరాయ కొమురయ్య గారు ఇటీవల మరణించిన వారి కుటుంబానికి పరామర్శించి తన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. నవాబుపేట గ్రామంలో రంపే రాఘవులు అనారోగ్య సమస్య తో బాధపడుతూ ఇంటి వద్ద ఉన్న పరామర్శించి 2000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.. చిటూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ ఎర్ర యాదయ్య భార్య సోమక్క గారు అనారోగ్యం తో బాధపడుతూ ఇటీవల మరణించగా నేడు వారి స్వగృహంలో కుటుంబాన్ని పరామర్శించి 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు..కుందారం గ్రామంలో గుగ్గిల రాములు గారు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు...మండల కేంద్రంలో మందే వినోద అనారోగ్య సమస్యతో ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం .మండల కేంద్రంలో కడకంచి కుమార్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం మండల కేంద్రంలో రేగు శ్రీను గారు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు...జీడికల్ గ్రామంలో ఎండోమెంట్ డైరెక్టర్ కొండబోయిన లక్ష్మణ్ తండ్రి బక్కయ ఇటీవల మరణించగా దశదిన కర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈకార్యక్రమంలోవారితో పాటుగా ప్రజా ప్రతినిధులు గణపతి, శ్రీధర్, సిద్దులు, రాజిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, ,గంగధర్, మాజీ ఎంపిటిసి మధు ,నాగేందర్, మల్లేశం, యాదగిరి, వెంకటేష్, పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

గామపంచాయతీలో మినరల్ వాటర్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు ఆనంతారం గ్రామంలో ప్రజల సౌకర్యార్థం బండి నవీన్ రెడ్డి జ్ఞాపకార్థం వారి తండ్రి బండి శ్రీరాం రెడ్డి మరియు గార్లపాటి కష్టా రెడ్డి కుమార్తె అనిత రెడ్డి కలిసి గ్రామ పంచాయతీ భవన కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కోడి నాగలక్ష్మి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి , రాజయ్య ఉపేందర్, శేషా రెడ్డి, కష్ట రెడ్డి రాంచంద్ర రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి









ప్రజా సంఘాల నాయకులు

భూపాలపల్లి లో కేవీపీఎస్ రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-భూపాలపల్లి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కెవిపిఎస్ పట్టణ అధ్యక్షుడు ఏ శ్రీధర్ అధ్యక్షతన వహించగా ప్రజా సంఘాల నాయకులు హాజరై మాట్లాడారు. ముందుగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ మాట్లాడుతూ...రాష్ట్రంలో 12,769 గ్రామాలలో పల్లె ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్న 50వేల మంది పంచాయతీ సిబ్బంది గత 15రోజులుగా చేస్తున్నప్పటికి ఏ మాత్రం స్పందించకుండా వివక్ష పాటించడం తగదన్నారు. ఎండ, వాన చలి లో ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్న పంచాయతీ సిబ్బంది పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వివక్ష పాటించడం శోచనీయమన్నారు నూటికి 80శాతం మంది దళితులే ఉన్నారని తెలిపారు.

గ్రామ పంచాయతీ కార్మికులు కావడం వల్లే వివక్ష కొనసాగిస్తున్నారా అని ఆయన విమర్శించారు.కరోన వంటి క్లిష్ట పరిస్థితులలోకూడా తమ ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రజలకు సేవలందించారని చెప్పారు మోడీ స్వచ్ఛ భారత్ కేసీఆర్ పచ్చదనం పరిశుభ్రత పిలుపును చిత్తశుద్ధి తో అమలు చేశారని చెప్పారు.గ్రామీణ ప్రజల జీవన విధానంలో ముఖ్య భూమిక పోషిస్తున్న పంచాయతీ సిబ్బంది కనీస కనికరం ఉండదా అని ప్రశ్నించారు.ఎన్నికలకు ముందు పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేస్తామని సీఎం వాగ్దానం చేసి 9 ఏండ్లు గడిచినా ఎందుకు చేయలేదన్నారు కార్మికులకు కనీస వేతన చట్టం ను డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందిస్తే ఆ రాజ్యాంగం పై ప్రమాణం చేసిన సీఎం ఎందుకు రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని విమర్శించారు. ధరలు బారేడు జీతం జానెడు ఉంటే ఎలా అని ఎద్దేవా చేశారు. వేతనాలు పెంపు కోసం ప్రభుత్వం రూపొందించిన జీవో నెంబర్ 60 ప్రకారంగా గ్రామపంచాయతీ సిబ్బందికి 19వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్మారు శ్రీకాంత్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చిన్న రాజేందర్ మాట్లాడుతూ కేవలం 8500రూ. లతో ఎలా జీవిస్తారో ఒక నెల ఇదే జీతంతో ముఖ్యమంత్రి గడిపితేనే గ్రామపంచాయతీ కార్మికుల జీవితాలు అవగతం అవుతాయన్నారు. వేతనాలు పెంచకపోవడంతో సిబ్బంది ఆరోగ్యాలు, పిల్లల చదువులు, సరైన భోజనం చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు పెంచకుండా పని భారం పెంచడానికి జీవో నెంబర్ 51 ని రూపొందించి ఒకే కార్మికుడు అనేక పనులు చేయాలనే మల్టిపర్పస్ విధానాన్ని ప్రవేశ పెట్టడడం సరికాదన్నారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొలం రాజేందర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెలో గొంతెమ్మ కోర్కెలు లేవని న్యాయం, ధర్మం నీతి మాత్రమే ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలు కోసమే నేడు సమ్మె జరుగుతుందన్నారు. కార్మికులను పర్మినెంట్ చేస్తామని వేతనాలు పెంచుతామని ముఖ్యమంత్రి గతంలో అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలునిలబెట్టుకోలేదన్నారు. ప్రమాదవశాత్తు కార్మికులు మరణించినా కనీస ఎక్స్ గ్రేషియో ప్రభుత్వం ఇవ్వలేకపోవడం సిగ్గుచేటన్నారు.ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రీతి, లక్ష్మీలు మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ సిబ్బందికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించకపోవడం అన్యాయం కాదా?అని ప్రశ్నించారు. పంచాయితీ సిబ్బంది అంటే ప్రజా సేవకులు.వారి పట్ల ఈ ఉదాసీనత సరైంది కాదన్నారు. గత 15రోజులుగా సమ్మెలో ఉన్న ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జిపి జేఏసీ ని చర్చలకు ఆహ్వానించి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈరౌండ్ టేబుల్ సమావేశంలో డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ గొర్రెల మేకల పెంపకదారుల సంఘం వ్యవసాయ కార్మిక సంఘం దళిత సంఘాలు సామాజిక సంఘాలు బుడగ జంగాల సంక్షేమ సంఘం గ్రామపంచాయతీ సిబ్బంది జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గణపురంలో: గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. గ్రామపంచాయతీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె 15వ రోజుకు చేరుకుంది ప్రభుత్వం సమ్మె విరమించాలని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పుతూనే పరిష్కరించకపోవడం విడ్డూరమన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కర్క రాజమౌళి మండల అధ్యక్షులు చెప్యాల వేణు, వైస్ ప్రెసిడెంట్ పెంతలా శ్రీను, కోశాధికారి పొదిల్లా శివ శంకర్, కారోబార్లు శివుడు రంజిత్ మద్దెల రాజు, ప్రశాంత్, తిరుపతి, చంద్రమౌళి, రమేష్, మహబూబ్ పాషా. పొన్నం రఘు, సిబ్బంది జెన్నే రాధా, అమత, సమ్మయ్య, లక్ష్మి సంధ్య, సమ్మక్క, రాణి, తదితరులు పాల్గొన్నారు.

గోమాతకు వినతి పత్రం అందజేత

కాటారంలో:కాటారం మండలంలో పంచాయతీ కార్మికులు గోమాతకు వినతి పత్రం అందజేసి వినూతన నిరసన కార్యక్రమం తమ డిమాండ్ల సాధన కోసం చేస్తున్న నిరవేదిక సమ్మె నేటితో 15వ రోజుకు చేరింది. గ్రామపంచాయతీ పారిశుద్ధ పనులు నిలిచిపోయి 15 రోజులు గడిచిన ప్రభుత్వం ముద్దు నిదుర ప్రదర్శిస్తుంది దీనికి నిరసనగా గోమాంతకు వినతి పత్రం అందించి నిరసన చేపట్టినట్లు జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి చిట్యాల శేషు కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మెండ మల్లేష్, దోమల శ్రీనివాస్, ఇనుగుల కొండయ్య, మండల అధ్యక్షుడు పప్పుల లక్ష్మీనారాయణ, ఆత్మకూరు రవి, బుర్రకుంట రవి, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్‌లో: మహాదేవపూర్ మండలంలో రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగాగురువారం 15వ రోజు మద్దతుగా మంచినీళ్ల దుర్గయ్య ఎంపిటిసి మరియు సర్పంచులు మద్దతు తెలుపడం జరిగింది కార్మికుల డిమాండ్స్ ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సంఘీభావం తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు ఠాకూర్ కేసర్ సింగ్ఐదు మండలాల ఇన్చార్జి రాజబాబునాయకులు రవీందర్ రెడ్డిసరోజనమండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వర్కర్లు పాల్గొన్నారు.

సర్పంచ్‌లు సహకరించండి

మహాముత్తారంలో:జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం లొ జిపి కార్మికుల సమ్మె 15వ రోజుకు చేరుకోవడంతో గురువారం వజినపల్లి గ్రామపంచాయతీ లో డైలీ లేబర్ తో పని చేస్తున్న వారిని జిపి కార్మికులు అడ్డుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎండి షఫి, పుల్యాల రాజు,రతన్ సింగ్,రాజు,కొమ్మలి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ డిప్యూటేషన్స్‌లను రద్దు పరచాలి

టిపిటిఎఫ్

నవతెలంగాణ-పాలకుర్తి

పాఠశాలలను నిరంతరము సందర్శించి ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ఉత్తర్వులను సక్రమంగా అమలు పరచవలసిన ఎం.ఈ.ఓ. భగవాన్ ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో ఇష్టానుసారముగా వ్యవహరిస్తున్నాడని టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి లక్ష్మయ్య, ఎన్ రాజు లు ఆరోపించారు. గురువారం వారు మాట్లాడుతూ వ్యవస్థలోని లోపాల కారణంగా 10 మండలాలకు ఎం.ఈ.ఓ. గా వ్యవహరిస్తున్నంత మాత్రాన దీనిని సాకుగా చూపుతూ పాలకుర్తి మండల ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశంలో నేను ఉపాధ్యాయులకు అందుబాటులోఉండను, నాపై అధికారులకు ఫిర్యాదు చేసుకోండని సమావేశం నుండి అర్ధాంతరంగా వెళ్లిపోవడం బాధ్యతరాహిత్యానికి నిదర్శనం అని విమర్శించారు. మండల నోడల్ అధికారి ఎస్. యాకయ్య సమావేశమును నిర్వహించి సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేసి 15 రోజులు కావస్తున్నప్పటికీ ఉత్తర్వులు జారీ చేయకపోవడం నిర్లక్ష్య వైఖరిని సూచిస్తున్నదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మండలాలలో అదనపు పని పేరుతో చేస్తున్న డిప్యూషన్స్ ఉపాధ్యాయుల వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా , వ్యవస్థ అభివద్ధిని దష్టిలో ఉంచుకొని చేయాలని డిమాండ్ చేశారు.ఎంఈఓ భగవాన్ నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న డిప్యూషన్ను జిల్లా విద్యా శాఖ అధికారి క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా చేసిన అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని. ఇందుకు బాధ్యుడైన ఎంఈఓ పై చర్యలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన గుండా నర్సయ్య కుమారుడు గుండా రాజు, గోల్లగుడెం గ్రామంలోని బానోత్ దేశ్య కుమారుడు బానోత్ బాలాజీ, మండల కేంద్రానికి చెందిన బాబురావు, యెళ్ళబోయిన శిరీష లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఉప సర్పంచ్ మూల ఉషారాణి, బిఆర్ఎస్ నాయకులు వీరబోయిన సంపత్, మిక్కా, వెంకన్న, కబీర్, కాడబోయిన వెంకన్న, ఈర్ల వీరభద్రం, ఐలయ్య, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి కుటుంబానికి పరామర్శ

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈసారపు రంగారెడ్డి ఇంటికి వెళ్లి వారిని జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ పరామర్శించారు. ఈసందర్భంగా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మిక్కా, పాంగోత్ వెంకన్న, కబీర్, కాడబోయిన వెంకన్న, ఈర్ల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

రెడ్యానాయక్ తోనే అభివృద్ధి సాధ్యం

రైతు సమన్వయ జిల్లా సభ్యులు సురేష్

నవతెలంగాణ-నరసింహులపేట

డోర్నకల్ నియోజకవర్గంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో సీనియర్ శాసనసభ్యులు రెడ్యానాయక్ మళ్లీ గెలుస్తారని రైతు సమన్వయ జిల్లా సభ్యులు తోట సురేష్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రెడ్యా నాయక్ తోనే నియోజకవర్గ అభివద్ధి సాధ్యమవుతుందన్నారు. గత 30 - 40 సంవత్సరాల నుంచి చేసిన అభివద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రతి కార్యకర్త కషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో సీనియర్ శాసనసభ్యులు రెడ్యానాయక్ వివిధ అభివద్ధి కార్యక్రమాల పేరిట మండలాలలో తిరుగుతుంటే కొంతమంది సొంత పార్టీ నాయకులు ప్రతిపక్ష నాయకులతో చేతులు కలిపి కావాలని రెడ్యానాయకుని రాజకీయంగా ఓడించలేక కొంతమంది వ్యక్తులను మధ్యానికి బానిసలను చేసి అభివద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఎవరిని ఉడుతా ప్రయోగాలు చేసిన మళ్లీ రెడ్యానాయక్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కి మాలాంటి కార్యకర్తలే శ్రీరామరక్ష అని రెడ్యానాయక్ కి మాలాంటి కార్యకర్తలు వేళల్లో ఉన్నామని గెలుపే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పని చేస్తామని అన్నారు. గత 30 - 40 ఏళ్ల అభివద్ధిని చూపించే ఇంటింటికి వెళ్లి ఓట్లు అడుగుతామని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలో ప్రతిపక్షాలకు స్థానం లేదని ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు గ్రామాల్లో తిరుగుతూ అబద్ధాలు చెబుతున్నారని, వారి మాటలు నమ్మొద్దని, వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ యువ నాయకులు సురేష్ అన్నారు. 60 ఏండ్ల ప్రభుత్వ పాలనలో రైతులకు కరెంట్, నీళ్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. ఏది ఏమైనా ఈసారి డోర్నకల్ లో గెలిచేది రెడ్యానాయక్ దే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్. విక్రమ్. గ్రామ పార్టీ అధ్యక్షులు పటేల్ రామన్న. తోపాటు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-కొత్తగూడ

ఎడతెరిపీ లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా విద్యార్థులు బయటకు వెళ్లకుండా కంటికి రెప్పలా కాపాడుకోవాలని ఐటిడిఏ పిఓ అంకిత్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలుర క్రీడా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి క్రీడా మైదానాలను, విద్యార్థులు తాగేందుకు ఉపయోగించే నీటిని, విద్యార్థుల కోసం వండుతున్న వంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం విద్యార్థులకు నాణ్యమైన వేడివేడి భోజనం అందించాలని సూచించారు. వసతి గృహ ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులు బయటకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట వార్డెన్ వెంకటేశ్వర్లు, బాలుర పోస్ట్ మెట్రిక్ హాస్టల్ వార్డెన్ వివేకానంద,ఐటీడీ ఏఈ రవి తదితరులు పాల్గొన్నారు..

సంక్షేమ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్



నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

సంక్షేమ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ అన్నారు. గురువారం భూపాలపల్లి పట్టణంలోని సంక్షేమ హాస్టళ్లను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. కాస్మోటిక్ ఛార్జ్, మెస్ బిల్లులను పెంచాలని కోరారు. హాస్టల్‌కు పక్క భవనాలను కేటాయించాలని, ఖాళీగా వున్నా కామటి, కుక్, వాచ్‌మెన్, వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఒంటెరు, రాజేష్, పవన్, సాయి, కళ్యాణ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ కమిషనర్ రజిత

నవతెలంగాణ-జనగామ

అధిక వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసర ప్రాంతాలను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జనగామ మున్సిపల్ కమిషనర్ రజిత పిలుపునిచ్చారు. గురువారం జనగామ పట్టణంలోని స్థానిక 17 వ వార్డులో వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ తో కలిసి వార్డులో విస్తతంగా పర్యటించారు. అధిక వర్షాల ద్వారా వార్డుల్లో ప్రవహిస్తున్న మురికినీటిని వారు పరిశీలించారు.రహదారికి అడ్డంగా ఉన్న అబ్రాహార గోడను తొలగించాలని వార్డు ప్రజలు కోరడంతో వార్డు ప్రజలకు ఇబ్బదికరంగా ఉన్న ప్రహరిగోడను తొలగించాడానికి తప్పకుండ కషి చేస్తానని హామీ ఇచ్చారు.

రహదారిని మూసివేసిన ప్రహరిగోడను తొలగించాలి

కౌన్సిలర్ జక్కులకమిషనర్ పర్యటనలో వార్డు ప్రజాలతో కలిసి కౌన్సిలర్ జక్కుల అనిత గారు వినతిపత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ అనిత మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఇబ్బదికరంగా రహదారిని మూసివేసిన ప్రహరిగోడను తొలగించి ప్రజల కష్టాలను తీర్చాలని కోరారు..ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కమలుద్దీన్ , కందుల రాజు , కెమిడి కష్ణ , పాము కష్ణమూర్తి , కందికొండ చంద్రయ్య , కూరపాటి వీరాస్వామి , పూజారి ఎల్లయ్య , పొన్నాల కొమురయ్య , పడకంటి శ్రీనివాస్ , ముద్దం గణేష్ , మేకల మహేందర్ , నర్సింహచారి , సమ్మయ్య , శ్రీనివాసు , స్వప్న , లలిత , రాంనర్సమ్మ , రమ తదితరులు పాల్గొన్నారు.

హేతుబద్ధీకరణ వల్ల అధ:పాతాళానికి ప్రాథమిక విద్య

రేషనలైజేషన్ వల్ల ప్రాథమిక విద్య నిర్వీర్యం

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ పేరుతో మరోమారు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యను అగాథంలోకి నెట్టి వేసే ప్రయత్నం చేస్తుందని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు బుర్ర రమేష్ ఆరోపించారు. గురువారం నవతెలంగాణ తో మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన పిదప గతం 2015లో మొదటిసారిగా హేతుబద్ధీకరణ చేపట్టిందని,మరోమారు రేషనలైజేషన్ పేరిట ఉపాధ్యాయులను అయోమయానికి గురి చేస్తుందన్నారు. హేతుబద్ధీకరణ పై ప్రభుత్వం పునరాలోచించి, ఆ ఆలోచన విరమించుకోవాలని ఆయన కోరారు. ప్రాథమిక విద్య బలోపేతం చేయడానికి తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తలు మరియు మేధావులు పదేపదే ప్రభుత్వానికి విన్నవిస్తున్న, అవేవీ పట్టించుకోకుండా రేషనలైజేషన్ పేరుతో ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే దిశలో ప్రభుత్వం ప్రయత్నించడం శోచనీయమని ఆయన అన్నారు. ప్రైమరీ విద్యలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఐదు తరగతులకు ఒకే ఉపాధ్యాయుని చొప్పున అనేక పాఠశాలలు కొనసాగుతుంటే , రేషనలైజేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక పాఠశాలన్ని ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చబోతున్నారని విచారం వ్యక్తంచేశారు. దేశ భవిష్యత్తుకు విద్య, వైద్యం రెండు కళ్లలాంటివని ఆయన అన్నారు. దేశ సర్వతో ముఖాభివద్ధికి విద్య వెన్నుదన్నుగా నిలుస్తుందని, అలాంటి విద్యపై పాలకులకు చిన్నచూపు తగదని హితవు పలికారు. హేతుబద్ధీకరణ పేరుతో ఒక ప్రక్క ఉపాధ్యాయులను తొలగిస్తూ.., ప్రాథమిక విద్యలో 'తొలి మెట్టు' (%ఖీూచీ%) , మలి మెట్టు, పఠనోత్సవం వంటి కార్యక్రమాలు ఎన్ని తీసుకొచ్చిన ఉత్సవాలుగానే మిగిలి పోతాయి తప్పా, ఫలితం ఉండబోదని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎలక్షన్ నోటిఫికేషన్ రాకముందే ఒక మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున నియమించాలని కోరారు. తద్వారా అటు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్గించడంతో పాటు ఇటు ప్రాథమిక విద్యను బలోపేతం చేసిన వారవుతారని పేర్కొన్నారు.

గిరిజన తండాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా నాయకులు అనిల్‌చౌహాన్

నవతెలంగాణ-పాలకుర్తి

వర్షాభావ పరిస్థితులను దష్టిలో పెట్టుకొని ప్రతి గిరిజన తండాలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా నాయకులు లావుడియా అనిల్ చౌహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో అనిల్ చౌహన్ మాట్లాడుతూ గత వారం రోజుల గా కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు రాకుండా గిరిజన తండాలలో, గిరిజన వసతి గృహాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజన తండాలలో రోడ్లు సరిగా లేక అంబులెన్స్ సేవలు అందకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. తక్షణమే గిరిజన తండాలలో, గిరిజన వసతి గృహాలు, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, కేజీబీవీ లలో వెంటనే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య శిబిరాలు నిర్వహించకపోతే విద్యార్థి సంఘాలను ఏకం చేసి ఉద్యమాలు ఉధతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహేష్, జస్వంత్, అఖిల్, నరసింహ, అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-కొత్తగూడ

ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఐటిడిఏ పిఓ అంకిత్ అన్నారు.గురువారం మండలంలోని ఉదతంగా ప్రవహిస్తున్న మొండ్రాయి గూడెం వాగును పరిశీలించి పంటల నష్టం ఏమైనా జరిగిందా అని అధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగుల వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు ఎవరు కూడా వాగులు దాటే సాహసం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అనంతరం పోగుళ్లపల్లి వార్డు మెంబర్ పూల్ సింగ్ మొండ్రాయిగూడెం వాగుపై బ్రిడ్జి నిర్మించి ప్రజల రాకపోకల కష్టాలను తీర్చాలని వినతి పత్రం ఇచ్చారు. దీంతో సానుకూలంగా స్పందించిన పిఓ బ్రిడ్జి సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కషి చేస్తానని చెప్పారు. ఆయన వెంట తహసిల్దార్ చందా నరేష్, ఎంపీడీఓ భారతి,ఐటీడీఏ ఏఈ రవి, ఎంపీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ జాప్యానికి నిరసనగా...

మాదిగ విశ్వరూప బహిరంగసభ : గుగ్గిళ్ల పీరయ్య

నవతెలంగాణ-ములుగు

ఎస్సీ వర్గీకరణ జాప్యనికి నిరసనగా మాదిగ విశ్వరూప బహిరంగసభను ఆగస్టు రెండో వారంలో హలో మాదిగ ఛలో హైదరాబాద్లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ములుగు జిల్లా ఇంఛార్జ్ గుగ్గిళ్ల పీరయ్యమాదిగ తెలిపారు. జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా కన్వీనర్ పూల్లూరి కర్ణాకర్ మాదిగ అధ్యక్షతన గురువారం ఛలో హైదరాబాద్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంకు ముఖ్య అతిథులు మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకులు, జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ వీరయ్యమాదిగ హాజరై మాట్లాడుతూ వచ్చే నెల ఆగస్టు రెండవ వారంలో షెడ్యూల్డ్ కులాలలోని 59 కులాలనుకు విద్యా, ఉద్యోగ, సంక్షేమ, ఉపాధి, రాజకీయ రంగాలలో ఏబిసిడిలుగా వర్గీకరించాలని కేంద్ర ప్రభుత్వానికి ఉషా మెహ్రా కమిషన్ నివేదిక సమర్పించిన రిపోర్ట్కు దేశ పార్లమెంట్ సాక్షిగా చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ గడ్డమీద లక్షలాధి మాదిగ మాదిగ ఉపకులలతో మాదిగల విశ్వరూపం భహిరంగ సభను జయప్రదం చేయాలని, జిల్లా మాదిగ, పీడిత సంచార మాదిగ ఉప కులాలకు వికలాంగ ప్రజానీకానికి మహాజన సోషలిస్ట్ రాజ్యాధికార ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) అనుబంధ సంఘం మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎంఈఎఫ్) జిల్లా సమన్వయకర్త, కోఆర్డినేటర్ నెమలి నర్సయ్యమాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు మంచోజు చంద్రమౌళి, ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్టు పార్టి ములుగు మండల కోఆర్డినేటర్ జన్ను రవిమాదిగ, ఏటూరు నాగారం మండల కోఆర్డినేటర్ వావిలాల స్వామిమాదిగ, తాడ్వాయి మండల కోఆర్డినేటర్ గజ్జల ప్రసాద్ మాదిగ, మాదిగ మహిళా సమాఖ్య జిల్లా నాయకులు పొన్నాల కౌసల్య మాదిగ,మంగపేట మండల కోఆర్డినేటర్ ఏంపల్లి మల్లేష్ మాదిగ వెంకటా పూర్ (రామప్ప)మండల కోఆర్డినేటర్ కడపాక శ్యామ్ మాదిగ, కన్నయ్యగూడెం మండల కోఆర్డినేటర్ పరికి మహేష్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి(విహెచ్పిఎస్) ములుగు జిల్లా అధికార ప్రతినిధి కొడారి సాంబయ్యమాదిగ, ఏటూరు నాగారం మండల ఇంచార్జ్ వావిలాల సాంబశివరావు, ఎమ్మార్పీఎస్ ములుగు మండల కన్వీనర్ కనకం దాస్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పి) ములుగు టౌన్ అధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ, ములుగు మండల 3 ఇంచార్జ్ కోతి కార్తిక్ మాదిగ,ములుగు మండల 4 ఇంచార్జ్ అలువాల రాజ్ కుమార్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పి) కన్నయ్యగూడెం మండల ఇంచార్జ్ వాసంపల్లి సతీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ నమోదుకు కృషి చేయాలి

నవతెలంగాణ-గార్ల

బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి కొత్త ఓటర్లను గుర్తించి ఓటర్ నమోదుకు కషి చేయాలని శిక్షణ కార్యక్రమ మాస్టర్ ట్రైనర్ కావటి రామారావు అన్నారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో గురువారం బిఎల్వోలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పుల పై అవగాహన కల్పిస్తూ శిక్షణ కల్పించారు. ఓటర్ నమోదు, మార్పులు, చేర్పులు తదితర అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ శిబిరంలో ఇంచార్జీ తహశీల్దారు జె.వీరన్న, బిఎల్వోలు పాల్గొన్నారు.

18 సంవత్సరాల పౌరులను ఓటరుగా నమోదు చేయాలి

తహసీల్దార్ అల్లం రాజకుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని తాసిల్దార్ అల్లం రాజకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ మమత బూత్ లెవెల్ అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ప్రతి బూతు లెవెల్ అధికారికి సంబంధిత పోలింగ్ స్టేషన్లలో విద్యుత్, కుర్చీలు, నల్లాలు, బాత్రూం, సౌకర్యాలు ఉండాలి. భారతీయ పౌరులై ఉండాలి యువతి, యువకులు 18 సంవత్సరాలు నిండినట్లయితే ఫామ్ 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.మరణించిన వారి ఓటర్లను తొలగిస్తే సంబంధిత మరణ డెత్ సర్టిఫికెట్ జతపరచాలి. ఓటరు యొక్క ఇంటిపేరు, తండ్రిపేరు, స్త్రీకిబదులు పురుషులు, ఎల్ఎెంబర్, అడ్రస్ మారితే ఫామ్ 8 ద్వారా సంబంధిత బిఎల్ఓకు దరఖాస్తు చేసుకోవాలి. ఇంటింటి సర్వేలో భాగంగా అర్హులైన వారిని బూతులు అధికారి గుర్తించి ఓటర్ గా నమోదు యాప్లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆర్ఐలు సుధాకర్, రాజేందర్, బూతు లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

డ్రైవర్ నూతన వేతన ఒప్పందం



నవతెలంగాణ-బయ్యారం

సిఐటియు ఆధ్వర్యంలో డ్రైవర్ వేతనాలు నూతన వేతన ఒప్పందం చేసుకోవడం జరిగింది. గురువారం స్థానిక కమ్మవారి ఫంక్షన్ హాల్లో ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులు కలసి పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా నూతన ఒప్పందం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్ణయం చేసుకోవడం జరిగింది. డ్రైవర్స్జీతం 9200 నుండి 10500కు, సంవత్సర బోనస్, రెండు జతల బట్టలు, బేటాలు పెంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు వల్లాల వెంకన్న, యాకూబ్, వెన్ను మోహన్, ట్రాక్టర్ డ్రైవర్ ఓనర్స్ మాధవరావు, శివయ్య, వీరన్న, శ్రీను, మంగీలాల్, మధు, వెంకటపతి, డ్రైవర్స్ మోహన్ దాస్య, నరసింహారావు, రాజేష్, లక్ష్మణ్, రూప్లా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ప్రభుత్వాన్ని పారదొలాలి : మాజీ కేంద్ర మంత్రి

నవతెలంగాణ-నెల్లికుదురు

అవినీతి ప్రభుత్వాన్ని పారదోలెందుకు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి సైనికులు లెక్క పని చేయాలని కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. మండలంలోని ముప్పారం గ్రామానికి చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మండల కార్యదర్శి పిట్టల నరేష్ 36వ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ 500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ ఐదు లక్షలతో పక్క గృహం ఇలా ఎన్నో ప్రజల అవసరాల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒకసారి మాట ఇచ్చిందంటే తప్పేది లేదని తెలిపారు కావున ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. అవినీతి ప్రభుత్వాన్ని పారదోలెందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదని తెలిపారు. ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని చెప్పి నేటి వరకు ఇవ్వలేదని తెలిపారు ఇచ్చిన హామీలను నిలబెట్టలేని ప్రభుత్వం అవసరమాఅనిప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి కారుపోతుల నరేష్, గాడిపెల్లి బుచ్చయ్య, కాలేరు శివాజీ, కదిర వేణు, రాయలి రఘు పాల్గొన్నారు.

పెద్ద చెరువులో 11 అడుగులకు చేరిన వర్షపు నీరు

నవతెలంగాణ-బయ్యారం

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బయ్యారం పెద్ద చెరువులో గురువారం 11 అడుగులకు వరద నీరు చేరుకుంది. పెద్ద చెరువుకు ఆధారమైన పంది పంపుల వాగు, మసి వాగు ఏజెన్సీలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తూ భారీగా వరద నీరు పెద్ద చెరువుకు చేరుకుంటుంది. పెద్ద చెరువులో 11 అడుగుల నీరు చేరడంతో మండల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై జూన్ నెల దాటి జులై నెల చివర్లో వర్షాలు అందుకోవడంతో రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నియంత ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

బిజెపి మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్

నవతెలంగాణ-ములుగు

నియంత పోకడలతో రాష్ట్రాన్ని ఆగం చేస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని బిజెపి మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా బాటసింగారంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పరిశీలనకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్ రావులను పోలీసులు అరెస్ట్ చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ బిజెపి శ్రేణులు తాళ్లపాడులో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశాయి. ఈ సందర్భంగా జవహర్ లాల్ మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కెసిఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిశీలనకు వెళుతున్న కేంద్ర మంత్రి కాన్వాయ్ను మధ్యలోనే అడ్డగించిన పోలీసులు ప్రజల కోసం పనిచేస్తున్నారా కేసీఆర్ కోసం పని చేస్తున్నారా అని ప్రశ్నించారు. కుటుంబ పాలనకు చరమగీతం పాడేలా ప్రజలు ఐక్యమవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన పనులను పరిశీలించే పరిస్థితి కూడా లేకుండా చేయడం సిగ్గుచేటన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు విషయంలోనూ గతంలో ప్రతిపక్షాలను అక్కడికి వెళ్లకుండా అడ్డుకుంటూ అవినీతి, అక్రమాలతో లక్షల కోట్ల రూపాయలు సంపాదిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. తప్పుడు హామీలతో ప్రజలను మాయలోకి నెట్టడం, రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయడం తప్ప కెసిఆర్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కారు పోతుల యాదగిరి, కారుపోతుల దేవేందర్, కాసర్ల సురేష్ కుమార్, శ్రీనివాస్, ధరంసోత్ ప్రేమ్ సింగ్, బోడ శ్రీను, నరేష్, వెంకటేష్, పల్లెర్ల సతీష్, గువ్వ సాంబయ్య, తంగళ్ళపల్లి శ్రీధర్, సాగర్ల వెంకటేష్, అజ్మీర సోనా సింగ్, రూప్ సింగ్, భూక్య కపాన్వేష్ తదితరులున్నారు.

దంచి కొడుతున్న వాన రహదారుల మూసివేత

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గత మూడు రోజులుగా వర్షం దంచి కొడుతుండడంతో వాగులు వంకలు పొంగిపొర్లి చెరువులు అలుగు పోస్తుండడంతో తొర్రూర్ మండలంలోని గుర్తురు వెళ్లే మార్గంలో ఉన్న కంటాయపాలెం పెద్ద చెరువు మత్తడి పోస్తుండడంతో రాకపోకలకు వీలు లేకుండా ఉన్నందున ఆ రహదారి మీదుగా వెళ్లే ప్రజలు వేరే మార్గం గుండా ప్రయాణించాలని తొర్రూర్ సిఐసత్యనారాయణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులు గమనించి తొర్రూర్ నుండి అమ్మపురం మీదుగా వెళ్లాలని తెలిపారు కంటేపాలెం నుండి గుర్తురు వెళ్లే మార్గాన్ని తాత్కాలికంగా మూసివేసినట్లు తెలిపారు.



అధికారంలోకి వస్తే జీపీ సిబ్బంది సమస్యలను పరిషరిస్తాం

బీఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ - స్టేషన్ ఘన్ పూర్

గ్రామ పంచాయితీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మె గురువారంతో 15వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నియోజక వర్గ కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ పంచాయితీ కార్మికుల పరిస్థితి దారుణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. తెల్లవారక ముందే గ్రామ అభివృద్ధి, పరిశుభ్రతకు పాటుపడే కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇన్నాళ్లుగా వెట్టి చాకిరి చేస్తున్న వారిపై దయ లేకుండా వ్యవహరించడం అన్యాయమన్నారు. న్యాయమైన తమ హక్కుల సాధన కోసం పోరాటం చేస్తున్న కార్మికులకు బీఎస్పీ సంపూర్ణ మద్దతు తెలియ చేస్తుందని స్పష్టంచేశారు. సీఎం కేసీఆర్ అనేక హామీలు ఇచ్చారని కానీ ఇప్పటికీ ఏ ఒక్కటి అమలు చేయలేదని మండిపడ్డారు. తాము గనుక అధికారంలోకి వస్తే గ్రామ పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేస్తూ, పూర్తి భద్రత కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షులు గూడూరి భాస్కర్, మండల అధ్యక్షుడు కందాలోజు రాజు, జగన్నాథం, రాజు, జీడి ఆనందం, రతన్ సింగ్, రాజేష్, సారయ్య, చిరంజీవి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత హరిప్రియకు లేదు

నవతెలంగాణ-గార్ల

ఎమ్మెల్యేగా పోటి చేసేందుకు అవకాశం కల్పించి, ఎమ్మెల్యేగా గెలిచేందుకు కృషి చేసిన రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు అన్నారు. స్థానిక వర్తక సంఘం భవనంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామారావు మాట్లాడుతూ రైతులకు ఉచిత కరెంటు సరఫరా అంశం పై పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ బిఆర్ఎస్ పార్టీ గ్లోబల్ ప్రచారం చేస్తుందని ఈ ప్రచారాన్ని రైతులు, ప్రజలు నమ్మరన్నారు.రాజకీయంగా ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్యే హరిప్రియా, బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్ని కుటిలా ప్రయత్నాలు చేసిన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని విజయాన్ని ఎవరు ఆపలేరని స్పష్టం చేశారు. ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ శ్రేణులు చేస్తున్న వ్యాఖ్యలను వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కోలా కుమార్ గౌడ్, జర్పుల పృద్వి రాజ్ నాయక్, జి.సుమన్ నాయక్ తదితరులు ఉన్నారు.

అక్రమ అరెస్ట్ సిగ్గుచేటు : ఎదగాని సోమయ్య



నవతెలంగాణ-తోర్రూరు

కేంద్ర మంత్రి వర్యులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య అన్నారు. గురువారం అక్రమ అరెస్టును నిరసిస్తూ తొర్రూర్లో బిజెపి ఆధ్వర్యంలో స్థానిక గెస్ట్హౌస్ సెంటర్ వద్ద నిర సన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణాలు పరిశీలించడానికి వెళుతున్న కేంద్ర మంత్రి వర్యులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని కేసీఆర్ సర్కారు అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గు చేటని, తక్షణ మే అరెస్టు చేసిన బీజేపీ నేతలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలాధ్యక్షుడు బొచ్చు సురేష్, జిల్లా,మండల బాధ్యులు మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్, జలగం రవి,విజయ్ కుమార్,వినయ్ కుమార్ శర్మ,నూకల నవీన్, కుమ్మరి కుంట్ల శివ పాల్గొన్నారు.

కిషన్ రెడ్డి అరెస్టుకు నిరసనగా నల్ల గుడ్డలతో మౌన దీక్ష



నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణ రాష్ట్ర బిజెపిఅధ్యక్షులు కిషన్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసనగా గురువారం గోవిందరావుపేట మండల కేంద్రంలో బిజెపి నాయకులు కార్యకర్తలు నల్ల గుడ్డలు కట్టుకొని మౌన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మద్దిలేని పెదరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి ఎదుగుదలను ఓర్వలేకే కిషోర్ రెడ్డిని అరెస్టు చేశారని అన్నారు. ఎంత నిర్బంధం విధిస్తే అంతగా బిజెపి ప్రజల్లోకి వెళుతుందన్న విషయాన్ని గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బైరి మహేందర్ రెడ్డి, స్వప్న, కుసుమ భారతి, మందాటి పుష్ప, పేరాల ప్రేమలత, కుసుమ కిషోర్, ఎలగందుల రవీందర్, మెరుగు సత్యనారాయణ, ఏ.సత్యనారాయణ రెడ్డి, కడారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సౌకర్యం మే నా లక్ష్యం : వైస్ ఎంపీపీ జల్ల వెంకటేష్

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రజలకు మౌలిక వసదలను కల్పించి ప్రజల సౌకర్యం కల్పించడమే నా లక్ష్యం అని నెల్లికుదురు మండల వైస్ ఎంపీపీ జల్ల వెంకటేష్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో సిసి రోడ్డు నుండి వాటర్ ప్లాంట్ వరకు బురదమైన రోడ్డుపై కంకర పొడిని తన సొంత ఖర్చులతో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్ దగ్గర బురద మయం కావడంతో గ్రామస్తులు వాటర్ ప్లాంట్ వద్దకు వెళ్లి త్రాగే నీరు తెచ్చుకునేందుకు ఇబ్బందిగా ఉన్నందున కొంతమంది గ్రామస్తులు ప్రస్తుత ఏర్పాట్లు ఈ రోడ్డుపై చేయాలని కోరగా వెంటనే వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్ స్పందించి వెంటనే కంకర డస్టును తన సొంత ఖర్చులతో వెచ్చించి బురద మయంగా ఉన్న రోడ్డును మంచి రోడ్డుగా మార్చేందుకు కంకర పొడి పోసి గ్రామస్తులకు సహకరిస్తున్నట్లు తెలిపారు.

గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం నా వంతు సహకారం ఎప్పటికి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వెంటనే స్పందించి బురద మాయంగా ఉన్న రోడ్డును మంచిగా బురద లేకుండా తాత్కాలికంగా మార్చినందుకు వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్కు గ్రామస్తులు కొంతమంది హర్ష వ్యక్తం తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చు పారిశ్రామిక సహకార సంఘం గ్రామ అధ్యక్షుడు పిట్టల యాకన్న, తాళ్ల ప్రశాంత్తో పాటు కొంతమంది పాల్గొన్నారు.



గుడిసెవాసులను పరామర్శించిన సీపీఎం బృందం

నవతెలంగాణ-మహబూబాబాద్

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుడిసె వాసులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు సిపిఎం బృందం, సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య కాలనీలో పర్యటించి పేదలను పరామర్శించారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలో కొరివిగేట్ సమీపంలో గుడిశవాసులు పడుతున్న ఇబ్బందులను సోమయ్య అడిగి తెలుసుకున్నారు. గుడిసె గుడిసె తిరుగుతూ వారి సాధక బాధలు అడిగి తెలుసుకున్నారు. సుమారు ఐదు గంటల పాటు ఇల్లు ఇల్లు తిరుగుతూ వారిని పలకరిస్తూ వారికున్న సౌకర్యాలు వసతులు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్, మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి కౌన్సిలర్ పద్మ సీతారాం నాయక్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బానోత్ వెంకన్న, విజయలక్ష్మి, అనుష, వేణు, ఉపేందర్, చిన్నబోయిన కృష్ణ శేషమ్మ, ఉమా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నన్ను ప్రభుత్వమే ఆదుకోవాలి : బాధితుడు కొట్టం వెంకన్న

నవతెలంగాణ-నెల్లికుదురు



ఇటీవల రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు నాకు ఉండ బడినటువంటి గుడిసె గోడలు కూలి పోయి ఉండటానికి ఇబ్బందిగా ఉందని వెంటనే ప్రభుత్వం నన్ను ఆదుకోవాలని బాధితుడు కొట్టడం వెంకన్న కోరినట్టు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని బ్రహ్మణ కొత్తపల్లి గ్రామంలో నాకు పూరిగుడిసె ఉండగా అది వర్షాలకు దెబ్బతిని గోడలు కూలిపోయి ఉన్న కొంత సామాను నష్టం జరిగిందని, నేడు నేను ఉండటానికి నాకు ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి నాకు జరిగిన నష్టాన్ని ఇప్పించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వసతి కల్పించాలని కోరినట్లు తెలిపారు. అకాల వర్షాలతో కొట్టం వెంకన్న ఇళ్ల గోడ కూలిపోయిన విషయం తెలుసుకుని ఆయన కుటుంబాన్ని సందర్శించి నీకు ప్రభుత్వం నుంచి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్ తెలిపారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలం లోని భగ్గు తండా గ్రామానికి చెందిన భూఖ్య సంతోష్ మరణించడంతో ఆ కుటుంబాన్ని సందర్శించి పరామర్శించినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర తెలిపారు గురువారం ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన మృతి బాధాకరమని అన్నారు. మృతుని కుటుంబానికి అండగా నిలవాలని తెలిపారు. ఆయన కుటుంబరాధికుడు అందుకు తన వంతు కృషి చేస్తారన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, మైనార్టీ నాయకులు ఎండి మౌలానా, యూత్ నాయకులు గుండెపాక ప్రశాంత్, వడ్లకొండ యాకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న దాసరి ఆకన్న

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని నెల్లికురు మండల కేంద్రంలో చెందిన దాసరిగాకన్న ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. అవార్డు గ్రహీత దాసరి యాకన్న గురువారం ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి రంగంలో అత్యధికంగా పట్టుదలతో వ్యాపారం చేసినందుకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ముందు వరసలో నిలబడ్డందుకు ఎల్ఐసి సంస్థ గుర్తించి నాకు పాశంస పత్రమును మరియు ఎక్సలెన్స్ అవార్డును సికింద్రాబాద్ లోని మేనేరియా గ్రాండ్ హోటల్‌లో ప్రముఖ రచయిత సినీ రచయిత వ్యక్తిత్వ వికాస నిపుణుడు యండమూరి నరేంద్రనాథ్ ఇన్ఫాక్ట్ మోటివేషన్ ఫౌండేషన్ కంపెనీ నాగేశ్వర చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరి చేతుల మీదుగా అవార్డును నాకు అందించడం పట్ల సంతోషంగా ఉందని తెలిపారు.

మండల ప్రజానీకానికి పోలీస్ వారి విజ్ఞప్తి

నవతెలంగాణ-లింగాలఘనపురం



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి కావున ప్రజలు అత్యవసరం అయితేనే బయటకి రాగలరని ఎస్ఐ ప్రవీణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఉన్నందున తడిసిన కరెంట్ స్థంబాలు, విద్యుత్ పరికరాలు, ఇనుప వస్తువులు పట్ల అప్రమత్తంగా ఉండగలరు. ముఖ్యంగా పిల్లలు బయటకి రాకుండా చూసుకోగలరు. పభుత్వం విద్యా సంస్థలకి సెలవులు ప్రకటించింది కావున పిల్ల లు ఈత కోసం, చేపల కోసం, సరదా కోసం, సెల్ఫీల కోసం చెరువుల వద్దకు మరియు నీటి ప్రవాహాలు వద్దకు వెళ్లకుండా చూసుకోవాలని, తడిసిన ఇంటి మట్టి గోడలు కూలే ప్రమాదం ఉందని, అపత్కర సమయంలో అయిన ప్రజలు డయల్ 100 కి కాల్ చేయగలరు.

లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి : కలెక్టర్ కె.శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

అధికారులు హెచ్చరికలు జారీ చేసి లోటు తట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు గురువారం కలెక్టర్ కె. శశాంక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వర్షాలు వరదలు మరియు విపత్తు నిర్వహణ పై సహాయ కలెక్టర్ పింకేష్ కుమార్ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆకేరు, మున్నేరు, పాలేరు మొదలగు వాగులలో నీటి ఉధృతిని ప్రజలకు తెలియజేయాలని ఒకవేళ నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నట్లయితే హెచ్చరికలు జారీ చేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వాగులలోని నీటిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు నివేదికలను శిక్షణ అధికారులకు అందజేయాలన్నారు. రహదారులలో డ్యాముల వద్ద కల్వర్టుల వద్ద నీటి ప్రవాహ స్థితిని ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేవి ఏమైనా ఉన్నట్లయితే ముందుగా సమాచారం అందించాలన్నారు. తద్వారా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ట్యాంకుల స్థితిని, ఎక్కడైనా బుంగలు ఏర్పడే పరిస్థితి ఉంటే వాటి వివరాలు అందజేయాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో 200ఇసుక బస్తాలను ఏదో ఒక స్థలంలో అధికారులు ముందు జాగ్రత్తగా ఏర్పాటు చేసి పెట్టుకోవాలన్నారు.ఏవైనా పాఠశాలలు మరమ్మతులకు ఆస్కారం ఉండి ఇబ్బందిగా ఉన్నట్టయితే అటువైపు విద్యార్థులను వెళ్ళనివ్వకుండా ఉపాధ్యాయులతో హెచ్చరికలు జారీ చేయాలని అటువంటి పాఠశాలలు ఏమైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని వర్షాలు పడి ఆగిన తర్వాత పాఠశాలల బిల్డింగ్ల పైన నీరు నిల్వ ఉండకుండా చూసే విధంగా సిబ్బందిని అప్రమత్తం చేయాలని విద్యాధికారిని ఆదేశించారు.పట్టణాలలో మునిగే ప్రాంతాలను, చెరువుల ప్రాంతాలలో కట్టుకున్న ఇళ్లను, కాలనీలను గుర్తించి అవి ఏ వార్డులో ఎన్ని ఇండ్లు ఉన్నవి గుర్తించాలన్నారు. డ్రైనేజీ కాలువల పక్కన కట్టుకున్న ఇళ్లను గుర్తించి వారిని అప్రమత్తం చేయాలని అన్నారు. ముందుగానే దగ్గరలో ఏదైనా స్కూలు హాస్టల్ కేంద్రాలను గుర్తించి పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.గర్భిణీ స్త్రీలలో నాన్ రిస్క్ కేసులను స్థానిక పిహెచ్సి విశ్రాంతి గదులలోకి తరలించాలని రిస్క్ కేసులను గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కి తరలించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలపై దృష్టి పెట్టాలన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీర్ శాఖ అధికారులు వరదల వల్ల రోడ్డు తెగి నీరు ప్రవహించు ప్రాంతాలు ఏమైనా ఉంటే వైద్యాధికారులకు ముందుగానే సమాచారం తెలియజేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మందులను సబ్ సెంటర్లలో అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. గ్రామాలలో పశువుల కాపరులకు ముందు జాగ్రత్తలు తెలిపి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పశువులకు అవసరమైన వ్యాక్సినేషన్ వేయాలని డివిహెచ్ఓ ను ఆదేశించారు.గ్రామాలలో చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచి వ్యాధులు ప్రబలకుండా 100% కార్మికులను సమకూర్చుకొని పని చేయించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలలో వర్షపాతం వలన ప్రాథమిక పనిముట్లను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు వాగుల పక్కన ఉన్న గ్రామాల జాబితాను ఇవ్వాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. సొసైటీల సమన్వయంతో వాగులలో చేపలు వేటకు వెళ్లకుండా ప్రజలను అప్రమత్తం చేసేందుకు హెచ్చరికలు జారీ చేయాలని మత్స్య శాఖ అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో రమాదేవి, డిఆర్డిఓ సన్యాసయ్య ఆర్ అండ్ బి ఈఈ తానేశ్వర్, డిహెచ్ఎస్ఓ సూర్యనారాయణ, డివిహెచ్ఓ సుధాకర్, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ హరీష్ రాజ్, ఎస్సీ ఎన్పీడీసీఎల్ నరేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి, డిపిఓ నర్మద ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల్లో ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం

సీఎం కేసీఆర్ ప్రోత్సహిస్తున్నాడని ఆరోపణ - బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఏళ్ల క్రితం దళితులకు, గిరిజనులకు అసైన్ చేసిన భూములకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం ఆ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం దుర్మార్గమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 35 వేల ఎకరాల అసైన్డ్ భూములను రైతుల నుండి బలవంతంగా లాక్కుని ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. భూములు కోల్పోయిన రైతులకు మాత్రం 500 గజాల జాగ, రూ.5 లక్షల నష్ట పరిహారం చెల్లించి కోట్ల రూపాయలకు ప్లాట్లను ప్రభుత్వమే బహిరంగం మార్కెట్లో వేలం వేస్తుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఉద్దేశించిన మన ఊరు-మన బడి పథకంలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. 30 శాతం కమిషన్లకు కక్కుర్తిపడే కేసీఆర్ 8 వేల కోట్ల కాంట్రాక్టును మెగా కంపెనీకి కేటాయించారని విమర్శించారు.వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి రూ.3 లక్షల ఇస్తానంటూ ముఖ్యమంత్రి అబద్ధపు హామీలు ఇస్తున్నారన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు నెలనెలా జీతం ఇవ్వలేని ముఖ్యమంత్రి డబుల్ బెడ్రూమ్ ఇల్లు కట్టిస్తానంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసం బీసీల జపం చేస్తున్న బిఆర్ఎస్, బిజెపిలపై తీవ్ర విమర్శలు చేశారు.దేశంలో బీసీ ప్రధానినని చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ బీసీల జనాభాను లెక్కించడంలో ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నాడని ప్రశ్నించారు. బీసీ కార్పొరేషన్లకు వేలకోట్ల రుణాలు పెండింగ్‌లో ఉన్నాయన్న ఆయన బీసీ ఫెడరేషన్లకు కనీసం చైర్మన్, సభ్యులను కూడా నియమించలేని దుస్థితిలో కేసీఆర్ ప్రభుత్వ ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు.ఎంబీసీ కార్పొరేషన్‌కు బడ్జెట్లో రూ.2,433 కోట్లు కేటాయిస్తే విడుదల చేసింది మాత్రం కేవలం 7 కోట్లేనని తెలిపారు.జనాభాలో 50% ఉన్న బీసీలకు 27% రిజర్వేషన్లు కేటాయించడంపై మండిపడ్డ ఆయన 8 శాతం ఉన్న ఈబీసీలకు 10 శాతం రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికన కల్పించారని ప్రశ్నించారు. బ్రాహ్మణ,వైశ్య,రెడ్డి కుల భవనాలకు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ లో భూములు కేటాయించిన ప్రభుత్వం బీసీలకు మాత్రం మూసీ నది ఒడ్డున స్థలం కేటాయించారని విమర్శించారు.వచ్చే ఎన్నికల్లో బీసీలకు 60 నుంచి 70 సీట్లు కేటాయించే ఏకైక పార్టీ బీఎస్పీయేనన్నారు. రానున్న ఎన్నికల్లో బీఎస్పీ ఒంటరిగా పోటీ చేస్తుందన్న ఆయన ఆధిపత్య పార్టీల కూటమిలతో ఎన్నికల పొత్తులు ఉండవని స్పష్టం చేశారు.మల్కాపూర్ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. తక్షణమే మల్కాపూర్ రిజర్వాయర్‌ను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతంలో లెదర్ ఇండస్ట్రీ, టెక్స్టైల్ పార్కును పూర్తి చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు.

పరిశ్రమలకు భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని, మంత్రి కేటీఆర్ ఎవరి సంక్షేమం కోసం బడ్జెట్లో నిధులు కేటాయిస్తూ,వేల కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాసగల సిద్ధయ్య, జిల్లా ఇన్‌చార్జి నిర్మల రత్నం, నియోజకవర్గ ఇన్చార్జి తాళ్లపల్లి వెంకటస్వామి, పాల్గొన్నారు.

మొక్కలు నాటుటకు అనువైన స్థలాలను గుర్తించాలి : కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్



రానున్న రెండు మూడు వారాల్లో మొక్కలు నాటుటకు అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్ అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డి.ఎఫ్.ఓ రవికిరణ్, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి తెలంగాణ కు హరితహారం కార్యక్రమంలో చేపట్టవలసిన పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో హరితహారం కార్యక్రమంలో భాగంగా49.97లక్షల ఎకరాలలో ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టుటకు వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, అనువైన స్థలాలను గుర్తించి మొక్కలు నాటుటకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు మండలాల్లో స్థలాలను ఎంపిక చేసి పూర్తి వివరాలను అందజేయాలన్నారు. రెండు మూడు వారాలలో ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టేందుకు పనులను పూర్తి చేసి మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామస్థాయిలో చెరువు కట్టల పైన అవసరమైన మొక్కలను నాటుటకు సిద్ధం చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. మండలాలలో గ్రామాలలో మొక్కలు నాటుటకు అనువైన స్థలాలు ఎంపికను ఎంపీడీవోలు, మండల అధికారులు తెలియజేయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో రహదారులలో ఎన్ని మీటర్ల వరకు అనువైన స్థలాలు ఉన్నాయన్నది తెలియపరచాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. గ్రామాలలో బృహ పల్లె ప్రకృతి వనాలు పూర్తి చేయాలని పూర్తయినవి రెవెన్యూ వారి నుండి స్వాధీనం చేసుకోవాలని జడ్పీ సీఈవో, డిపిఓ అధికారులను ఆదేశించారు. సాధ్యమైనంతవరకు ఎక్కువ మొక్కలు నాటేందుకు అధికారులు స్థలాలను గుర్తించాలన్నారు.స్థలాలను గుర్తించి అట్టి స్థలాలలో ఎటువంటి మొక్కలు నాకెందుకు వీలున్నది అదేవిధంగా మొక్కల సైజుల వివరాలను ఇవ్వాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఈత చెట్లు ఎక్కడెక్కడ ఎన్ని ఉన్నవి ఇంకా ఈత మొక్కలు నాటుటకు అనువైన స్థలాలు ఏమైనా ఉన్నాయన్నది ఎక్సైజ్ అధికారులు తెలియజేయాలన్నారు. మొక్కల భద్రతకు ట్రీ గార్డులను ఏర్పాటు చేసేందుకు కావలిసిన వాటి వివరాలు అందజేస్తే అవసరమున్న వాటికి కొటేషన్ ఇచ్చి వాటిని తెప్పించేందుకు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డి.ఎఫ్.ఓ రవికిరణ్ మాట్లాడుతూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తరఫున నిర్దేశించుకున్న లక్ష్యాలను దాదాపు సగం వరకు పూర్తి చేశామని మిగతా ప్లాంటేషన్ పనులను ఈనెల 31వ తేదీ వరకు వరకు పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో రమాదేవి డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ నర్మద, ఆర్ అండ్ బి ఈ తానేశ్వర్, డిఈఓ రామారావు, పంచాయతీరాజ్ శాఖ అధికారి సురేష్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.